# శ్రీవేంకటేశ పదములు



తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

# శ్రీవేంకటేశ పదములు

సంపాదకత్వం – పరిష్కరణ

**డా॥ వేటూరి ఆనందమూర్తి**

**గంధం బసవ శంకరరావు**

**'పద్మభూషణ్' డా॥ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి**

**కార్యనిర్వహణాధికారి**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.**

2023

# శ్రీవేంకటేశ పదములు

పరిష్కరణ
**డా॥ వేటూరి ఆనందమూర్తి**
**గంధం బసవ శంకరరావు**
'పద్మభూషణ్' **డా॥ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి**

పర్యవేక్షణ
**మోదుగుల రవికృష్ణ**

© తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
T.T.D. Religious Publications Series No.1437

ప్రథమ ముద్రణ: 2023

ప్రతులు: **1000**

వెల: **₹ 65**

ప్రకాశకులు
**శ్రీ A.V. ధర్మారెడ్డి,** I.D.E.S.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

సహకారం
**శాంతా వసంతా ట్రస్ట్**
ప్లాట్ నెం. 16 & 17, గ్రీన్ వాక్ వేస్,
రాజేంద్రనగర్, హైదరాబాద్-500030

ఛాయాచిత్రములు
**డా॥ వేటూరి ఆనందమూర్తి**

ముఖచిత్రం
'కళాప్రపూర్ణ' **శ్రీ బాపు**

ముఖచిత్రాలంకరణ
**శెట్లెం చంద్రమోహన్**

ముద్రణ
**రెయిన్‌బో ప్రింట్‌ప్యాక్,** హైదరాబాద్

**భూమన కరుణాకరరెడ్డి**
పాలకమండలి అధ్యక్షులు,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

# సత్కార్యం

శ్రీవేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని వేనవేల కీర్తనలలో ఆవిష్కరించిన ఆంధ్ర పదకవితాపితామహులు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులవారు. పల్లవి చరణాలతో కూడిన తెలుగు పాటకు ప్రాణం పోసి, పదకవితకు పట్టం కట్టి జానపదానికి వన్నె తెచ్చిన కవివరేణ్యుడు ఆ మహనీయుడు. సంస్కృత వేదాల్లోని సారాన్ని అలతి అలతి పదాల అచ్చ తెలుగులోకి మలచి సామాన్యుడికి అందించిన అసామాన్యుడైన పదకవితా చక్రవర్తి అన్నమయ్య.

అన్నమాచార్యుడు 32 వేల సంకీర్తనలతో ముక్తి మార్గాన్ని పరచిన మహనీయుడు. ఆయనది భక్తిమార్గం, కేవలం దానికే పరిమితమయ్యాడా అంటే, కానే కాదంటాయి ఆయన సాహిత్యం, సమకాలీన చరిత్రలు. సమాజ శ్రేయస్సు కోసం పాటుబడిన కవి అన్నమయ్య. నందకాశ సంభూతుడైన ఆ అగ్రేసర వాగ్గేయకారుడు పదవాఙ్మయాన్ని అనంతంగా సృష్టించాడు. అవి నిత్య నూతనాలు, సార్వకాలీన సత్యాలు. అంతకుమించి ఆయన రచనలు మానవ వ్యక్తిత్వ వికాసానికి రాచమార్గాలు.

అన్నమయ్య అనేకమంది వాగ్గేయకారులకు, కవులకు, శతకకర్తలకు మార్గదర్శకుడయ్యాడు. కన్నడ వాగ్గేయకారుడైన పురందరదాసు

అన్నమాచార్యుల వారిని తిరుమలలో దర్శించుకుని ఆశీస్సులందుకుని అన్నమయ్యబాణీలో కన్నడభాషలో వేల సంకీర్తనలు సృజియించాడు. రామరాజభూషణుడు, తెనాలి రామలింగకవి వంటి అనేకమంది ప్రబంధకవులు అన్నమయ్య కవితారీతులను తమ కవిత్వంలో ప్రతిబింబించారు. తాళ్లపాక తిమ్మక్క, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వంటి కవయిత్రులు అన్నమయ్యను తమ రచనలలో కొనియాడారు.

"ఏ కులజుడేమి యెవ్వడైననేమి
ఆకడ నాతడే హరినెఱిగినవాడు"

అనే అన్నమయ్య కీర్తన ప్రేరణతోనే లోగడ నేను తిరుమల తిరుమల దేవస్థానముల పాలకమండలి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 'దళిత గోవిందం' కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఆ సమయంలోనే నా నిర్వహణలో తాళ్లపాక అన్నమాచార్యులవారి 600వ జయంతి ఉత్సవాలు జరగడం శ్రీవేంకటేశ్వరస్వామివారి ద్వారా నాకు కలిగిన అదృష్టం.

తాళ్లపాక కవివంశానికి మూలపురుషుడు అన్నమయ్య. అన్నమయ్య ఆదిగా తాళ్లపాకకవులంతా శ్రీవారి సేవలో తరించినవారే. కైంకర్య పరాయణులే. తాళ్లపాక కవుల సాహిత్యాన్ని వ్యాప్తికి తీసుకురావడానికి తిరుమల తిరుపతి దేవస్థానములు 1922 నుండి అవిరళకృషి గావిస్తుంది. తామ్రపత్రాల్లోని తాళ్లపాక కవుల సాహిత్యాన్ని అనేక సంపుటాలుగా తిరుమల తిరుపతి దేవస్థానముల తరపున వెలువడినాయి. ఈ బృహత్ కార్యక్రమంలో కీ.శే. సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ, పండిత విజయరాఘవాచార్య, డా.పి.టి.జగన్నాథరావు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ ప్రభృతులు పాల్గొన్నారు.

రాగిరేకులలో లేకుండా, ఇతరత్రా కాగితపు ప్రతులలో లభించిన తాళ్లపాకవారి సాహిత్యాన్నికూడా దేవస్థానం ఇటీవలి కాలంలో ప్రచురించింది. "తాళ్లపాక శేషాచార్యుల వ్రాతప్రతి"లోని 289 సంకీర్తనలను ఆచార్య వేటూరి

ఆనందమూర్తి, డా. కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి, గంధం బసవ శంకరరావుల సంపాదకత్వ పరిష్కరణలో, హైదరాబాదుకు చెందిన "శాంతా-వసంతా ట్రస్ట్" సౌజన్యంతో 2022లో దేవస్థానం ప్రత్యేక సంపుటంగా వెలువరించింది. వీటిపై విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది.

పైన పేర్కొన్న పరిశోధనకు కొనసాగింపుగా ప్రపంచ ప్రసిద్ధి నొందిన తంజావూరు సరస్వతీమహలు తాళపత్ర గ్రంథాలయంలో "శ్రీవేంకటేశ పదములు" పేరుతో లభ్యమైన తాళ్లపాకవారి కొత్త సంకీర్తనలను ఆచార్య వేటూరి ఆనందమూర్తి, డా.కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి, గంధం బసవ శంకరరావుల సంపాదకత్వ పరిష్కరణలో, హైదరాబాదుకు చెందిన "శాంతా-వసంతా ట్రస్ట్" సౌజన్యంతో దేవస్థానం ప్రత్యేక సంపుటంగా ఇప్పుడు వెలువరిస్తుంది. ఇవి పరిశోధకులకు, అన్నమయ్య సాహిత్యాభిమానులకు ఎంతో ఉపయుక్తం కాగలవు.

ఈ సుహృద్ యజ్ఞంలో ప్రధానపాత్ర వహించి, తాళపత్రాలను పరిశోధించి, పరిశీలించి, పరిష్కరించిన ఆచార్య వేటూరి ఆనందమూర్తి మహోదయులకు ధన్యవాదాలు. ఈ సత్కార్యంలో పాలుపంచుకున్న డా.కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి (శాంతా వసంతా ట్రస్ట్, హైదరాబాదు), గంధం బసవశంకరరావుల కృషి శ్లాఘనీయం. ఈ ముద్రణ కార్యక్రమంలో పాలుపంచుకొన్న శ్రీ మోదుగుల రవికృష్ణ (MTS ఉపాధ్యాయుడు, లేమల్లెపాడు) కు అభినందనలు.

తాళ్లపాక వాఙ్మయారాధకులకు **"శ్రీవేంకటేశ పదములు"**ను శ్రీవారి అక్షర ప్రసాదంగా అందిస్తున్నాము.

**ఎ.వి. ధర్మారెడ్డి,** ఐ.డి.ఇ.ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు.

# ఎంతమాత్రమున యెవ్వరు తలచిన...

**ఆం**ధ్రవాఙ్మయమనే కల్పవృక్షానికి పూసిన పారిజాతపుష్పం పదసాహిత్యం. అపూర్వ పారిజాతంలాంటి పదసాహిత్యాన్ని సామాన్యజనులకు అందించినవారు వాగ్గేయకారులు. వనమాలికాధరుని సర్వదా ఆశ్రయించండని తాము నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసినవారు, పదకవులు. అలాంటివారిలో 'పదకవితాపితామహుడు'గా ప్రసిద్ధికెక్కిన అన్నమయ్య 'తిరుమల ఆలయకవి.'

తిరుమలలో శ్రీకార్యనిర్వహణ సాగిస్తున్న నాకు 'అన్నమయ్య' సుదర్శన చక్రాన్ని తలపిస్తాడు. బ్రహ్మోత్సవాలలో మాడవీథులలో స్వామి భక్తజన రక్షణార్థం, కదిలేవేళ భక్తులకు భరోసా ఇచ్చేవాడు సుదర్శనుడు. బ్రహ్మోత్సవాలు ముగిశాక 'తీర్థవారి' రోజు శ్రీదేవీ భూదేవి సమేత మలయప్పస్వామివారితో తిరుమంజనం సేవలను అందుకొనేవాడు కూడా సుదర్శనుడే. అంతేగాక తరిగొండ వేంగమాంబ వ్రాసిన 'వేంకటాచలమాహాత్మ్యం'లో స్వామివారి ఆనతితో క్షేత్రపరిసరాలలోని దుష్టుల్ని అణచినవాడు కూడా సుదర్శనుడే.

సుదర్శన చక్రం వేయంచులది. అలాగే అన్నమయ్య పదసమూహం సుదర్శనం లాంటిది. దుష్టశిక్షణ, శిష్టరక్షణ సుదర్శన చక్రం కర్తవ్యమయినట్లు – విధినిర్వహణలో జాగ్రత్తపడని వేదపండితులను సామోపాయంతో అన్నమయ్య హెచ్చరించాడు. అలాగే జాతిమాత్రోపజీవులయి పెడదారి పడుతున్న అగ్రకులజులకు కర్తవ్యముపదేశించాడు. ప్రజలను రంజింప చేయవలసిన పాలకులు తమ విధులను మరచిపోవడం అన్నమయ్యకు

నచ్చలేదు. సామాన్య ప్రజలకు కంటకులై, అబలలపట్ల అమర్యాదగా ప్రవర్తించేవారిని, నిరపరాధులను శిక్షించేవారిని, రాజ్యం కోసం ఒకరి నొకరు చంపుకొనేవారిని ఉటంకిస్తూ – అన్నమయ్య వ్రాసిన పదాలు అసంఖ్యాకం. ఇంతటి సామాజిక హితచింతన విలక్షణ అంశం, నేటికీ ఆదర్శవంతం.

సమాజంలో సామాన్య ప్రజలకు దిశానిర్దేశం చేయవలసిన బాధ్యత కవులది. సాంఘిక బాధ్యతగల కవులు, కర్తవ్యనిష్ఠులైన ప్రజలను వేంకటేశ్వర భక్తిసామ్రాజ్య పౌరులుగా చేయాలి. ఇలా తపించి గ్రామీణ వ్యవస్థలోని నేతగాండ్రను, రైతుల్ని, వైద్యవృత్తి చేపట్టినవారిని చివరకు సాంస్కృతిక ప్రదర్శకులను కూడా తనవారేనని అన్నమయ్య భావించాడు. అలాగే అన్నమయ్య శ్రీనివాస వైభవాన్ని విభిన్నరీతులలో ఆవిష్కరించిన విధానం, ఇతర వాగ్గేయకారులకు దారిదీపం.

సామాన్యులను ఒక దారిలోకి తెచ్చుకోవడం సుసాధ్యమైనా, మడికొట్టుకొన్న మతవాదుల్ని, కేవలం శాస్త్రపాండిత్యంతో విర్రవీగేవారిని, రాజాస్థానమనే ఒక చెట్టును ఆశ్రయించి జీవితాలు గడిపేవారిని నిరసించాడు. వైష్ణవం వీరవైష్ణవం కాకూడదని విఠలారాధనను, రాధామాధవ సంప్రదాయాల్ని అంగీకరించాడు. తానే ఆయా సంప్రదాయాలల్లో దేవతా మూర్తులను కీర్తించి మార్గదర్శకుడయ్యాడు. వైష్ణవమంటే 108 దివ్యదేశాలే కాదని, అన్ని విష్ణ్వాలయాలను దివ్యదేశాలుగా భావించి, తానొక ఆళ్వారులాగా మంగళాశాసనం చేశాడు. ఈ కారణంవల్ల ఆయా గ్రామవాసులకు తమ తమ గ్రామాలలోని దేవతామూర్తులపట్ల మరింత గౌరవం, విశ్వాసం పెరగటానికి వీలయ్యింది.

భాషావిషయంలోను అన్నమయ్యది ప్రత్యేకబాణి. పదకొండవ శతాబ్దం నుండి కొనసాగుతున్న సాంస్కృతిక శైలిపట్ల గౌరవం చూపుతూ, మాండలిక శైలిని అభిమానించి ఆ భాషావ్యవహర్తలకు దగ్గరివాడయ్యాడు. ఈ కారణంతో

విస్తృతంగా ఆంధ్రప్రాంతాలలో సమాదరణ పొందాడు. అలాగే భక్తిసంగీతం ప్రచారం పట్ల అతనిది 'ప్రజావాణి.'

అన్నమయ్య పదాలలో సామ్యవాదం, సౌమ్యవాదం రెండునూ నాణేనికి బొమ్మా బొరుసులా ఉన్నాయనడం సత్యం. కనుకనే సామాన్య భటులలో, వృత్తికారులలో, మార్పు కోసం కీర్తనలు వ్రాశాడు, పాడాడు.

పద్యసాహిత్యానికి సాగరసీమ, ద్విపద సాహిత్యానికి తెలంగాణ సీమలాగా, పదసాహిత్యానికి రాయలసీమ అని భావించుకొనేలా చేసిన ఘనత అన్నమయ్యది. తనలాగే తన సంతతిని శ్రీవేంకటేశ్వర భక్తిమార్గంలో నడిపించిన ఘనత మరి ఏ పదకర్తకు లేదనడం వాస్తవం.

ఇంతటి విస్తృతిగల అన్నమయ్య పదసాహిత్యం చాలాకాలందాకా తాళ్లపాక అరలో నిక్షిప్తమయ్యింది. చివరకు శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గార్ల పరిష్కరణలతో ముద్రితాలయ్యాయి. ఇంకా ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతాలలో తాళపత్ర, కాగిత ప్రతుల రూపేణా తాళ్లపాక సాహిత్యం లభిస్తున్నది. అముద్రితంగా తాళ్లపాకవారి సాహిత్యంగా శోభిల్లుతున్న సారస్వతానికై అన్వేషణ సాగుతోంది. ఈ రంగంలో తి.తి. దేవస్థానం కృషితోపాటు రథగమనానికి సాయంపట్టే భక్తశ్రేణి లాగా కొన్ని సంస్థలు, వదాన్యులు సాయపడుతున్నారనడం సత్యం. తాళ్లపాక సాహిత్య పరిశోధన ప్రచురణలలో శ్రద్ధాసక్తులు గలవారు శాంతా వసంత ట్రస్ట్ అధినేతలు, పద్మభూషణ్ పురస్కృతులు, శ్రీవారి భక్తశిరోమణులు, వదాన్యులు డా॥ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డిగారు. లోగడ వారి పరిశ్రమతో సంసిద్ధమైన "తాళ్లపాక సంకీర్తనలు - ప్రత్యేక సంపుటం" 07-01-2022 తేదిన మహతిలో ఆవిష్కృతమయ్యింది.

ప్రస్తుతం ఆవిష్కరణకు సిద్ధమయిన 89 కీర్తనల సమాహారం "శ్రీవేంకటేశ పదములు." తంజావూరు గ్రంథాలయంలోని ప్రతులను

పరిశీలించి, సంపాదకత్వం బాధ్యతతో బాటు పరిష్కరణ చేసినవారు డా॥ వేటూరి ఆనందమూర్తిగారు. అలాగే గంధం బసవ శంకరరావు, డా॥ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డిగార్లకు అభినందనలు. ఈ కీర్తనలు మరింతగా వ్యాప్తిలోనికి రావలసి వున్నాయి. పండితులు, ప్రసిద్ధ గాయకుల దృష్టికి నోచుకోవలసి వుంది.

తి.తి.దేవస్థానముల ముద్రణగా ప్రచురితం చేయడానికి అర్హమని భావించి డా॥ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డిగారు సమర్పించిన "శ్రీవేంకటేశ పదములు" అనే ఈ సంకలనాన్ని సమగ్రంగా చదివి, సహకరించిన స్థానిక పండితులు ఎస్.వి.బి.సి. అధ్యక్షులు డా॥ సాయికృష్ణ యాచేంద్రగారికి, టి.టి.డి. ఆస్థానపండితులు బాలకృష్ణప్రసాద్‌గారికి, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆంధ్రాచార్యులు ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి కృతజ్ఞతలు.

ఈ పుస్తక ప్రచురణకు సంబంధించిన అన్ని రకాలయిన జాగ్రత్తలు తీసుకొని, పండిత పరిషత్తును సమావేశపరచి, వారి విలువయిన సూచనలను కూడా స్వీకరించి చాలా తక్కువ సమయంలో ఆవిష్కరణకు అన్నిరకాల ఏర్పాట్లు చేసిన అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా॥ ఆకెళ్ల విభీషణ శర్మగారికి అభినందనలు. ఈ గ్రంథం శ్రీవారి భక్తులకు ఆనందాన్ని కలిగిస్తుందని, సాహిత్యాభిమానులకు, పరిశోధకులకు వినూత్న సంకీర్తన ప్రసాదమవుతుందని ఆకాంక్షిస్తున్నాను.

–సదా శ్రీవారి సేవలో

**(ఆళ్ళ వేంకట ధర్మారెడ్డి)**

**డా॥ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి**
ఛైర్మన్, శాంతా వసంతా ట్రస్ట్,
హైదరాబాద్.

# తాళ్లపాకవారి అజ్ఞాత సంకీర్తనల ఆవిష్కరణ పరంపర

**తె**లుగులో తొలి వాగ్గేయకారుడిగా చరిత్రలో నిలచిపోయిన పదకవితా పితామహుడు అన్నమాచార్యులవారు. పదసృజన – స్వరరచన అన్న ఉభయపార్శ్వాలను కలిగి వున్నవాడే వాగ్గేయకారుడిగా పిలవబడతాడు.

శ్రీ వేంకటేశ్వరస్వామిపై భక్తిని, ప్రపత్తిని తన పదకవితలతో ఎలుగెత్తి కీర్తించినవారు తాళ్లపాక అన్నమాచార్యులు. ఆయన కీర్తనలు కేవలం భక్తిని ప్రకటించటానికి మాత్రమే పరిమితం కాలేదు. సమాజహితం, సనాతనధర్మం, సందేశాత్మక పదకవితలు, మానవ జీవనపథ నిర్దేశానికి వెలుగులు అద్దే నీతికథాగానాలు, జానపదాలు గేయవరసలు, జాజర్లు, లాలిపాటలు, జోలపాటలు, సువ్వి పాటలు, పెళ్ళిళ్ళ పాటలు, దేవదేవుని శోభనాలు, పవళింపుసేవ పాటలు, ఆయన వ్రాసిన వేల పదరాశిలో ఒదిగివున్నాయి. ఇంత వాఙ్మయం తెలుగుజాతి సాహితీ సంపద. ఎన్నో వైవిధ్య అంశాలపై అటు భక్తిని, రక్తిని, విరక్తిని, మోక్షదాయక మార్గనిర్దేశాలని తెలుగుజాతికి అందించిన ప్రథమ వాగ్గేయకారుడు అన్నమయ్య.

అన్నమయ్య పదాలు కొన్ని సందర్భాల్లో వెన్నెల జలపాతాలు. మరికొన్ని చోట్ల భక్తిశిఖరాలు, వాఙ్మయ సౌందర్యసదనాలు.

భక్తునిగా దేవుడిని ప్రార్థిస్తాడు. తాను నాయికగా మారి స్వామిని శాసిస్తాడు కూడా! స్నేహితునిగా మారి సూచనలిస్తాడు! సేవకునిలా తన పదసంపదను స్వామి పాదాల కడవుంచి, "దాచుకోవయ్యా" అని అర్థిస్తాడు. ఈ సంకీర్తనల ప్రభావం మన జాతికి, మన సంస్కృతికి ఒక రక్షాకవచంగా నిలచి మన అస్తిత్వాన్ని కాపాడుతుంది.

ఆ సంకీర్తనల విలువ అపారం – అనంతం.

మన తెలుగుభాషామతల్లికి ఆ కీర్తనలు ఆభరణాలు, అన్నమయ్య సృజించిన 32000 సంకీర్తనల్లో మనకు లభ్యమైనవి సుమారు 14 వేలు మాత్రమే. మిగతావి తాళపత్రాలలో, రాగిరేకులలో, వ్రాతప్రతుల్లో ఎక్కడెక్కడో అజ్ఞాతంలో వుండిపోయాయి.

భాషాకోవిదులూ వాఙ్మయపరిశోధకులూ వాటిని సేకరించి, క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించే మహత్కార్యం నెరవేరిస్తే; ప్రచురించడం మన జాతి బాధ్యత. ఈ యజ్ఞం 1940 నుంచి ప్రారంభమైంది. మహానుభావులు వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్ళపల్లి ఆనంతకృష్ణశర్మ, వేటూరి ఆనందమూర్తి, మొదలైన వారు ఎంతో శ్రమకోర్చి పరిశోధించటంతో అజ్ఞాతంలో వుండిపోయిన పదకవితలు వెలుగులోకి రావడం మొదలయింది. ఇది ఆ సేకరణాయజ్ఞ పరంపరకి కొనసాగింపు. వారికి నమస్సులర్పిస్తూ, 2022 జనవరిలో "తాళ్లపాక సంకీర్తనలు" అన్నపేరుతో అజ్ఞాతంలో వుండిపోయిన 289 సంకీర్తనలు 'శాంతా వసంతా ట్రస్టు' (హైదరాబాద్) వారి కృషితో, తి.తి.దే. వారి తరఫున ప్రచురింపబడ్డాయి.

మరల, మూడో ప్రయత్నంగా 'శాంతా వసంతా ట్రస్టు' చొరవతో అదే ఒరవడిలో ప్రస్తుతం "శ్రీవేంకటేశ పదములు" అను మకుటంతో మరో 89 సంకీర్తనలు ప్రచురణకు నోచుకుంటున్నాయి. ఈ కీర్తనలు ప్రజా బాహుళ్యంలో అందరినోటా పలకాలని శ్రీ వేంకటేశ్వరుని ప్రార్థిద్దాం.

ఈ సేకరణ, పరిష్కరణ అనే యజ్ఞంలో ప్రధానపాత్ర వహించిన మహానుభావులు ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారికి; వారికి తోడై, వారి కృషిలో నీడై నిలిచిన గంధం బసవశంకరరావుగారికి నా నమస్సుమాంజలి. మిత్రుడు శ్రీ మోదుగుల రవికృష్ణ తనవంతు సహకారాన్ని అందించారు. 'శ్రీవేంకటేశ పదములు' గ్రంథావిష్కరణ సభకు విచ్చేస్తున్న తిరుమల తిరుపతి వేవస్థానముల పాలకమండలి అధ్యక్షులు, సాహితీప్రియంభావుకులైన శ్రీమాన్ భూమన కరుణాకరరెడ్డిగారికి ధన్యవాదాలు. వీరందరికి శ్రీవారి ఆశీఃపూర్వక అక్షతలు మెండుగా లభిస్తాయని నిండు విశ్వాసంతో వున్నాను.

తంజావూరు తాళపత్ర గ్రంథాలయంనుండి లభ్యమవుతున్న 'శ్రీవేంకటేశ పదములు' పరిష్కృత గ్రంథాన్ని తి.తి. దేవస్థానముల పక్షాన ప్రచురించుమని శ్రీకార్యనిర్వహణాధికారి శ్రీమాన్ ఆళ్ళ వేంకట ధర్మారెడ్డి, I.D.E.S. గారిని అభ్యర్థించగా తమ ఆమోదాన్ని తెలిపారు. వారికి శ్రీవారి ఆశీస్సులు మెండుగా లభించాలని కోరుకుంటున్నాను.

**B.No. 11658 TNJ**

# శ్రీవేంకటేశ పదములు–నానావిధ పదములు

## పీఠిక

**పి**తృపాదులు దేవులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు (PGD-VPS) [1888-1950] తిరుపతిలోని ప్రాచ్య కళాశాలలోనూ, ప్రాచ్యపరిశోధనాలయ మందును 1940–50 ల మధ్య పనిచేస్తున్నప్పుడు, “తంజావూరి పుస్తకశాల నుండి యిటీవల గొన్ని తాళ్లపాక సంకీర్తనలు వ్రాయించి తెప్పించితిమి” అని పేర్కొన్నారు. (చూ. అన్నమాచార్యచరిత్ర పీఠిక, పుట 62. 1949). ఆ వ్రాత ప్రతులలో ఈ “వేంకటేశ పదములు” ప్రతికూడ ఉన్నదేమో! తిరుపతిలో నే నప్పుడు ఆ ప్రతులను చూడలేదు.

1950 ఆగస్టు 29 న నాయనగారు కనుమరుగైరి. మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలలో నా తెలుగు ఆనర్సు మూడేళ్ళ కోర్సు పూర్తిచేసుకొని, 1953లో హైదరాబాదు చేరిన వెంటనే, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో Ph.D.,కి రిజిస్టర్ చేసికొంటిని. విషయసేకరణ నిమిత్తమై 1958, 59 సంవత్సరాలలో ఒకటి రెండు పర్యాయాలు మదరాసు, తంజావూరు లైబ్రరీలకు వెళ్లితిని. అప్పటి నా ముఖ్యోద్దేశ్యము తిరుపతిలో లభ్యములుకాని తాళ్లపాకవారి ద్విపద రామాయణాదు లను, మరికొన్ని క్రొత్త సంకీర్తనల ఆచూకీని అన్వేషించుటయే!

నేనటు వెళ్ళినపుడు గుర్తించిన విషయా లొకటిరెండు ముందుగా ఇట పేర్కొనుచున్నాను.

"రామనామాలు", "నృసింహనామాలు" (Tag 28) అను రెండు గేయ రచనలను, వాని చివరనగల "అనాథపతి సింహగిరి నరహరి నమోనమో దయానిధీ" అను మకుటమునుబట్టి, అవి కూడా "పదకవితా ప్రపితామహుడు" అనదగు కృష్ణమాచార్యుల రచనలు కాదగునని గుర్తించితిని. ఆ విషయమును లైబ్రరీ మిత్రులకు చెప్పి, మూల్యమిచ్చి, వానినీ, వలసిన మరికొన్ని వ్రాతప్రతులనూ ఆర్డర్ యిచ్చి తెప్పించుకొంటిని. అవి నాకడ నున్నవి. వానిలో 'వేంకటేశ పదములు' అను B.No.11658 ప్రతి ఒకటి. నా కొఱకై 1958లో వానిని కాపీ చేసినవారు లైబ్రరీ తెలుగు పండితులు శ్రీ యన్. విశ్వనాథన్‌గారు. మూలప్రతితో పోల్చి పరిశీలించిన విద్వాంసులు శ్రీ వితలదేవుని సుందరశర్మగారు. ఆ రోజులలో వీరే తంజావూరు లైబ్రరీ రెండవ సంపుటం తెలుగు కేటలాగును తయారుచేసి,1959 లో ముద్రించినవారు. ఇద్దరును వేటూరి ప్రభాకరశాస్త్రి గురుదేవులనూ, నన్నునూ ఎరిగినవారే.

ఆ పిదప కృష్ణమాచార్యులనుగూర్చి భారతి (1962) మాసపత్రికలో ఒక పరిశోధన వ్యాసమును ప్రకటించితిని. (ఆయా విషయములను 1974-76 లలో క్రమముగా ప్రకటితములైన తాళ్లపాకవారిమీది నా థీసిస్ (1965) సంపుటము లందునూ చేర్చియుంటిని). ఈ పట్టున ఇంచుక విస్తృతి!

అట్లు, 1958 జూలై 9, 13 తారీఖులలో నేను కాపీ చేయించుకొన్న B.No. 11658(1) "వేంకటేశ పదములు" వ్రాతప్రతిలోని లేఖకుల గణనము ప్రకారము అందు మొత్తము 87A తాళపత్ర పార్శ్వము లున్నవి. శిథిల రూపమునగల ఆ ప్రతిలో కొన్ని స్ఖాలిత్యములును, పాదము లందలి పదముల కలగలుపులును, కొన్ని లుప్తములైన పత్రముల ఉనికియు తెలియవచ్చినవి. కారణము, అది ఇంకొక పూర్వప్రతికి కూర్చిన ప్రత్యంతరము కాదగును అని పరిశీలించిన పిదప తెలియ వచ్చినది. అందు ఒకటిరెండు సంకీర్తన పదముల పునరుక్తులూ ఉన్నవి. వానినెల్ల సరిచూచి వెంటనే 1965 ప్రాంతాలలో పరిశోధనకై టైపు చేయించ నారంభించితిని గానీ, కొంతపని జరిగిన తరువాత,

కారణాంతరములచేత అప్పటి కాకృషి నాపితిని. ఆ కారణము లన్నీ ఇపు డిచట తడవ నవసరములేదు. వానిలో నా మారిషస్ ప్రయాణమొకటి!

ఆ నాళ్లలో ఆరంభించిన పనికి కొనసాగింపుగానే, సుమారు అరవై యేళ్ళ తరువాత, ఈ ముద్రణము జరుగుచున్నది.

ఇప్పుడు మా యీ ముద్రణమునకు ప్రోత్సాహకులు పద్మభూషణ్ శ్రీ వరప్రసాద్‌రెడ్డిగారు. సహాయకులు శ్రీ గంధం బసవ శంకరరావుగారు. ఇటీవల ప్రూఫులూ, ముద్రణమూ విషయమున తాము శ్రద్ధ వహింతుమని చెప్పగా ఆ ప్రాతవైపు కాగితాలకట్టను వగైరాలను ముద్రణకై వారికే పంపితిని. ఒకటిరెండు పర్యాయములు బెంగళూరులో మేము కలిసి కూర్చున్నప్పుడు సూచించిన మార్పుచేర్పు లన్నింటినీ సహనముతో పాటించిన శంకరరావుగారికినీ ముద్రాపక పర్యవేక్షకులకులైన మోదుగుల రవికృష్ణగారికినీ కృతజ్ఞతలు.

ఆ దినములలో మా పితృదేవులు భావించినట్లే, తాళ్లపాకవారి రచన లన్నింటినీ సేకరించి ప్రకటించుటయే దేవస్థానమువారి ప్రథమ లక్ష్యము కూడాను. అంతేకాదు, 1949లో ముద్రితమైన నాయనగారి "అన్నమాచార్య చరిత్రపీఠిక" తోనే తాళ్లపాకవారిని గూర్చిన అసలుసిసలైన పరిశోధనకూడ ప్రారంభమైనదని చెప్పవచ్చును.

అంతకుపూర్వము లైబ్రరీలలోనూ, తాళపత్రాలలోనూ, తిరుపతి తామ్ర పత్రాలలోనూ కొంత విషయము దాగియుండి, అచ్చుపడిన దంతేకానీ, తాళ్ళపాక వారి చరిత్ర, సాహిత్యమూ అంత ప్రసిద్ధి కెక్కియుండలేదు.

ఒక విధముగా, 20వ శతాబ్ది మూడో దశకంలోనే దేవస్థానమువారు ముద్రించిన తాళ్లపాకవారి 1, 2, 3 సంపుటముల ప్రకటన మారంభమైనా, వారిని గూర్చిన పరిశోధనమునకు చాలినంత చైతన్యమును కల్గించలేదు. వారిని గూర్చి సాహిత్యచరిత్ర కెక్కవలసినంత యెక్కనూ లేదు.

## ఆనాటి పరిశోధనా కార్యక్రమము – ఈనాడు గుర్తు చేసుకోవలసిన ముఖ్యవిషయములు

1918 లో శ్రీ ప్రభాకరశాస్త్రిగారు పరిశోధన కనువు గొల్పురీతిని నూతనముగా సంకలనము గావించిన "ప్రబంధరత్నావళి"లోనే అన్నమయ్య పేరూ, వారి వేంకటేశ్వర శతకమూ పరిశోధకులకు తొలుతగా వెల్లడైనవి.

1924 లో ప్రభాకరశాస్త్రిగారు వివిధ తాళపత్రములనుండి సేకరించిన "వేంకటేశ్వర వచనములు" ముద్రణమును ఆరంభించినా, అది పరిశోధనాదృష్టితో కొంతకాలమాగి, తిరుపతి రేకులనుకూడా పరిశీలించిన పిదపనే 1945లో ముద్రితమైనది.

1928 ప్రాంతాలలో తాళ్లపాక చిన్నన్నగారి రెండుమూడు ద్విపద ప్రబంధములను దేవస్థానమువారు అచ్చు వేసియుండిరి. (నా సూచనతోనే అట్టివానినీ సంశోధించి పునర్ముద్రణకు తేవలెనని, అన్నమాచార్యుల ఆరువంద లేళ్ల సంరంభ మారంభమైన నాళ్ళల్లో దేవస్థానమువారు తీర్మానించిరి. ఆ కార్యమునూ నేడు పూర్తియై యుండును).

అంతకు పూర్వమే దేవస్థానము ఎపిగ్రఫిస్టు డా॥ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారి కృషితో 1920, 1930 దశకములలో తిరుమలశాసనముల, సంకీర్తనముల విషయమై ఒక గొప్ప యత్నమే జరిగినదని వింటిని. కానీ సంకీర్తనల ముద్రణము మాత్రము అనేక కారణములచేత మధ్యలోనే ఆగిపోయినది. ఆ కాలములోనే తిరుమలమీది 'సంకీర్తన భాండాగారము'లోని సంకీర్తనపు రేకులను ముద్రణకై తిరుపతి చేర్చుటయినది. నాడు వారిచే శాసనముల, రేకుల ఆధారముగా అట్లు శోధించబడిన శాసన, సంకీర్తన సంపుటములను తిరుమల తిరుపతి దేవస్థానము వారు కొన్ని ముద్రించుటయు జరిగెను. వాని స్మరణమునూ గురుదేవుల అన్నమాచార్య చరిత్ర పీఠిక పుట 97లో చూడనగును.

ఆ రోజుల్లో నాటి చారిత్రక పరిశీలన కవకాశము కలిగిననూ 15, 16 శతాబ్దులనాటి తాళ్లపాకవారి సాంస్కృతిక సేవావైభవమునో, వారి సంకీర్తన మాహాత్మ్యమునో తెలిసికొను అవకాశము కలుగలేదు. అది జరిగినది 1949లో

'అన్నమాచార్యచరిత్ర' వెలువడిన తరువాతనే! (ఈ విషయమును గూర్చిన వివరము లెరుగగోరువారు తిరుమల సంగీత శిలాశాసనము (TMI-1999) అనుబంధముల లోని ప్రసంగపాతములు చూడదగుదురు).

గురుదేవులు ప్రభాకరశాస్త్రిగారు సంకీర్తనల సంపుటము 4 (IV) పీఠికలో పేర్కొన్నట్లుగా, సంకీర్తనల సక్రమ పరిష్కార ప్రకటనలతోపాటు, తాళ్లపాకవారిని గూర్చిన పరిశోధన విషయముకూడ, క్రమక్రమముగా నారంభించి, జగద్విఖ్యాతము కాసాగినది.

ఇట్లు, 1918లో ఆరంభమైన తాళ్లపాకవారిని గూర్చిన సేకరణము, పరిశోధనాది కార్యక్రమములు; 'వేంకటేశ్వర వచనములు' అను గ్రంథము 1924 లోనే శ్రీ ప్రభాకర శాస్త్రిగారిచేత సంపాదితమైనా, సమగ్రపరిశీలనా నంతరముగానీ వెలువడలేదు. అదే (SVO Series No. 10 గా) 1945లో 'శ్రీవేంకటేశ్వరవచనము' లను పేర ప్రకటితమైనది. అందే GOMLలోని 'సుప్రభాతస్తవము" ద్విపద కూడ అచ్చుపడినది.

1949లో వేటూరి ప్రభాకరశాస్త్రి గురుదేవులు అన్నమాచార్యచరిత్ర ప్రకటనమునకు చేయివేసిన తర్వాతనే తాళ్లపాకవారిపై అసలుసిసలైన పరిశోధన ప్రారంభమైనదని కచ్చితముగా చెప్పనగును.

అటుపై, 1966లో ప్రప్రథమంగా, యూనివర్సిటీ స్థాయిలో, పిహెచ్.డీ., డిగ్రీ నందుకొని, 1974లో అచ్చుపడుట అన్నది నా తొట్టతొలి విస్తృత పరిశోధన గ్రంథంలోనే! అది సమకాలపు సుప్రసిద్ధ పరిశోధకవరేణ్యు లందరి మన్ననలూ పొందినది.

ఆ పిదప ఆ పరిశోధనము పారము ముట్టి, ప్రపంచప్రసిద్ధిని పడసినది. దేవస్థానమువారును, వేటూరి ప్రభాకరశాస్త్రి స్మారకట్రస్టు, హైదరాబాదువారును సంయుక్తముగా నిర్వహించి 1999లో ప్రచురించిన The Tirumala Music Inscription (TMI) తోనే అనుటయూ సత్యసమ్మతమే.

ఆ నాళ్లలో, అస్మదాదుల శుశ్రూషను గూర్చి శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తమ గ్రంథపీఠికలలో ఇట్లు పేర్కొనిరి–

**"నే నిట్లుండగా...నా వ్యాసములను, ఇతర రచనములను కొన్నింటినేని గ్రంథరూపమున ముద్రణమునకు దెత్తుముగాకని పూని చిరంజీవులు రామచంద్ర కోదండరామాదులు మదీయులు కావించినకార్య మిది". (చూ. తెలుగు మెఱుగులు – 1948 జూన్ 29, ప్రథమముద్రణము. వే.ప్ర).**

అనంతరము మే మొనరించిన వారి గ్రంథపునర్ముద్రణములందే **"విద్యాజన్మ వంశములందు శ్రీనివాస సచ్చిదానందులును, సుందర మూర్త్యానందమూర్తులును నన్ను అనువర్తించుకొని ఉన్నారు"** అని వ్రాసిరి.

ఇప్పుడు అచ్చుకానున్న "వేంకటేశ పదములు–నానావిధ పదములు" అను జంట పేర్లున్న తంజావూరు తాళపత్ర ప్రతిని గూర్చి యించుక విస్తృతి.

B.No.11658 తాళపత్ర ప్రతిలోని సమాచారమునుబట్టి యీ గ్రంథమునకు రెండు శీర్షిక లున్నట్లు తెలియుచున్నది. అందు 'వేంకటేశ పదములు' అను శీర్షికలోని పాటలన్నియూ వేంకటేశ్వరముద్రనో, తత్తుల్యానామ ముద్రనోగల సంకీర్తనములుగా గ్రహింపదగును అని భావించవలెను (ఉదా: చూ. కేవల కృష్ణ, నారసింహాది ముద్రలు కలవి).

'తాళ్లపాక సంకీర్తనలు' అను వారి కుటుంబ వ్రాతప్రతిలోనూగల ఇట్టి (కేవల) వేంకట, రామ, కృష్ణ, నృసింహాది ముద్రలుగల సంకీర్తనములు అన్నియూ స్వీకరింపబడినవి (చూ. అ. చ. పీఠిక పు. 62 మరియు తాళ్లపాక సంకీర్తనలు – పీఠికలు. టీటీడి ముద్రణము 2022).

అట్లె, రెండవ శీర్షికయగు 'నానావిధ పదములు' అనునది పద రచనా ప్రయోగ విశేషములను సూచించునదిగా తోచుచున్నది. సాధారణమగు పల్లవి, మూడు చరణములుగల సంకీర్తనములేకాక, తద్భిన్నములైనవి, పల్లవియే లేనివి, దరువులవంటివి, ఇంకా వివిధ పాదాలుగల సంకీర్తనలు కూడా ఉన్నట్లున్నవనీ, ఇచ్ఛాపూర్వక ప్రయోగములు గలవీ ఉన్నవని గుర్తించి తదనుగుణముగా పరిష్కరించి యీ ముద్రణమున సూచించితిని.

తాళ్లపాక వాగ్గేయకారుల రచనలోని ప్రత్యేకతను గూర్చి కొంత ముచ్చటించి యీ పీఠికను ముగింతును.

గురుదేవులు తమ అ.చ. పీఠిక (1949)లో సోపపత్తికముగా ప్రకటించిన "లాలనుచు నూచేరు లలన లిరుగడల...భళిర గండవరేశ పరమాత్మ రూప" (పుట 65) అను సుప్రసిద్ధ లాలిపాట యందునూ 'వేంకట' ముద్ర లేమి, తాళ్లపాక రచనలమీది పరిశోధనకు దోహదమైనదేకానీ పరిశోధనలో బాధకము కాలేదు కదా!

కొండమీది 'తాళ్లపాకవారి అర'లో దాగియుండిన ఉబ్బెత్తు వాగ్గేయకార శిల్పమూర్తులుగల రాగిరేకులను 1949లో వెలికి తెచ్చి, తొలుత లోకమునకు చూపినవారు విద్వాన్ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు. అట్లే అరమీది శిలా శిల్పమూర్తులను తాళ్లపాకవారివి కావచ్చునని తొలుత అనుమానించినవారు తిరుపతి వాస్తవ్యులైన శ్రీ కొచ్చి వేంకటేశ్వరరావుగారే! అవి రెండూ తాళ్లపాక అన్నమాచార్యుల, పెదతిరుమలాచార్యుల ప్రతిమాకృతులని పరిశీలించి నిర్ధారించిన వారు గురుదేవులు VPS గారే. ఈ విషయములను తమ ఉపన్యాసములలో వెల్లడించినవారునూ శ్రీ వేటూరి ప్రభాకర గురుదేవులే.

తిరుమలలో తాళ్లపాకవారి అరమీద చెక్కిన శిల్పాలు రెండూ తొలిదశలో అన్నమాచార్య, పెదతిరుమలాచార్యుల రూపప్రతిమలే. అయినా, అన్నమాచార్యుల అనంతర కాలమున అవియే పెదతిరుమలాచార్య, చినతిరుమలాచార్యుల ప్రతిమా శిల్పములుగా భావింపదగ్గవని నేను భావించితిని! ఈ నా భావనమును సుప్రసిద్ధ శిల్పశాస్త్రప్రవీణులు ప్రొఫెసర్ ఎస్.కె. రామచంద్రరావుగారును (బెంగళూరు) ఆమోదించిరి.

B.No.11658 తంజావూరు తాళపత్ర ప్రతిని నేను 1958లో తంజావూరు నుండి సేకరించియుంటిని. సత్యమెరుగుటకీ పీఠికాంతమున జతచేసిన ఫొటోలు చూడదగును.

[TMSSML - THANJAVUR VENKATESHA PADAMULU (NANAVIDHA PADAMULU)

This PL manuscript bearing double titles in D. No.465 / B.No.11658 from TMSSML, Thanjavur contains songs of Tallapaka (TP) family of Telugu Vaggeyakaras of the 15th & 16th C.Tp Poet composers,

we know that they were the very first composers in Telugu who dedicated to Lord Srivenkateswara.

The title VENKATESHA PADAMULU suggests that it contains different songs of TP poet composers dedicated to Lord Venkateswara and other God-heads like Krishna, Narasimha etc with tulya naama Mudras, found in TMSSML, Thanjavur.

The second alternate title NANAVIDHA PADAMULU in the same PL suggests in my opinion, to contain varied other or structurally experimental formats like the Daruvus etc., besides their own usual sankirtana formats enunciated by Annamacharya in his 'Sankirtana lakshanam' (See my note in Title pages - VA Murthy)

[ఈ సందర్భమున "తాళ్లపాక సంకీర్తనల్లో శ్రీకృష్ణపదాలు ఎవరివి?" అనే శీర్షికతో 2005 – 2006 'రసమయి' సంచికల్లో ధారావాహికంగా అచ్చుపడిన నా వ్యాసపరంపరను చూడదగును].

లభ్యములైనంతవరకు "వేంకటేశ పదములు" అను B.No. 11658 సంపూర్ణ గ్రంథమును, వెనుకటి "తాళ్లపాక సంకీర్తనలు"వలెనే, తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణముగానే సోపపత్తికముగా వెలువరించుటకు నేడు యత్నము జరుగుచున్నది. ఆ యత్నము ఫలించినందుకు నేనూ సంతోషించి అంగీకరించితిని. కృతజ్ఞతతో తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీకార్యనిర్వహణాధికారులు శ్రీ ఆళ్ళ వేంకట ధర్మారెడ్డి, I.D.E.S., గారి సౌజన్యమును; తాళ్లపాకవారి యెడ వారికిగల పూనికను కొనియాడుతున్నాను.

ఇటీవల నా కేర్పడిన నేత్రావరోధము కారణమున దీని టైపు, ప్రూఫు బాధ్యతలు తానే శ్రద్ధగా చూతునన్న చి॥ శంకరరావుగారిని అభినందించుచున్నాను.

ఈ తంజావూరు 11658 ప్రతిని నేను 1958లో సేకరించిన పిదప, దానికి తుల్యమైన మరో తాళపత్రప్రతి సంఖ్య 11657ని కూడా, టాగోర్ నేషనల్ ఫెలోషిప్ నందుకొన్న 2015–17 మధ్యకాలంలో సేకరించి పరిశీలించితిని. (ఆ 14 పత్రాల తాళపత్రప్రతి చివర, వెనుకటితరం వారెవరో గుర్తించిన అంశము

ఇట్లున్నది – "ఇది 11658 ప్రతికి సమానము" అని!). వారు ఆ ప్రతులను ఏ ప్రయోజనముకొరకు పరిశీలించి యుండిరో, ఫలిత మేమైనదో కూడ తెలియదు. చివర మాత్రము JRR...అను పొడి అక్షరాల సంతకము కలదు. వారెవరో తెలియదు. అది నే నెరిగినవారి దస్తూరీకూడా కాదు.

తంజావూరు లైబ్రరీవారు పంపిన ఆ రెండు ప్రతుల నకళ్ళునూ నా కడ ఉన్నవి. ఆ ప్రతుల నకళ్ళనే ఇటీవల క్రొత్తగా తిరిగి టైపు చేయించుటకు చి॥ శంకరరావుగారి కిచ్చితిని.

(మరికొన్ని పరిశోధనాంశములను నా Tagore National Fellowship Thesisలో చూడనగును. అదియు టైపుదశలో ఉన్నది).

ఇప్పుడీ అవకాశము కలిగెనుగనుక, అచ్చులో లేనివి ఉంటే 11657 ప్రతిలోని ఆయా అంశములనుకూడా పరిశీలించి, అనుబంధముగా ఇందు చేర్చ దలచితిమి. పరిశోధన కనువుగొల్పు రీతిని ఆ ప్రతిలోని పాటల లిస్టునుకూడా విడిగా ఇందు చేర్చే యత్నము జరుగుచున్నది.

ఇప్పుడచ్చవుతున్న (B.No. 11658) తాళ్లపాకవారి యీ మూడవతరం తాళపత్ర గ్రంథములో కొంత శైథిల్యమూ, గుర్తింపదగిన కొన్ని విశిష్ట సంకీర్తనములూ వినూత్న రచనా ప్రయోగములూ ఉన్నట్లున్నవి. అందుకై యీ పరిష్కృత సంపూర్ణ ప్రతిలోగల సంకీర్తనముల వైశిష్ట్యమును గుర్తించే యత్నమునూ జరిగినది. అట్లే యీ వ్రాతప్రతిలో కానవచ్చిన శైథిల్యమును, కలగలుపులనూ గుర్తించి తగు విధమున బ్రాకెట్లలో సూచించి పరిష్కరించుటకు యత్నించితిని. ఒకటి రెండు ఉదాహరణములను చూపి నా యీ పీఠికను ముగింతును.

**20వ పాట: శంకరాభరణము – ఆదితాళము.**

ఈయవే నా కభయంబు వో – యింతిరో! నీ(వూ నే నింకా
పాయము కాయముఁ గవిసే) – పదవి మీద నుందామే ॥పల్లవి॥

తమకపు వాన గురిసెనే వో – తరుణీ! తాళగ లేనే
ప్రమదముతోడుత నే నీ పయ్యెద – పంచనైన జేరుం(దు)నే

(కొమరుదేంట్లు తరిమీనే) - కోమలి! వెఱ పయ్యానె, నె
య్యము మీరగ జోడుగ నీ - యండనె (జేరుందునే)॥

వలపు వెల్లిబారీనే వో - వనితా! యీదగ లేనే
కొలదిమీరు నీ చను - గొండలైన బ్రాకుందునే
(చిలుకు చిగురు మరుడేసీ నో - చెలియా! తాళగ లేనే
కలిసి నీ కౌగిటి పాల్యాన నైన - కాపుర ముందామె)॥

వేడి వెన్నెల చీకట్లాయెనో - వెలదీ! దిగవిడువకువే
చూడఁజూడ నీ చూపుల వెలుగున - సుఖమువాడనై (యుందునే)
నాడెల్ల నేలు శ్రీవేంకట - నాథుడ రమ్మని కూడితివి
జోడు విడక మేడమీద- వేడుకతో గూడుందామే॥

ఈ సంకీర్తనము తంజావూరు తాళపత్రప్రతి B.No. 11658 (D 465) లోనే కాక "తాళ్లపాకసంకీర్తనలు" (6609-టి.టి.డి ప్రచురణ 2022) అనే తాళ్లపాక వారి యింటివ్రాతప్రతిలోనూ శిథిలరూపాన కలదు. సొగసైన భావాలుగల యీ పాటను రెండు వ్రాతప్రతులనూ దగ్గరపెట్టుకొని, కలగలుపులను విడదీసి, స్త్రీ సహజమైన నాటి మాండలిక వ్యావహారిక పరిభాష నట్లే ఉంచి, శక్యమైనరీతిని సంస్కరించితిని. ఇందులోని 'వేంకటనాథ' ముద్రనుబట్టి యిది చినతిరుమలయ్య సంకీర్తనము కాదగును. ఇట్లే ఇందలి తాళ్లపాకవారి ఇతర ముద్రా సంకేతములనూ గుర్తింపవచ్చును. ఈ గుర్తింపులకు 1998లో క్రొత్తగా నాకు లభించిన పెద తిరుమలాచార్యులవారి రెండు స్వరసహిత ఝొంబడ ప్రబంధములును, ఆయేడే ప్రకటింపబడిన TMI (తిరుమల సంగీత శాసనము) పరిష్కరణ కార్యమును మిక్కిలి దోహదపడినవి.

**ఇక 55వ పాట - 'దేవుడవైన నిన్ను'**

సుదీర్ఘములైన నాలుగేసి పాదాలుగల మూడు చరణాల సంకీర్తనము. TMI సూళాదులలోవలెనే విడివిడి చరణాంతములలోని శ్రీరామ!, శ్రీ గోవింద!,

వేదనారాయణా!, తిరుమలపురిదేవ! వంటి సంబుద్ధులతోనూ, ఛందస్సులో ఒక నియతితో కూడిన వింత తీరుగల యతి ప్రాసలతోనూ కానవచ్చినది. పైగా 'పల్లవి' అను విభాగమునూ ఇందు విడిగా లేదు.

వ, య, వ, ప్రాసాక్షరాలు గల యీ మూడుచరణాలను దిద్దనూ, పూరింపనూ మనసురాక, దీని నొక నూతన రచనా ప్రయోగముగా గుర్తించి గ్రహించితిని.

**68. నేయమా నను – (నేచను), తన్ను**
**పాయలే, పాయలే, – పాయలే నని చెప్పుడీ, చెలులూ**
**(పాయలే నని చెప్పుడీ) ॥పల్లవి॥**

బా(లా) నిన్నటి రేయి – ప్రాణేశు కలలోన
లాలితంబుగ గూడి – '(లలన!) పో విడువ' ననే
మేలు(కొ)ని పొడ గాన లేక, వాకిలి(దీ)సి
లోలాక్షి (య)టు దివ్వె దెచ్చి,
మూలామూలల వెదకి – ముగ్ధ తన ప్రాణేశు
డేలకో పొడసూప – డేమి సేయుదు ననుచు,
జా(లీ) బడి మదిలోన – కీ(లూ) వదలిన బొమ్మ
ఆలాగు నే నుంటినే చెలులూ! (నే
నా లాగునే ఉంటినే) ॥

చెలియ తన ప్రాణేశు – చిత్రఫలకముమీద
అలిగి నట్లే వ్రాసి – (పలుక వేలా) యని
పలికింతు గద్దింతు – పలుక వని కోపింతు
పలుమారు వెఱ గందుచూ
అలసి వేసటబొంది – యక్కటా వుసురనుచు
సొలసి దిక్కులు చూచి – సుడివడ్డ నా ప్రేమ

కలగుచు మదిలోన – కన్నీరు దెచ్చుకొని
కలవరించుచు నుంటినే (చెలులూ
కలవరింపుచునే వుంటినే ॥)

వలపు కొలదులు నిలుప – (చల) సారె(లూ) గావు
వలపు మాటలు జెప్ప – పలుకు జిలు(కా) గాదు
వలచి వలపించు (నా – చెలువుండు) రాకున్న, నేమి సేయంగ గల
దెల్ల వారీ వలపు – కొల్లబో నున్న న
న్నలయించి యేల రాడే? న
న్నలరించి యేల రాడే!॥

మగువరో వినవమ్మ! – అగపడ్డ ఒకనాడు
(సగము తములపు జిలుక – సతికి) నోటికి నిచ్చి
సగము తమలపాకు – మొగము మొగమున (జేర్చి)
(నగధరుం డేమొకో) – మగతనము పాడియును
(నొగి జూప కేల రాడే? పలు – వగల వేసాలవాడే!

నా డెరుగ లే నైతి – (న)ట పంతములచేత,
(వేడికోలే మిగిలి) – వీగిపో బాలాయ,
(నేడేడు జన్మల) కాదు(పుట్టువు నిచ్చి – నాడుగా) దైవము!
(నేడెట్టు వేగుదు – నెవరి నర్థింతునే) చెలులూ?॥

చెలికత్తె చేతనే – చెప్పం పుదునో, లేక
పొలతి! నే తలపోసి – పోదునో, పోయినను
పలుకునో పలుకడో – పలుకకున్నా మరి ప్రాణాలు నిల్వవు
అలుక కొరగా దమ్మ! – ఆడువారికి నింక
అలిగి విభులను బాసి – (య)ట్లుందురో గాని
తలచి తలచుక గుండె – తల్లడింపుచు నుండ
(నేలె నను) శ్రీకృష్ణుడు చెలులు॥ (?)
॥నేయమా నను నేచను॥

ఇచట 'యెట్లు' 'యట్లు' ఉచ్చారణనుబట్టి యతి చెల్లినది. 'నేయమా' – 'న్యాయమా' అనుటకు వైయక్తిక, మాండలిక ప్రయోగము కాబోలును.

ఇక, ఇందులో ఇవి విడివిడిగా నున్న 74, 75 (తాళపత్రములోని సంకీర్తన సంఖ్యలు) పాటలు.

ఈ పాటయును మీది (55వ) పాటవలెనే వింతతీరు గలదే! స్వరరహితముగా ఉన్ననూ, విలంబగతిలో, పాడే వైఖరితో, "పాలా సా ముద్రా మెవ్వా నీ వీడూ పట్టో..." అను తీరుగల వీరిదే మరొకపాటవలె ఉన్నది. ఇదీ దానివలెనే వ్యవహారసిద్ధిగల గేయముగా తోచుచున్నది! ఇది రెండు పాటల కలగలుపో యేమోకూడా తెలియరాదు. కానీ, ఒకే 'కాంబోది – జంపె తాళ' రచనగా వ్రాతప్రతిలో గుర్తింపబడిన కారణాన, దీనిని పూర్తిగా ఒక్క సంకీర్తనము గానే భావించితిని. ఇందలి పెక్కుచరణములు లకారప్రాసతో ఉన్నవి. సాధారణ సంకీర్తన రచనా నిర్మాణమువలెగాక, సుదీర్ఘ చరణాలతోనూ, చరణాలలోని ప్రతిపాదమునగల నాలుగేసి యతిస్థానములలో మూడుతావుల అక్షరసామ్యమున్న తెలుగు యతితోనూ, అట్లుగాక నాలుగవ స్థానమున కేవల సంస్కృత రచనారీతి విరామాలతోనూగల ఈ పాటలో నొక వింతనిర్మాణశైలి గోచరించినది. ఇందున్న 'గ', 'డ 'ప్రాసాక్షరములుగల చరణాలనుకూడా లకారప్రాసకు తేలికగానే ఒదిగించవచ్చునుగానీ ప్రాస కొఱకై పరిశోధనాదృష్టితో అట్లు మార్చుట యుక్తము కాదని విడచితిని.

## నరసింహస్వామిమీది పాటలు రెండు:

ఇందులోని శ్రీకృష్ణునిమీది పాటలవలెనే కలవు. ఇవి 'శోభనగిరీశ' ముద్రతో ఉన్నవి. 'మంగళగిరీశ', 'శోభనగిరీశ' అను ముద్రానామములు పర్యాయనామములై మంగళగిరిస్వామినే సూచించునవి కాబోలును. ఇవి పానకాలరాయడైన మంగళగిరి నృసింహునకు ప్రత్యేకముగా 'సంకీర్తన అరుళ్ పాడు' గావించుటకై తరలి వెళ్లిన తాళ్లపాక చినతిరుమలాచార్యుల సంకీర్తనలుగానే భావించితిని. పాటలోని 'ఆవులింత'లూ, 'అధరాల తీపి', తాళ్లపాకవారి పానకాలరాయునే ప్రత్యేకించి సూచించుచున్నవని తలతును. 'శోభనాద్రీశ సంకీర్తనములు' అని మరికొన్ని

కీర్తనములు, కర్తపేరు తెలియనివి కలవు. అవి అర్వాచీనములేమో! కరోనా కారణాలచేత GO M L లోని వానిని సేకరించలేకపోతిని. అవియూ పరిశీలనార్హములే!

ఈ "వేంకటేశ పదములు" అను గ్రంథమునందు గల మొత్తము 89 పదములలో, ఇప్పటివరకు గుర్తింపబడిన ముద్రలనుబట్టి కర్తల పేర్లు, వారివారి పాటలసంఖ్యలు ఇట్లు గుర్తించితిని. పరిశోధన సాగిన కొలదీ లభించెడి క్రొత్త ఆధారాలనుబట్టి మార్పుచేర్పు లుండవచ్చును! వ్రాతప్రతి శీర్షికనుబట్టి ఇవి అన్నియూ వేంకటేశ పదములే అయ్యునూ నేటికి గుర్తింపబడిన ముద్రా భేదములనుబట్టి వాని విశ్లేషణ మీక్రింద సూచించిన తీరున గలదు.

1. (TA)–తాళ్ళపాక అన్నమాచార్యులు (1408–1503) – 28పదములు – తిరువేంకటేశ్వర ముద్ర. వీరే యీ వాగ్గేయకార వంశమునకు మూలపురుషులు గనుక 'వేంకట' సంబంధముగల అన్ని ముద్రలూ వీరివగుటలో సందేహములేదు. కానీ తాళ్లపాక కుటుంబము వారందరూ వాగ్గేయకారులైనప్పుడు పరిశోధనా దృష్టితో ముద్రాభేదము లుప్పతిల్లుట సహజమో, అనివార్యమో అగుటయు తప్పదు.

2. (NS) – నరసింగన్న– (1454–1546)– లాలిపాటలు, స్తోత్రాలు – 2 – ముద్దు నరసింహ ముద్ర. వీరి యీపాటలు క్రొత్తగ నా పరిశీలనమున లభించినవి. ఈ పాటలను సంగీత విద్వాంసులు మల్లాది శ్రీరామ్‌గారు పాడి ప్రచారమునకు దెచ్చిరి. 2015 లో FB లోనూ సుందరమైన యీ పాటనుగూర్చి ప్రకటించియుంటిని.

3. (PTC)– పెదతిరుమలాచార్యులు (1458–1554) – 29 – అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశ (శ్రీ + వేంకటేశ్వర) ముద్ర. సంకీర్తన గ్రంథస్థ ఆధారములనుబట్టి యీ ముద్ర వీరిదని నిశ్చయముగా తెలియుచున్నది. తాళ్లపాక వారందరునూ సంగీతము నేర్చినవారనుటకు నా పరిశీలనలో వీరి సిగ్నేచర్‌తో లభించిన రెండు సస్వర ఝాంబడ

ప్రబంధములును, చిన్నన్నగారి 'ఉషాపరిణయా' దులును సాక్ష్యము పలుకుచున్నవి.

4. (CTC) చినతిరుమలాచార్యులు (1488 - 1562) -. 10 - 'శ్రీ వేంకటనాథ' ముద్ర. తిరుపతిలో నున్నప్పటి తాళ్లపాక చి.తి. ముద్ర యిది. లభ్యములైన తిరుపతి రేకులలో, మంగళగిరి ప్రస్తావన కానరాలేదని తెలియుచున్నది (చూ. సంపుటం 10 పీఠిక). కానీ తంజావూరు తాళపత్రాలలో 'శోభనగిరీశ' ముద్రతోడి సంకీర్తనములు మంగళగిరి పానకాలరాయని తలపించునవి కలవు. పైగా చి.తి. మంగళగిరి పానకాలరాయనికి 'సంకీర్తన అరుళ్ పాడు' నిర్వహించుట శాసనస్థమైన విశేషము. కనుక వీరికి నేటి గుంటూరు కృష్ణా మండలముల తోనూ పరిచయము కలదని చెప్పవచ్చును. తిరుపతి రేకులలో వీరి సంకీర్తనము లన్నియూ 'శ్రీ వేంకటనాథ' ముద్రతోనే కలవు.

మరియు చినతిరుమలాచార్యులు తిరుపతి, కడపమండలములను వీడి మంగళగిరిస్వామికి సంకీర్తన వాక్పూజలు నిర్వహించుటకై గుంటూరుసీమకు వలసవెళ్లిన పిదప "శోభనగిరీశ" ముద్రతో మరికొన్ని పాటలు రచించి యుండవలెను! ప్రాచీనక్షేత్రమైన 'మంగళగిరి'నే తాళ్లపాకవారు 'శోభనగిరి'గా వ్యవహరించి యుండబోలును. ఇది చినతిరుమలాచార్యులు మంగళగిరి పానకాలరాయనికి సంకీర్తన వాక్పూజలు గావించినప్పటి ముద్రయని భావింతును. పైగా, నేటికాలమువారైన పుదుక్కోట భాగవతుల వక్కణనుబట్టికూడా ఈ విషయము నరయవచ్చును. వారి పూర్వులు గుంటూరుసీమనుండి వలస వచ్చినవారలేనట! గుంటూరుసీమనుండియే అటు తెలంగాణా, ఇటు పుదుక్కోటై ప్రాంతాలకు చిన్నన్న, చినతిరుమలాచార్యుల కాలమున, వారి సోదరుల మూలముననే వైష్ణవము వ్యాప్తి చెందినట్లున్నది.

తాళ్లపాకవారే దాక్షిణాత్య భజనపద్ధతికి మూలపురుషులన్న సుబ్బరామ దీక్షితులవారి పలుకుకూడా దీనికి తోడుగా ఉన్నది. (చూ. 1966 నాటి నా తాళ్లపాకవారి మీది థీసిస్‌లోనూ ఈ విషయమై కొంత చర్చించితిని).

5. (Ch) – చిన్నన్న – (1500–1558) – శ్రీకృష్ణ పదాలు – 22 – శ్రీ కృష్ణముద్ర (చూ. నా వ్యాసపరంపర 'రసమయి' మాసపత్రిక.)

6. TOTAL మొత్తము పునరుక్తులతో కలిపి 89 పాటలు.

ఇవి గాక నాటి తాళ్ళపాక కవికుటుంబ వాగ్గేయకారులలో తక్కినవారి సంకీర్తన పదరచనలను గూర్చి నాకు తెలియవచ్చినంతవరకు తెలుపుచున్నాను. వాని వివరణ మీతీరున గలదు.

7. (TT) – తాళ్ళపాక తిమ్మక్క – 'సుభద్రా పరిణయము' రచయిత్రి. అన్నమాచార్యుల సతీమణి.

8. (NSN)–నాచారమ్మ (NS సతీమణి. తాళ్ళపాక తిమ్మక్కగారి కోడలు) – 'నామ సంకీర్తనము' అను పాటను పాడినవారు. శ్రీమద్ వల్లభాచార్యుల సంప్రదాయమువారు తరతరాలుగా కాపీ చేసి దాచియుంచుకొన్న నాగరి లిపిలోని తెలుగుపాటల కాగితపు వ్రాతప్రతులను ముంబై వల్లభపీఠము వారు పరిశీలనార్థమై నాకు పంపి, ఇటీవలనే నా మూలమున వెల్లడి చేయించినారు. అది నా పాలిట చూపిన స్వామివారి లీల యని భావించితిని.

9. (TAn 2)–తాళ్ళపాక అన్నయ్య(TA పౌత్రుడు)–'చెల్లపిళ్లరాయ చరిత్రము' అను యక్షగానకర్త. పరిష్కర్త పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావుగారు. వీరే యీ గ్రంథకర్త తాళ్లపాక అన్నయ్యే అని తొలుత ప్రకటించినవారు.

10. అంతకు పూర్వమే 'తిరుమలగురు'డైన తాళ్లపాక పెదతిరుమలా చార్యులునూ 'నారదకొరవంజి' పేరున కన్నడాంధ్ర మిశ్రభాషా యక్షగాన మొకదానిని కూర్చెనని అనుమానింపదగు ఆధారశకల మొకటి నా పరిశీలనమున తంజావూరు తాళపత్రములలో కానవచ్చిన విషయమును FB(2019) లోనూ ప్రకటించియుంటిని! వాదిరాజయ్యవారి పేరునగల మిశ్రభాషా యక్షగాన మింకొకటి కలదు. అది ప్రసిద్ధము. ఈ ఆధారము లెల్ల అలనాటి ఆంధ్ర కర్నాటక వాగ్గేయకారుల సమైక్యకృషికి నిదర్శనములు!

**ఇట్లే తాళ్లపాక అన్నమాచార్యులు, పెద్ద తిరుమలాచార్యులు, పురందర దాసులు కలిసి ప్రయత్నపూర్వకంగా చిన్నారుల సంగీతశిక్షణకై, ఒక ఉద్యమ స్ఫూర్తితో కూడి, స్వరాలంకార గీతప్రబంధ ఠాయాలాప సూడ సంకీర్తనాది పలు ప్రక్రియల్లో కూర్చిన సస్వర వాగ్గేయరచనల ఆచూకీలూ మరికొన్ని ఇప్పుడిప్పుడే నా పరిశోధనలో శిథిల శకలాల రూపాన బహిర్గతము లగుచున్నవి. ఇంకనూ పరిశీలింపవలెను. పరిశోధన సాగిన కొలదీ అట్టివాని గుర్తింపు, ఆకరాల సంఖ్య పెరుగగల దన్న గంపెడాశతో ఉన్నాను. ఇప్పటికే మన అశ్రద్ధచేత ఎన్నో నశించి పోయినవి. శ్రద్ధతో వెదకిన మరి కొన్నింటినేని గుర్తించగలమని తలతును. ఆసక్తి గల యువకు లిందుకు పూనుకొందురుగాక!**

"శ్రీవేంకటేశ పదములు" అను గ్రంథము లోని లిస్టులు, టైపు, ప్రూఫుల విషయములో శ్రద్ధ వహించిన చి॥ శంకరరావుగారిని అభినందిస్తున్నాను. ముద్రణ భారము వహించిన శ్రీ మోదుగుల రవికృష్ణగారికిని (యం.టి.ఎస్. ఉపాధ్యాయుడు, గుంటూరు జిల్లా), ఆమోదమును తెల్పిన తంజావూరు సరస్వతీమహల్ అధికారులకును, తి.తి. దేవస్థానమువారికిని, పద్మభూషణులు శ్రీ వరప్రసాద్‌రెడ్డి గారికి నా ధన్యవాదము లర్పించుచూ, ఈ దిశగా గావించిన పూర్వులందరి కృషిని సముచితమైనరీతిని సంభావించుచున్నాను.

ఇట్లు

విబుధవిధేయుడు

**వేటూరి ఆనందమూర్తి**



total 88 Songs

11658

13

Compared













# సమర్పణం

**తా**ళ్లపాకకవుల సాహితీసంపద అపారమైనది. వేనవేల కీర్తనలతో శ్రీవేంకటేశ్వరస్వామివారిని కీర్తించిన కవికుటుంబం తాళ్లపాకవారిది. ఈ కుటుంబానికి కవికులగురువు శ్రీమాన్ అన్నమాచార్యులవారు. వీరి సాహిత్యమంతా తాళపత్రాలకు, తామ్రపత్రాలకు ఎక్కి చిరయశస్సునందుకొన్నది. కాలక్రమంలో అసూర్యంపశ్యగా ఉన్న ఈ సాహితీసంపదను లోకం వెలుగు చూడటానికి ప్రయత్నించిన పండితోత్తములెందరో!

అందు వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంకల్పం తామ్రపత్రాలలో, తాళపత్రాలలో, వ్రాతప్రతులలోని తాళ్లపాకకవుల సాహిత్యమంతా ప్రకటింప బడాలని! ఆ సంకల్పానికనుగుణంగానే 1940-50 దశకాలలో "తాళ్లపాక శేషాచార్యుల వ్రాతప్రతి"ని పరిశీలించడం, తంజావూరు భాండాగారం నుండి కొన్ని సంకీర్తలను తాళపత్రాలనుండి ఉద్ధరింపజేసి తి.తి.దే.కు తీసుకురావడం!

అనంతరకాలంలో ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారు ఈ ప్రయత్నాన్ని కొనసాగించారు!

ఇదిలా ఉండగా, తాళ్లపాక వంశస్థులైన శ్రీమాన్ తాళ్లపాక వేంకట శేషాచార్యులవారిచే 1941 సం.లో శ్రీవేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థకు దానం చేయబడిన 289 సంకీర్తనలు కల, "తాళ్లపాక శేషాచార్యుల వ్రాతప్రతి" శాంతా వసంత ట్రస్ట్ కృషితో, "తాళ్లపాక సంకీర్తనలు" పేరుతో తి.తి.దే. ప్రచురణగా 2022లో లోకం వెలుగు చూసింది! ఈ ప్రయత్నానికి కొనసాగింపుగా 2023లో మరల తంజావూరి సరస్వతీమహల్ గ్రంథాలయంనుండి 89 కొత్త సంకీర్తనలను లోకానికి అందిస్తోంది "శాంతా వసంత" ట్రస్ట్!

"శ్రీవేంకటేశ పదములు" శీర్షికతో గల ప్రస్తుత సంపుటానికి మూలం తంజావూరు పుస్తకభాండాగారంలో తాళపత్ర సంచయం. B.No. 11658 (డి465), అలాగే B.No. 11657 సమాంతర ప్రతి కూడాను! ఆ విధంగా B.No. 11657 ప్రతిలో ఇంకేవైనా కొత్త సంకీర్తనలు ఉన్నాయా? అన్న దృష్టితో పరిశీలించినపుడు, కొత్త సంకీర్తనలు లభించలేదు కాని, B.No. 11658లో "నన్నే పిలువవయ్య నాతో నీకెగ్గు లేదు" అనే సంకీర్తనలో (సంఖ్య 56) లుప్తమైన పల్లవి రెండవ పాదం B.No. 11657లో లభించింది. ఈ విధంగా ఆ సంకీర్తన పూర్తి స్వరూపం B.No. 11657 ద్వారా అందివచ్చింది. పరిశోధనల కనువుగా B.No. 11657లోని సంకీర్తనల విషయసూచికను కూడా ఈ సంపుటానికి అనుబంధంగా చేరుస్తున్నాము. "తాళ్లపాక సంకీర్తనలు" ప్రత్యేక సంపుటం వలెనే అకారాది క్రమంలో సంకీర్తనలను అందించటమే కాకుండా, రాగతాళాలతో కూడిన పట్టికలను అనుబంధంగా చేర్చాము.

89 సంకీర్తనలున్న తంజావూరు ప్రతిలో "తాళ్లపాక సంకీర్తనలు" (తాళ్లపాక శేషాచార్యులవారి వ్రాతప్రతి, తి.తి.దే. ముద్రణ 2022) పుస్తకంలో 35 సంకీర్తనలు, అటులనే రాగిరేకులు, అన్నమాచార్య చరిత్ర పీఠిక, తాళ్లపాక పదసాహిత్య సంపుటాల పీఠికలలోని 23 సంకీర్తనలు దర్శనమిస్తున్నాయి. మరల ఈ 23 సంకీర్తనలలోని 12 సంకీర్తనలు "తాళ్లపాక సంకీర్తనలు"లో సైతం కానవస్తున్నాయి. రాగిరేకుల నుండి ప్రామాణికంగా లభిస్తున్న సంకీర్తనలలో అన్నమయ్యవి (ఈ సంపుటంలో సంఖ్యలు: 3, 8, 11, 37, 40, 88), పెదతిరుమలయ్యవి 6 (ఈ సంపుటంలో సంఖ్యలు 2, 14, 38, 48, 73, 80), చినతిరుమలయ్యది 1 (ఈ సంపుటంలో సంఖ్య 58).

పైన తెలిపిన కూడికలు, తీసివేతల ననుసరించి "శ్రీవేంకటేశ పదములు" గ్రంథం ద్వారా తాళ్లపాకవారి 43 సంకీర్తనలు కొత్తగా లోకానికి అందుతున్నాయి. "శ్రీవేంకటేశ పదములు" ప్రతిలోని మొత్తం 89 సంకీర్తనముల కర్తృత్వమును ముద్రాపదములనుబట్టి ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారు విపులంగా తమ పీఠికలో ఉదహరించారు.

1955 మరియు 1956 సంవత్సరాలలో శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు తాళ్లపాక పదసాహిత్యం 4 మరియు 5 సంపుటాలకు పీఠికలు వెలయిస్తూ, రాగిరేకులలోని సంకీర్తనలకు పాఠనిర్ణయం కొరకు తాళ్లపాక శేషాచార్యుల వ్రాతప్రతిని, తంజావూరు ప్రతిని పరిశీలించినట్లు తెలిపారు. రాగిరేకులలోని సంకీర్తనల పరిష్కరణ పూర్తయిన తరువాత శేషాచార్యుల వ్రాతప్రతితోపాటు తంజావూరు తాళపత్రప్రతి కూడా అచ్చులోకి రావడం పూర్వ పరిష్కర్తలైన వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకష్ణశర్మగార్ల కృషికి కొనసాగింపై తాళ్లపాక సాహిత్య ప్రకటనకు నిండుదనాన్ని చేకూర్చినట్లయినది.

1935లో తి.తి.దే వారిచే ఆరంభమైన అన్నమాచార్యులవారి సంకీర్తనల ప్రకటన కార్యక్రమం ఈ విధంగా 2023 వరకూ విస్తరిల్లి రాగిరేకులతో పాటు తాళపత్రాలలోని, వ్రాతప్రతులలోని మరికొంత సాహిత్యం కూడా ప్రకటింపబడటం, లోకం వెలుగు చూడటం శ్రీవేంకటేశ్వరస్వామివారి దయకు సంకేతం. ఇంకనూ సంకీర్తనల గురించి శోధించవలసినదెంతో యున్నది. వివిధ ప్రాంతాలలో, తాళపత్రాలలో, నాగరి వంటి భాషలలో సైతం తాళ్లపాకవారి పదాలున్నాయి. వీటిని వెదకిపట్టి వెలుగు చూపవలసిన అవసరమున్నది! అందులకై అన్నమయ్య భాషలోనే "వేవేలకు నా విన్నప మిదియే" (3వ సం., 420 సంకీ.) అన్నట్లుగా శ్రీవేంకటగిరి శ్రీరమణునకు వేవేల విన్నపము.

93 సంవత్సరాల వయస్సులో అకుంఠిత దీక్షతో "వేంకటేశ పదములు" పరిష్కరణను గావించిన మహనీయులు ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారు! ఈ సందర్భంలో ఒకటి రెండుమార్లు బెంగుళూరు వెళ్ళి వారి పర్యవేక్షణలో జరిగిన పరిష్కరణలో పాల్గొనటం ఆనందదాయకమే కాదు, వారి నుండి అందుకున్న స్ఫూర్తి నన్ను నిరంతరం అన్నమయ్య సాహిత్య ప్రయాణంలో ముందుకు నడిపిస్తుంది! అందుకు వారికి సర్వదా కృతజ్ఞుడను.

అజ్ఞాతంగా ఉన్న అన్నమయ్య కీర్తనలను తెలుగుజాతికి అందించటాన్ని తమ కర్తవ్యంగా భావించి, ఎన్నో ప్రయాసలకోర్చి, సంయమనంతో తి.తి.దే.తో చర్చలు జరిపి "తాళ్లపాక సంకీర్తనలు", "వేంకటేశపదములు-నానావిధ పదములు"

ను "శాంతా వసంత ట్రస్ట్" ద్వారా శాశ్వతకైంకర్యంగా లోకానికి సమర్పించిన మహనీయులు పద్మభూషణులు, 'ధర్మానుష్ఠాన వరిష్ఠ' డా॥ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి గారు. వారికి నా పాదాభివందనములు! కృతజ్ఞతలు!!

"తాళ్లపాక సంకీర్తనలు"వలెనే ఈ పుస్తకాన్నీ సర్వాంగసుందరంగా తీర్చిన సాహితీమిత్రులు మోదుగుల రవికృష్ణగారికిని (యం.టి.ఎస్. ఉపాధ్యాయుడు, లేమల్లెపాడు) నా నమస్సులు.

"శ్రీవేంకటేశ పదములు" పుస్తకప్రచురణను తిరుమల తిరుపతి దేవస్థానముల పక్షాన ఆమోదించి, శ్రీవారి భక్తులకు అక్షరప్రసాదంగా అందిస్తున్న శ్రీకార్యనిర్వహణాధికారులు శ్రీమాన్ ఆళ్ళ వేంకట ధర్మారెడ్డి, I.D.E.S., గారికి కృతజ్ఞతలు.

ఈ బృహత్తర యజ్ఞానికి ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారి పరిశోధన, పరిష్కరణ, డా॥ వరప్రసాద్‌రెడ్డిగారి వదాన్యతలు సంభారాలు! ఇక ఈ యజ్ఞస్వీకర్త ఆ శ్రీవేంకటేశ్వరుడే!! సమర్పణం ఆ స్వామివారికే! ఇక ఈ సంకీర్తన ప్రసాదం అందరిదీ!! అందుకోండి!!

"వీడని మాయంతరాత్మ విష్ణుఁడు మా-
జాడ జన్మమతనికే సమర్పణము"

– అన్నమయ్య

శ్రీవేంకటేశ్వర చరణశరణాగతుడు
అన్నమయ్య పదదాసుడు
**గంధం బసవ శంకరరావు**

# పదక్రమము


| | | |
|---|---|---|
| 1. | అంట కౌగిలించి | 45 |
| 2. | అంతె పో మంచివాడ | 47 |
| 3. | అందుకే మెచ్చవద్దా | 48 |
| 4. | అడపముసఖిచేత విడెము | 49 |
| 5. | అన్ని పనులు వెనక నైతే | 50 |
| 6. | అన్నియు సేయగా నేమి | 51 |
| 7. | అయ్యో నా వెతకుగా | 52 |
| 8. | అయ్యో వీడు నన్ను | 53 |
| 9. | అయ్యో వేంకటరమణ | 54 |
| 10. | అవునయ్యా లెస్స తగవాయ | 55 |
| 11. | ఆనలు బెట్టేవు సారె అప్పటి | 56 |
| 12. | ఇంకా కొంతసేపు నిదుర | 57 |
| 13. | ఇంతగా జేసితి న న్నింతలో | 58 |
| 14. | ఇంత నేర కుండినదె | 59 |
| 15. | ఇంత వొత్తుగోలుతనము | 60 |
| 16. | ఇందు కుపాయము | 61 |
| 17. | ఇద్దరికి తగునయ్య | 62 |
| 18. | ఇన్నియు కొత్తలు తోచె | 63 |
| 19. | ఈడనె చుట్టరికము లేలా | 64 |
| 20. | ఈయవే నాకభయంబు | 65 |
| 21. | ఉండవద్దా యిటువంటి | 66 |
| 22. | ఉరవు జీరేడదంటే | 67 |
| 23. | ఎంచి చూచితే | 68 |
| 24. | ఎంత దొరవైనా నీవు | 69 |
| 25 | ఎంత నన్ను వేడుకొనే విదే మయ్య | 70 |
| 26. | ఎంత బిత్తరి చెలువ | 71 |
| 27. | ఎంత మేలో కాని నీపై | 72 |
| 28. | ఎంత రాతి మనసుదో | 73 |

| | | |
|---|---|---|
| 29. | ఎంతసేసినా సేయనీ | 74 |
| 30. | ఎందరు గలరో నీకు | 75 |
| 31. | ఎటువంటి మోహమో | 76 |
| 32. | ఎటువంటి రాజకమ్మే | 77 |
| 33. | ఎట్టు గలిగె నీ మోహ | 78 |
| 34. | ఎన్నిదినంబులు కాచుక | 79 |
| 35. | ఎరగడనగా వచ్చునా | 80 |
| 36. | ఎరుక సేసుకొనగ నేలమ్మ | 81 |
| 37. | ఏటిపొందు లేటిగుణము | 82 |
| 38. | ఏమిసేతు ఆతనికె | 83 |
| 39. | ఏమిసేతునే వాని నేమని | 84 |
| 40. | ఏమి సేయుదునమ్మ | 85 |
| 41. | ఒత్తి మేము జెప్పబోతే | 86 |
| 42. | కంకణ మిదిగో చూడ | 87 |
| 43. | కటకటా నీవల్ల కాలమెల్ల | 88 |
| 44. | కొండవలె నిను జూచు | 89 |
| 45. | గారవించవయ్య యింతిని | 90 |
| 46. | గోరుగోరంతగాక కొన | 91 |
| 47. | చెప్పరాదుగదే మన | 92 |
| 48. | చెల్లబో నీగుండె రాత | 93 |
| 49. | తమక మందమో చెలియ | 94 |
| 50. | తలఁచిన హృదయము | 95 |
| 51. | తలఁచిపాసివుండరాదు | 96 |
| 52. | తిరుమలయ్య వీడు మంచిదేవుడంట | 98 |
| 53. | దిష్టిదాకీ మాయయ్యకు తెర వేయరే | 99 |
| 54. | దేవరవంటివా దని తెలియనైతి | 100 |
| 55. | దేవుడవైన నిన్ను తిట్టితి నంట | 101 |
| 56. | నన్నే పిలువవయ్య నాతో నీకెగ్గులేదూ | 103 |
| 57. | నామనసువంటిదే నీమనసైతే | 104 |
| 58. | నిండు దొరవౌదువు నీ గుణము | 105 |
| 59. | నిన్నరాతిరి సుద్ది నిన్న దుగవలెనా | 106 |

60. నిన్న వెతకి పోయె ని న్నొకతె 107
61. నీకు నోరా మరి నీవు చేసినపనికి 108
62. నీకె తగునయ్య మా నెలత 109
63. నీకే చెల్లు నాపెకే నిక్కముగా జెల్లు 110
64. నీ పాపము నీవేమి సేతువు 111
65. నీవు గాcగా నేను గాcగా 112
66. (నెలత వుప)రతిసేయు 115
67. నేను మంచిదాన గాగ 116
68. నేయమా నను నేచను 117
69. పతిమాత్రమా నా పాలి 121
70. పట్టకు పట్టకురా ఓరి రంగా 122
71. పట్టరా దీవలపు పతులకును 123
72. పుట్టుభోగి వీడలపుల 124
73. పెనగకురే మీరు యిక 125
74. పొడగంటిమయ్య మిమ్ము 126
75. మంచిదాన(వౌ)దు వూరకే 127
76. మదము దొలికెడి యట్టి 128
77. మాటల మరపున మనసు 130
78. మేలుగావలెనే వో మెలతా 131
79. మేలురా నీకు మేలెంచి 132
80. మేలే యిన్నియూ నా మీద 133
81. లాలనుచు నూచేరు 134
82. వనితకు నీమీది 136
83. వరుసవంతుకు వచ్చీనీ 137
84. వలపె గండమాయ నీ వనితకు 138
85. వేళ కొదిగిననాడె విందు 139
86. సతము గావని నిన్ను 140
87. సరివలపైతే చవి యగును 141
88. సిగ్గుతోడ కొంకితే చిక్కీనా 142
89. సిగ్గులు బడితే సింగారము 143

॥ శుభమస్తు ॥

॥ శ్రీమతే రామానుజాయ నమః ॥

తాళ్లపాక కవులు తిరువేంగళనాథుని మీఁదను అంకితముగాను
విన్నపము చేసిన అధ్యాత్మ శృంగార సంకీర్తనలు.

తాళ్లపాక కవులైన అన్నమాచార్యుల, పెదతిరుమలాచార్యుల,
చినతిరుమలాచార్యులవారి సంకీర్తనల ప్రారంభ రేకులలో అవతారికలను
స్మరిస్తూ, తంజావూరు సరస్వతీమహలు గ్రంథాలయంలోని తాళపత్రాలలో
లభిస్తున్న ఈ సంకీర్తనల సంపుటం జగదేకారాధ్యుడైన
శ్రీవేంకటేశ్వరస్వామివారి చరణారవిందములకు సభక్తిక సమర్పణ.



తాళ్లపాక అన్నమాచార్యులవారు (క్రీ.శ. 1408 – 1503)



తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనల తాళ్లరేకు



తాళ్లపాక పెదతిరుమలాచార్యుల సంకీర్తనల తొలిరేకు



తాళ్ళపాక చినతిరుమలాచార్యుల సంకీర్తనల తొలిరేకు

## 1. అంట కౌగిలించి మానేవదేమో వోయి!

రాగం: గౌడిపంతు
తాళం: జంపె

అంట కౌగిలించి మానే - వదేమో వోయి! ని

న్నంట సుఖపరవశం - బౌనె వో తరుణి! ॥పల్లవి॥

కావలసి నా చను - గవల నే నొత్తితే
ఆవలి మోమై చూచే - వదేమో వోయి!
నా వక్షమున నవి - నాటి వెడలెనో యనుచు
యీవలి మోమయితినే - యింతిరో యిపుడు ॥అంట॥

అదన నేనె నీ - వని మాటలాడితే
అదలించి కోపగించే - వదేమో వోయి!
మదమునను నిను బెట్టు - మాటలాడితే
అదన తేనియ లొలుకు - ననికదే తరుణి! ॥అంట॥

మదనరతుల నన్ను - మన్నించి **శ్రీకృష్ణ!**
అధరమాని వోకిలించే - వదేమో వోయి!
మధుర మింత మెండైన - మరి గ్రోలలేక నీ
యధర మింత చవిగా - దని కాదె తరుణి ॥అంట॥

ఇది నాయికా నాయకుల సంవాద పదము, తొలి చరణము వంటిదే పద్యమొకటి కలదు. (వే.ఆ.)



“అంటు కాగిలించి మానేవదేమో వోయి...” సంకీర్తన ఉన్న తాళపత్రాలు.

## 2. అంతె పో మంచివాడ వౌదువయ్యా

రాగం: కాంబోది
తాళం: త్రిపుట

అంతె పో మంచివాడ - వౌదువయ్యా
యింతని పంచభూతా - లెరుఁగవా అయ్యా ॥పల్లవి॥

చిత్తజుకేళి నిన్ను - చెయిబట్టి తీసిన తప్పు
కత్తిగోరు దాకె నంటా - గడించ వయ్యా
బత్తితో పానుపుమీద - పవళింపించిన తప్పు
అత్తి నే దొబ్బితి నంటా - నాడుకో వయ్యా ॥అంతె॥

అంది పువ్వులు ముడిచి - అంగము లంటిన తప్పు
ముందల బట్టితి నంటా - మొరయ వయ్యా
విందుగా పొత్తునకునై - వేడుక రమ్మన్న తప్పు
చెంది నిన్నెంగిలి చే - సే ననుకో వయ్యా ॥అంతె॥

బిగ్గె కౌగిలించుకొని - పెనగిన యా తప్పు
దిగ్గన నే గబ్బి నంటా - దిట్ట వయ్యా
సిగ్గుదేర గూడితివి - **శ్రీవేంకటేశ్వర** నన్ను
ఎగ్గో లగ్గో యిందుకు - నేమైన సేయ వయ్యా ॥అంతె॥

ఈ సంకీర్తన సంపుటం 17లో 16వ సంకీర్తన.

రాగిరేకు (సంఖ్య 03)లో ఈ సంకీర్తన రాగం ఆహిరి. (గంధం)

# 3. అందుకే మెచ్చవద్దా అతివె నీవు

రాగం: మధ్యమావతి
తాళం: అట

అందుకే మెచ్చవద్దా - అతివె నీవు
పొందు మరగినవాని - పోర మరి తగవా? ॥పల్లవి॥

పిలిచి నప్పుడె వచ్చె - పెనగితే లోనాయ
చల మేల సేసేవే - సరసునితో
వెలినెంత సేసినాను - వేళ దప్పనియ్యడు
తలపులో నున్నవాని - తప్పు లెంచ తగవా? ॥అందుకే॥

నవ్వినప్పుడె నవ్వె - ననువున మెచ్చుసేసె
రవ్వ లేల సేసేవే - రమణునితో
యెవ్వతె పెండ్లాడినా - నిరవుకో నగరే
వువ్విళ్లూరించే వాని - నొద్దన తగవా? ॥అందుకే॥

కూడినప్పుడె కూడె - కూరిమికి సంతోషించె
వీడ నేలాడేవే **శ్రీ - వేంకటేశ్వరు**ని
వీడె మెవ్వ తిచ్చినా - విడువడు నీ కౌగిలి
జోడై కూడినవాని - శోధించ దగవా? ॥అందుకే॥

ఈ సంకీర్తన సంపుటం 23లో 342 వ సంకీర్తన.

రాగిరేకు (సంఖ్య 1357)లో ఈ సంకీర్తన రాగం హిజ్జిజి. (గంధం)

## 4. అడపముసఖిచేత విడెము

రాగం: కాంబోది
తాళం: ఆది

అడపముసఖిచేత విడెము – అంపిన వినవు
వడిగ నమ్మక వాడ – వనిత కిచ్చినందుకు
జడను కొట్టక మాన, నే పోయి – జడను కొట్టక మాన ॥పల్లవి॥

ఊరకే నే నున్న – గేరిలొ రాగా జూచి
చేరబిలిచి వాని – కేరి నవ్వినందుకు
గోర జీరక మాన, నే వాని – గోర జీరక మాన ॥ఊరకే॥

ముందు **చిత్తరమణ కృష్ణ** – యెందు బో నని పల్కి
అందగత్తెను గూడె – నందుకే వాని
(వందు చెందక) వాని – వంతు (లెంచకమాన,
వాసి వంతు లెంచక) మాన ॥ఊరకే॥

'పదము' అనునది 'సంకీర్తన'కు గల పర్యాయనామమే అని "సంకీర్తన లక్షణము"ను బట్టి తెలియుచున్నది. ఈ సంకీర్తనలోని 'జడను కొట్టక మాన' అను వాక్యమును బట్టి దీనిని మొదట నేను 'శిఖా పద' మనుకొంటిని గానీ, తక్కిన మూడు చరణములలోనూ గల తుల్యవాక్య సంవిధానమును బట్టి యిది సంకీర్తనముగాక త్రిపాదయుక్తమగు దరువు కాదగునని భావించితిని. (వే.ఆ.)

## 5. అన్నిపనులు వెనక నైతే అవుగాని

రాగం: శంకరాభరణం
తాళం: అట

అన్ని పనులు వెనక – నైతే అవుగాని
అన్నుదీర జలకము – లాడవయ్య చాలును ॥పల్లవి॥

నీ వక్కడ వేగినంత – నిద్దురగాచితివా
వావిరి నీ ముఖమెల్ల – వాడియున్నది
ఆవలింత లేటికయ్యా నీ – యలసట తీరుదాక
వోవరి లోపల నిద్దుర – బోవయ్య చాలును ॥అన్ని॥

వేసరక నీ వెవ్వరి – వీథుల కేగితివా
ఆసల నీ దేహమెల్లా – అలసియున్నది
వేసట లేమిటికయ్యా, నీ – వేసట దీరుదాక
లేచి పాన్పుపై పవ్వ – ళించవయ్యా, చాలును ॥అన్ని॥

యిక్కువ దెలిసి నీ – వెవ్వతెను గలసితివా
దక్కి **శోభనగిరీశ** – దగగొంటివి
అక్కడి సొలపుదీర నా – యధరమిచ్చే గాని
వొక్కటై రతులంగూడి – వుండవయ్య చాలును ॥అన్ని॥

'ఆవలింత', 'అధరమిచ్చే' సంకేతములను బట్టి ఇది మంగళగిరి పానకాల రాయుని మీద చినతిరుమలయ్య పదము కాదగును. శోభనగిరీశ, మంగళగిరీశ అనునవి వేంకటనాథునకు పర్యాయము కాబోలును! (వే.ఆ.)

## 6. అన్నియు సేయగా నేమి అక్కర వేరొకచోట

రాగం: కాంబోది
తాళం: జంపె

అన్నియు సేయగా నేమి - అక్కర వేరొకచోట
వెన్నెలలేని చందురు(డు నీ) - విభుడు నిచ్చలును ॥పల్లవి॥

తేనెమో వానడా - తీపున సొక్కదుగాక
పానుపుపై నుండడా - పరాకే యవుగాక
మేను కౌగిలింపడా - మిక్కిలి బిగియదుగాక
పూని కళలంటడా నే - ర్పులు జూపదుగాక

పిలువడా యేమైన - ప్రియము దోచదుగాక
పలుకడా చెలిమి చొ - ప్పడదుగాక
పొలయఁడా (యెచ్చు) చూ - పులయాస లేదుగాక
కలయడా మొదటి తమ - కము లేదుగాక

సరసమాడడా యే(మి) - సమ్మతి చాలదుగాక
కరగడా అతడేమో - కరకరించుగాక
యిరవొంద నేలడా - యింపు తెలుపడుగాక
మరచునా **కృష్ణుడు** నను - మాయలు సేయుగాక

## 7. అయ్యో నా వెతకుగా నిన్నలయింతుగా

రాగం: సౌరాష్ట్ర
తాళం: అట

అయ్యో నా వెతకుగా ని - న్నలయింతుగా
గయ్యాళింతుగా నీతో - గసరుదుగా ॥పల్లవి॥

దూరుదుగా నిన్ను చాల - తూలనాడుదుగా
పేరుకుచ్చి తిట్టుదుగా - పేర్మి పోనాడుదుగా
కూరిమి కొసరుదుగా - కోపగింతుగా నీతో
వూరకే యలుగుదుగా - వుప్పతింతుగా ॥అయ్యో॥

నెరసు లరయుదుగా - నేరము లెంతుగా
కరకరింతుగా నిన్ను - గాసి సేతుగా
నిరసింతుగా వట్టి - నిందలే కట్టుదుగా
గొరబుసేతుగా నిన్ను - గుప్పింతుగా ॥అయ్యో॥

చనవే నెరపుదుగా - సారె చెనకుదుగా
మనసరసి చూతుగా - మారుత్తర మిత్తుగా
పెనగి **యలమేల్మంగ శ్రీ - వేంకటేశ** నిను
యెనసి పాయనీక - నేమైన సేతుగా ॥అయ్యో॥

## 8. అయ్యో వీడు నన్ను ఆసల నంకించీనె

రాగం: ఆహరి
తాళం: లుప్తం

అయ్యో వీడు నన్ను - ఆసల నంకించీనె, వీని
కొయ్యతనా లణంచక నా - కోప మేల తీరునే ॥పల్లవి॥

గుట్టున వా డిందు రాగ - గొబ్బున నే ముంగురులు
బట్టుకొని పరపుపై - బడ తిగిచీనె
గట్టిగుబ్బలమీది - కస్తూరి చెమటల నే
నట్టునిట్టు సేయక నా - యలపేల తీరునే ॥అయ్యో॥

గక్కన వాడిందు రాగా - గద్దె మెట్టే తమకాన
చెక్కుదోయి నా కొన - చేతనె నొక్కీనె
పుక్కిటి తమ్ముల మిడి - పొదిగొన్న కౌగిటనె
నొక్కినా గానీ నా - నొగు లేల తీరునే ॥అయ్యో॥

కూరిమి వా డిందు రాగా - కొంకక నా వాడిగోళ్ల
జీరలుగా నొడలెల్ల - జిమ్ముచు జేరి
ధీరత **వెంకటగిరి - దేవుడైన**వానికి, నా
నేరుపెల్ల జూపక నా - నెగు లేల తీరునే ॥అయ్యో॥

ఈ సంకీర్తన సంపుటం 5లో 147వ సంకీర్తన.

రాగిరేకు (సంఖ్య 26)లో ఈ సంకీర్తన రాగం ఆహిరి. (గంధం)

## 9. అయ్యో వేంకటరమణ ఆడుకొందురా చెలిని

రాగం: సౌరాష్ట్ర
తాళం: జంపె

అయ్యో వేంకటరమణ - ఆడుకొందురా చెలిని
గయ్యాళి యని సారె - కాకుసేతు రటరా ॥పల్లవి॥

సిగ్గుబడక చెప్పేవు - చెలి నిన్ను దిట్టె నని
దిగ్గన వలపుల తిట్టు - దీవెన గాదా
ఎగ్గు లెన్నవచ్చేవు - యింతి జడను గొట్టె నని
అగ్గలంపు మోహమున - కదె గురుతు గాదా ॥అయ్యో॥

పలుమారు దూరేవు - పాదమున దన్నె నని
పొలతి గూడుట కదె - పొత్తు గాదా
కొల దెరుగ కాడేవు - కొనగోర జీరె నని
వలపు నిలుపుట కదె - వారకము గాదా ॥అయ్యో॥

పట్టి పట్టి పెనగేవు - పంటికొద్ది నొక్కె నని
వెట్టదీర మోవితేనె - విందు గాదా
యిట్టె **యలమేల్మంగ** - యెద నెక్కె ననేవు
యెట్లైన **వేంకటరమణ** - యేలుటకె కాదా ॥అయ్యో॥

## 10. అవునయ్యా లెస్స తగవాయ మరేమి

రాగం: కాంబోది
తాళం: అట

అవునయ్యా లెస్స తగ - వాయ మరేమి
తవిలి తప్పొకరిది - దండన వొకరిదా ॥పల్లవి॥

దిద్ది నీ చెక్కిట గోరు - తీర్చినవా రుండగా
అద్దము చూచుకొ - మ్మంటే అదే నేరమా
వొద్దికె నీ మోవికెంపు - లుంచినవా రుండగా
అద్ది కప్పురము వెట్టుటె - అదె నేరమా ॥అవునయ్యా॥

నెరయ నీ మేన చెమట - నించినవా రుండగా
అరసి సురటి విసరితే - అదే నేరమా
సిరిగల నీ కొప్పు - చిమ్మినవా రుండగా
అరుదుగా ముడుచుటే - అదె నేరమా ॥అవునయ్యా॥

ఎలమితో ని న్నల - యించినవా రుండగా
అలసి వచ్చితి వంటే - అదే నేరమా
**అలమేలుమంగ వేంక - టాధీశ** కూడితివి
అలుగకు మిక నంటే - అదె నేరమా ॥అవునయ్యా॥

## 11. ఆనలు బెట్టేవు సారె అప్పటి నా నోరణచి

రాగం: భైరవి
తాళం: ధ్రువ

ఆనలు వెట్టేవు సారె – అప్పటి నా నోరణచి
ఆనలు నీకె తోడగురా – అది యింకా మానవురా ॥పల్లవి॥

పచ్చడానను జవ్వాది – పరిమెళ మేడదిర
పచ్చిసేతలు చెక్కుల – పై నేడవిరా
గచ్చుమోవిపై నున్న – కసిగాటు లేడవిరా
యిచ్చుకుండ కనుగెంపు – లివి యాడవిరా ॥ఆనలు॥

ముద్దుగారే నీ చక్కని – మోముకళ లేడవిరా
కొద్దిగా నొక్కిన సంది – గోళ్లేడవిరా
గద్దరీడా యీ చిట్లిన – గందము నీ కేడదిరా
దిద్దెను కస్తూరిబొట్టు – దిమ్మరి యెవ్వతెరా ॥ఆనలు॥

భీతితో నీ వాఁడేటి త – బ్బిబ్బుమాట లేడవిరా
రాతి రెందువోతివో వె – రవక చెప్పరా
ఈతరి **శ్రీవేంకటేశ** – యిట్టె నన్ను గూడితివి
యీ తీరు సారె వలపించ – నెంత కలికివిరా ॥ఆనలు॥

ఈ సంకీర్తన సంపుటం 5లో 222వ సంకీర్తన
రాగిరేకు (సంఖ్య 68)లో ఈ సంకీర్తన రాగం భైరవి. (గంధం)

## 12. ఇంకా కొంతసేపు నిదురబోకనె

రాగం: కేదారగౌళ
తాళం: రూపక

ఇంకా కొంతసేపు నిదురబోకనె–యెట్టు మేలుకొంటినె
పంకజాక్షి మా వరదుఁడు న న్నెడ–బాయనటువలె కలలోననుండెనె
॥పల్లవి॥

ఓయక్క నీ వతనిసుద్దులు చెప్పంగ–నూకొంటినే కనుగూర్కితినె
నాయకు డెప్పటివలె సరసము–నాతో నాడినట్లుండెనె
ఆయెడ నతని యూడిగ–మంతయు సేయుచున్నట్లనె వుండెనె
ఆయుపాయాన అతని దక్కగొన్న–యట్ల భామరో! ॥ఇంకా॥

వూరికి నే బోయివత్తు ననగా–వొప్పకుండినట్లానే యుండెనె
నోరు వూరించు అతని కెమ్మోవి–గ్రోలనె చేరినట్లుండెనె
గారాబమున ముద్దుగుమ్మవే యని యతడు–
గారవించినట్లుండెనె, నా సిం
గారమతని వొయ్యారము అద్దములో–
కనుగొన్నట్లానె కలలోన నుండెనె ॥ఇంకా॥

తరువున తీగె చందాన నేనతని–తనువునఁ బెనగినట్లుండెనె, అ
త్తరి **పెరుందేవివరదుఁడు** న న్నెద–దాల్చినట్లె యుండెనె
యిరువురము ముడిచిన విరులు రాల–మరు దేసినట్లుండెనె, ఇ
త్తెరఁగున రతులలో అరమరలులేక–
స్థిరమైనట్లానె నా కలలోన నుండెనె ॥ఇంకా॥

కంచి వరదుని దర్శించిన పాటలు కొన్ని తాళ్లపాకవారివీ కలవు (వే.ఆ.)

## 13. ఇంతగా జేసితి న న్నింతలోనవె వోరి

రాగం: కాంబోది
తాళం: అట

ఇంతగా జేసితి న - న్నింతలోననె వోరి
సంతవలపు బేరాల - జట్టికాఁడ రారా ॥పల్లవి॥

గంపంత తురుముతోడ - గబ్బిచూపుగన్నుల
గుంపెనగుబ్బలది మే - కులు సేయగా
అంపలేకమాట - లాడే వాపెతోడనె వోరి
జంపువలపు బేరాల - జట్టికాడ రారా ॥ఇంతగా॥

గుద్దలింపు గులుకుల - కొనవంపు జూపుల
అద్దపుచెక్కులది ని - న్నదలించగా
గద్దరికలికితోడ - కడు బెరయించేవా, వోరి
చద్దివలపు బేరాల - జట్టికాడ రారా ॥ఇంతగా॥

మెల్లనె మురిపెము ల - మ్మెడి లేతమాటల
పల్లవపాణి చిత్తము - కొల్లగొట్టితివి
వెల్లిగా నన్నేలు **తిరు - వేంకటేశుడా** వోరి
చల్లువలపు బేరాల - జట్టికాడ రారా ॥ఇంతగా॥

ఈ సంకీర్తన సంపుటం 5లో 145వ సంకీర్తన.

రాగిరేకు (సంఖ్య 26)లో ఈ సంకీర్తన రాగం కాంబోది. (గంధం)

## 14. ఇంత నేర కుండినదె యింతి

రాగం: తోడి
తాళం: అట

ఇంత నేర కుండినదె - యింతి
వింత చెలులకూటమి - విడిపించినదె యింతి ॥పల్లవి॥

తనిసిన మగవాని - తమి రేచినదె యింతి
కొనగోటిసోకు లియ్య - కొనజేసినదె యింతి
కనుమూసిన నిదుర - కలలో గూడినదె యింతి
తన నేర్పు పిమ్మట - తలపించినదె యింతి ॥ఇంత॥

కూడి తెల్లవారుటకు - గుండె బెదరించినదె యింతి
ఆడసేయరాని విన - యాలు సేయించినదె యింతి
వాడు మోము తా గంటె - వడి కళ రేచినదె యింతి
జోడుబాసిన కన్నీరు - జొబ్బిల్లజేసినదె యింతి ॥ఇంత॥

కన్నెపాయము తనకె - జన్నెబట్టించినదె యింతి
యిన్నిటా నెక్కువ నెదురజూ - పించినదె యింతి
యిన్నిటా **శ్రీవేంకటేశు** - డెనసి కూడినదె యింతి
యిన్నిటా **నలమేల్మంగ** - యెక్కువయినదె యింతి ॥ఇంత॥

ఈ సంకీర్తన సంపుటం 17లో 42వ సంకీర్తన.

రాగిరేకు (సంఖ్య 08)లో ఈ సంకీర్తన రాగం శ్రీరాగం. (గంధం)

## 15. ఇంత వొత్తుగోలుతనము నీ కేల నిన్నంతటా

రాగం: పంతురావళి
తాళం: ఆది

ఇంత వొత్తుగోలుతనము నీ – కేల నిన్నంతటా
నంతటా చూచి యా – సంతోసమె చాలదా ॥పల్లవి॥

మరచిపోయిన దట్టె – మరవనియ్యరాదా
అరగొరత పొందుల – అలయించక
తెరువులేక వస్తివో – తిరిగిచూడ విన్నాళ్లు
తరితీపులేని మొగ – దాకిరిపొందు చవియగునా ॥ఇంత॥

పోయిన సుద్ది అట్టె – పోనీరాదా
తోయజానన సారె వం – తుకు వచ్చేవు
ఆయనాయ మరచి త – ప్పయిన రాకుంటె నేమి యీ
చాయల రాకకంటె అ – చ్చట నుండుటే మేలు ॥ఇంత॥

కలసితివి యికనైనా – కౌగిలియ్యరాదా
పులకలు నా మేన – పొడమగను
అలయించితివి **శ్రీకృష్ణ!** – అట్టి నిన్నిందరిలో
వెలివెట్టనియ్య నిట్టె – విచ్చేసి వుండకుండినా ॥ఇంత॥

## 16. ఇందు కుపాయము నా కెటువలెనూ

రాగం: కాంబోది
తాళం: ఆది

ఇందు కుపాయము – నా కెటువలెనూ
ఇందుముఖి ముందు నా – కేమియు దోచదే ॥పల్లవి॥

కొనవాడి చూపులను – మనసు గాడించు విభుని
కనుగొనా నియ్యదు – కమ్మి కన్నీరు
మొనగోటి చెనకులకు – ముదమందు ప్రియుని
మునుకొని ప్రతిసేయ – మొనయ వంగములు ॥ఇందు॥

ఎలమితో ప్రాణేశుడు – (హెచ్చుమాట)లాడ
కలయ నాడేనంటె – గద్గద మెచ్చీనె
(చెలగి) కౌగిట బిగ్గె – చిక్కి సందు లేకుండ
అలమెనంటే పులక – లాగీని నన్ను యిందుకు ॥ఇందు॥

పతికంటె ముందు నే – పైకొనీ నంటేను
అతివరో సిగ్గు న – న్నడ్డగించీని
చతురుడు **శ్రీకృష్ణుడు** – సమరతిగూడ నుప
రతిని మెప్పించేనంటె ప – రవశమె హెచ్చీని ॥ఇందు॥

## 17. ఇద్దరికి తగునయ్య యిటువంటి పొందులు

రాగం: గుమ్మకాంబోది
తాళం: ఆది

ఇద్దరికి తగునయ్య - యిటువంటి పొందులు
వొద్దిక చూచిన సతులు - వుబ్బుచు నలిగిరి ॥పల్లవి॥

కాంత నీ భుజముమీద - గడ్డము మోవగాను
చెంతనే చెక్కుతో చెక్కు - జేర్చుకొని
వింతగ కుచములు - వీపున నానించుకొని
యెంత నిన్ను కరగించె - నెటువంటి వేడుకో ॥ఇద్దరికి॥

కరముల నిన్ను గుచ్చి - కౌగిలించి పట్టుకొని
సొరిది నీ మయి గోరుల - సోకించుకొని
తొరల నీ తొడలపై - తొడలు వేసుకొని
కరగించె నిన్నెంత యే - కలికియోకాని ॥ఇద్దరికి॥

వీనుల రహస్యములు - విన్నపములు సేసుకొని
ఆనించి నీ మోవితేనె - లట్టే గైకొని
నానా రతులగూడి - నవ్వించె **శ్రీవేంకటేశు**
ఈ నాతి నేర్పులు - యిక నెన్నిగలవో ॥ఇద్దరికి॥

## 18. ఇన్నియు కొత్తలు తోచె యింతలో చెలి!

రాగం: సౌరాష్ట్ర
తాళం: అట

ఇన్నియు కొత్తలు తోచె - యింతలో చెలి! నీకు
విన్నని నిగ్గు జూచి - వెరపేటి కాయనే ॥పల్లవి॥

పెట్టిన కస్తూరిబొట్టు - పెదవిపై కేల జారె
కట్టిన చెంగావి కెంపు - కన్నుల కేల యెక్కె
పుట్టిన లేజెమటలు - పులక లేమిటికి గప్పె
పట్టిన తామెరమొగ్గ - పద నేఁటి కాయనే ॥ఇన్నియు॥

నిండిన సైరణలకు - నిజ మేల లేదాయ
పండిన కోరికలకు - ప్రాణ మేల వచ్చె
కొండలలో నెలకొన్న - **కోనేటిరాయడు** గూడె
ఎండలేని నీడ నీ కిత వేటి - కాయనే ॥ఇన్నియు॥

ఈ కీర్తనమున రెండు చరణములే కలవు. ఈ సంకీర్తన కొలది పాఠభేదాలతో సంపుటం 26 పీఠిక (పుట. 7)లో కలదు. పీఠికలో రాగతాళాలు : సౌరాష్ట్రం, అటతాళం. (గంధం)

## 19. ఈడనె చుట్టరికము లేలా సేసేవూ

రాగం: పంతురావళి
తాళం: ఆది

ఈడనె చుట్టరికము - లేలా సేసేవూ
వేడుక గావలసితే యింత - వేగిర మేల నయ్యా ॥పల్లవి॥

కన్నుల చూపులు నాటి - కక్కసించి రాకువయ్య
పన్నిన కంకణా లొత్తి - పట్టకువయ్యా
చన్నుమొనలు నాటీని - సారె పెనగుకువయ్య
యిన్నిటా నీ కితవైతే మా - యింటికి రావయ్య ॥ఈడనె॥

ముక్కునిట్టూర్పులు బారీ - మోవితేనె లానకువయ్య
సొక్కుబట్టీ మేనుమేను - సోకకువయ్యా
వుక్కుగోరు జీరబారీ - వొరసి నవ్వకువయ్య
మక్కువ గావలసితే - మాటుకు రావయ్య ॥ఈడనె॥

చేతమ్ముల ముమ్మాటికి - చెక్కిలిగొట్టకువయ్య
కాతరికళలంటి యా - కారకువయ్య
యీతరి **శ్రీవెంకటేశ** - యిట్టె నన్ను గూడితివి
కాతరీడవైతే నా - కౌగిటికి రావయ్య ॥ఈడనె॥

## 20. ఈయవే నా కభయంబు వో యింతిరో!

రాగం: శంకరాభరణం
తాళం: ఆది

ఈయవే నా కభయంబు వో – యింతిరో! నీ(వూ నే నింకా
పాయము కాయముఁ గవిసే) – పదవి మీద నుందామే ॥పల్లవి॥

తమకపు వాన గురిసెనే వో – తరుణీ! తాళగ లేనే
ప్రమదముతోడుత నే నీ పయ్యెద – పంచనైన జేరుం(దు)నే
(కొమరుదేంట్లు తరిమీనే) – కోమలి! వెఱ పయ్యానె, నె
య్యము మీరగ జోడుగ నీ – యండనె (జేరుందునే) ॥ఈయవే॥

వలపు వెల్లిబారీనే వో – వనితా! యీదగ లేనే
కొలదిమీరు నీ చను – గొండలైన బ్రాకుందునే
(చిలుకు చిగురు మరుడేసీ నో – చెలియా! తాళగ లేనే
కలిసి నీ కౌగిటి పాల్యాన నైన – కాపుర ముందామె) ॥ఈయవే॥

వేడి వెన్నెల చీకట్లాయెనో – వెలదీ! దిగవిడువకువే
చూడఁజూడ నీ చూపుల వెలుగున – సుఖమువాడనై (యుందునే)
నాడెల్ల నేలు **శ్రీవేంకట – నాథుడ** రమ్మని కూడితివి
జోడు విడక మేడమీద– వేడుకతో గూడుందామే ॥ఈయవే॥

తిరుపతి 'తాళ్లపాక సంకీర్తనలు' ప్రతిలోని ఈ పాట తంజావూరు తాళపత్ర ప్రతి D465లోనూ కలదు. కానీ సొగసైన భావాలు కలిగిన యీ పాట రెండుప్రతులలోనూ చాలా శిథిలమై రూపుచెడి ఉన్నది. తృప్తిగా లేకున్నా, విడువ మనసురాక, దిద్దనూ కుదరక, రెండు పాఠాంతరాలనూ దగ్గరపెట్టుకొని దీనికొక రూపు కల్పించుటైనది. (వే.ఆ.)

## 21. ఉండవద్దా యిటువంటి వుప్పొంగు తమకమున

రాగం: శ్రీరాగం
తాళం: జంపె

ఉండవద్దా యిటువంటి - వుప్పొంగు తమకమున
కండచక్కెర విలు - కాని కయ్యమున ॥పల్లవి॥

చలువ వలిపెపు రవికె - సళ్లించ పొద్దులేక
పొలయ వీడెము సేయ - పొద్దులేక
మొలనూలు దూసి పోక - ముడి విడువ పొద్దులేక
వెలిచె వెలిచెయు(?) పోరుకు - విడిబడిన యట్లు ॥ఉండవద్దా॥

ముప్పిరి తత్తరముచే - ముచ్చటాడ పొద్దులేక
తొప్పదోగు పెనుచెమట - దుడువ పొద్దులేక
కొప్పు వీడగా ముడుచు - కొనగాను పొద్దులేక
చిప్పిల్లు వేడుక జగ - జెట్లు పెనగినట్లు ॥ఉండవద్దా॥

నెమ్మి నిద్రించగ తోడు - నిద్రించ పొద్దులేక
సొమ్మసిలు రతిబళ్లిక - చూడ పొద్దులేక
కొమ్మగూడి **కృష్ణగిరి - గోపాలుఁడు**న్నబాగు
పమ్మికొని భుజగదం - పతులున్నయట్లు ॥ఉండవద్దా॥

## 22. ఉరవు జీరేడదంటే వొదిగాడీని

రాగం: కేదారగౌళ
తాళం: అట

ఉరవు జీరేడదంటే – వొదిగాడీని, తన
గురుతులు వెలిజూపించు – కొనేవా డటవె ॥పల్లవి॥

పెదవేల పొక్కేనంటే – బింబాధరి! నీ నాథుఁడు
అదన మారుమాట – లాడఁ డదేమే
అదిగో మీరేమైనా – అంటే అంటిరిగాని
పదరి నొచ్చిన నోర – పలికేవా డటవే ॥ఉరవు॥

చీకాకుగాని కురులు – చిక్కేఁటి కాయనంటె
వోకాంతా! నీ పతి – వూరకే వున్నా డదేమే
పోకళ్లు మీరేమైనా – పోతే పోతిరిగాని
యేకమై వంచిన తల – యెత్తేవా డటవే ॥ఉరవు॥

ఆఁటది పూనిన కంఠ – హార మెక్కడి దంటే
బోటిరో! నీపతి వూరకె – పోయిన దేమె
నీటుతోన **శ్రీకృష్ణుఁడు** – నెనరున నన్ను గూడి
దీటున పెట్టిన దండ – తీసేవా డటవె ॥ఉరవు॥

## 23. ఎంచి చూచితే నివె యెక్కుడె వాటికంటాను

రాగం: బిలహరి
తాళం: అట

ఎంచి చూచితే నివె - యెక్కుడె వాటికంటాను
పంచబాణుని కొలఁదె - భామిని భావము ॥పల్లవి॥

చిలుకల కొలఁదె - చెలియ ముద్దుమాటలు
నలువంక సఖు లివి - నమ్మరుగాక
కలువలకొలఁదె - కలికి వాడిచూపులు
తిలకించి యెవ్వరు - తెలియరుగాక ॥ఎంచి॥

చందమామ కొలఁదె - జవ్వని నవ్వుమోము
యిందరు యిది దొడ్డుగా - నెంచరుగాక
గందపు గాలికొలఁదె - కలికి తావియూర్పు
కొందరు దీనినొక - కొండ జేసేరుగాక ॥ఎంచి॥

పూవుదేనె కొలఁదె - పొలతి మోవితీపు
**శ్రీవేంకటేశు** డిటు - సేసె గాక
కోవరపుటామని - కొలఁదె యింతి వయసు
సోవల రతులే యీడు - జోడుగాక ॥ఎంచి॥

## 24. ఎంత దొరవైనా నీవు చెనకగా

రాగం: ఘంటారవము
తాళం: యెడవొత్తు

ఎంత దొరవైనా నీవు చెనకగా - నే నూరకుండుదునా
వంతుకు వంతు నే సేయమాన - వద్దనే దెవ్వతో చూతా మికను
॥పల్లవి॥

చెంగావి పయ్యదజార నా గుబ్బలు - చేత నీకు బిగ్గెపట్టవచ్చునట
చెంగట నా కొనగోర నొక్కి నీ - చెక్కిలి జీరరాదా?
రంగుగా నా మేనిగంధమెల్ల నీకు - రాజిల్లగా పెనగాడవచ్చునట
యెంగిలంటా మలసే నీ మో - వింత నొక్కరాదా ॥ఎంత॥

(కురుల)విరులు రాలగా నా సేస - కొప్పు నీ కేల బట్టవచ్చునట
నెరజాణ వనుకొనేవు - నీ ముంగురులు బట్టరాదా
తరితీపు సమరతి సేతల నలయించి-తమి నన్ను నీవు రేచవచ్చునట
గరగరి యనుకొంటా వుపరతి - గతుల గూడరాదా ॥ఎంత॥

కడుతమకాన శయ్యపైని నా - కట్టు(కొంగు) నెడలించవచ్చునట
జడియక ప్రేమనక్కున జేర్చుక - సందిట గుచ్చరాదా
యెడయక **శ్రీవేంకటేశ** నీ - వెలమి రతుల గూడ వచ్చునట
తడబడక నీ కౌగిటి లోపల - దక్కితి (నన) రాదా ॥ఎంత॥

ఈ కీర్తన తాళ్లపాక సంకీర్తనలు 167లో కలదు, అందు రాగ తాళములు పంతువరాళి, పంచఘాత. ఈ వ్రాతప్రతిలో పల్లవి రెండవపాదము ప్రథమ పాదముగా ఉన్నది. (వే.ఆ.)

## 25. ఎంత నన్ను వేడుకొనే విదే మయ్య

రాగం: కేదారగౌళ
తాళం: ఆది

ఎంత నన్ను వేడుకొనే - విదే మయ్య
కంతుడ వీవనిన మాట - కాదనేమా మేము ॥పల్లవి॥

చెలగి నీతో కాపురము - చేసేటందు కాపె గాగా
నిలువు కొలువులకు - నేమా నీకు
చలము బలిమిని మోవి - చవు లాపె గొనగాను
మలసెడి సరసములకు - మరి నేమా నీకు ॥ఎంత॥

సొక్కుచు ఆపె నీతో - జూదము లాడగా
నిక్కుచు నెత్తులు చెప్ప - నేమా నీకు
పక్కనుండి ఆపె నీతో - పలుమారు బెనగగా
నెక్కొన్న చనవులకు - నేమా నీకు ॥ఎంత॥

పచ్చిగా నినుగూడ - పగటికి ఆపె గాగా
నిచ్చరాతిరి వేగించ - నేమా నీకు
అచ్చుట **శ్రీవేంకటేశ!** - ఆపె నెట్లా గూడితివో
యిచ్చ యెరిగి భోగింప - నేమా నీకు ॥ఎంత॥

## 26. ఎంత బిత్తరి చెలువ మది నీ యిక్కువ దెలియనేర్చు

రాగం: ఆహరి
తాళం: రూపక

ఎంత బిత్తరి చెలువ మది నీ – యిక్కువ దెలియనేర్చు రమణుం
డెంతటి తపము సేసినవాడొ – యెట్టి జాణరాయడొ ॥పల్లవి॥

సలిగెమీర నెదిరి బొమలు – చాలించి కసరుజూపు జూచి
చెలియ నదలించి పయ్యెద – చెరఁగు వేల జుట్టుచు
వెలికిబోయి తిరిగి – విభుని మాట మోవనాడి
కలయు తమక మెల్ల తెలిసి – కళలు బొడమె కంటిరే ॥ఎంత॥

నొసల జారిన కురులు దిద్ది – నున్నని గుబ్బల మీది చెమట
అస మందించగ నూర్పుగముల – నార్పుకొనుచును
కొసరి చిలుక నాడు రీతి – కోరిక బయలుపరచి మేను
మిసిమి ముసుగు వెలికి జమ్మి – మెలగుచున్నది కంటిరే ॥ఎంత॥

అదిగో **కృష్ణుడు** కలసె నేమో – అతివ నడలు తొ(్రొ)టుకొనెడు
చెదరెబారె నొప్పుగా దీ – (ర్చిన) కస్తూరి తిలకము
మదన కదన వివిధగతుల – మర్మము లెల్ల నంట చేర్చి
వదనమునను కళలు దయిలు – వారుచున్నది గంటిరే ॥ఎంత॥

## 27. ఎంత మేలో కాని నీపై యెలనాగకు

రాగం: కాంబోది
తాళం: ఆది

ఎంత మేలో కాని నీపై - యెలనాగకు
అంతంతకు నీతో పొందు - ఆసించి యున్నదయ్యో ॥పల్లవి॥

ముదురు వెన్నెలబైట - మొన్న నీవు వాడిగోర
కదిసి దిద్దితి వేమొ - కస్తూరిబొట్టు
అదిగొ అప్పటప్పటికి - అద్దమె చూచుకొంటాను
మదిరాక్షి యింకా మొగ - మజ్జనమె కాదు ॥ఎంత॥

పగడంపు చలువచ - ప్పరము చవికెలోన
జిగిగా పెనచితివేమో - చిన్నారిజడ
భుగభుగమను మంచి - పొన్నలిచ్చి వేడుకొన్న
చిగురుబోడి నెరులు - చిక్కుదీయ నియ్యదు ॥ఎంత॥

ఎనయ **నవుబళకృష్ణ** - యీ పూసెజ్జపై రాతిరి
మనసిచ్చి పెనగితివేమో - మరుకేళిని
నినుపైన కలలోన - నిన్ను గూడుతా యిందాకా
వనజలోచన వుప - వడమే కాదు ॥ఎంత॥

ఉపవడము = విశ్రాంతిగొనుట / సుఖశయనము / నిద్రలేచిన స్థితి. (వే.ఆ.)

## 28. ఎంత రాతి మనసుదో అది యెంత గట్టిదో

రాగం: సౌరాష్ట్ర
తాళం: అట

ఎంత రాతి మనసుదో అది - యెంత గట్టిదో తన
పంత మిందునగాని యే - ర్పడ దాయెనో ॥పల్లవి॥

అంటిన గందునో - అనునట్టె నీ మోవి తన
పంటికొద్ది యెట్టు నొక్కి - గంటి సేసెరా
అంటున గూరిచి నీ చన - వబ్బితె యేమాయ
దంటతన మిందునగాని - దరియకూడ దాయనో ॥ఎంత॥

పక్కున పువ్వుదాకితే - పాలుగారు నీ చెక్కిలి
వుక్కు గోటికొద్ది యెట్లు - వొత్తి నొక్కెరా
మక్కువతోన సరిగా - మన్నించితే యేమాయ, తన
చక్కదన మిందునగాని - యెక్కుడుగా దాయనో ॥ఎంత॥

వొరసితే వసివాడు - చుండు నురము తన
బిరుసుచంటికొద్ది యెట్లు - బిగియించెరా
**తిరువేంకటాధీశ** తరుణి అయి - తె యేమాయ, తన
దొరతన మిందునగాని - తుదముట్ట దాయనో ॥ఎంత॥

## 29. ఎంతసేసినా సేయనీ యేమాయనే

రాగం: కేదారగౌళ
తాళం: అట

ఎంతసేసినా సేయనీ - యేమాయనే, నా
యంతరంగమెల్ల తా - నై వున్నాడే చెలియా ॥పల్లవి॥

చలము సాధించ తన - చన వియ్యకుండుగాని
కలనైనా గూడకుండ తా - కర్తయటవె
పలుకుబడీనని కో - పముదెచ్చుకొనుగాని
సొలసి దవ్వులనుండి - చూడనైనానీడా? ॥ఎంత॥

కనుగొనునో యని యి - క్కడికి రాకుండుగాని
మనసున గోరకుండ - మగువా! తా నెవ్వడే
తన సంగములకును - తా కర్తయవుగాని
(మనసు సంగతి కర - మరికలవి గలవే?) ॥ఎంత॥

చిత్తములోని ప్రేమ వం - చింప తాకర్త గాని
హత్తుకొన్న పులకలు - అణచనౌనటవే
చిత్తజుకేళిని నేడు - **శ్రీకృష్ణుఁడు**, నన్ను
క్రొత్తలు చేసితే తన - గుట్టు నే తెలియనా? ॥ఎంత॥

ఈ కీర్తన తాళ్లపాక సంకీర్తనలు 242లో కలదు. ఈ వ్రాతప్రతిలో 2వ చరణము 3వ పాదము లోపించినది. దానిని తా.సం. నుండి సేకరించితిమి. (వే.ఆ.)

## 30. ఎందరు గలరో నీకు యీరీతి ననుపైన సతులు

రాగం: ముఖారి
తాళం: జంపె

ఎందరు గలరో నీకు - యీరీతి ననుపైన సతులు
యిందరిలో వొకతెనై - యెట్లు వేగింతురా ॥పల్లవి॥

పయ్యెద ముంజేత చుట్టి - పాలిండ్ల క్రొమ్మెరుఁగు
చయ్యన నెమ్మోముపై - చౌకళింప
గయ్యాళి కోపమున - కన్ను లెఱ్ఱఁగ జేసి
కయ్యమున ని న్నెదిరి - గదమ జొచ్చె నెటురా ॥ఎందరు॥

నెరిగురులు జారంగ - నెరి నొక్క కేలనే
చెరువుచును మొలనూలి - చీల దిగిచి
కెరలి దవ్వులనుండి - కెలసొకతె నిను జూచి
వెర పొకింతయులేక - వెయబూనె నెటురా ॥ఎందరు॥

తరముకొని చెలి రాగ - తప్పించుకొని వచ్చి
వెరపుగలవాని వలె - వెనకనే దాగి
కొరతలన్నియుదీర - గూడితివి **శ్రీకృష్ణ**
నెరవాదితన మెవ్వ - తె నేర్పెరా నీకు ॥ఎందరు॥

# 31. ఎటువంటి మోహమో యింతి యిదిగో నేడు

రాగం: కాంబోది
తాళం: యెడవత్తు

ఎటువంటి మోహమో - యింతి యిదిగో నేడు
తటుకున నిన్ను పేర్కొని - తనకు తానె సిగ్గుపడును ॥పల్లవి॥

అప్పటప్పటికిని ముద్రిక - యట్టె కన్నుల నొత్తుకొనును
తప్పక మదిని నీ మాటలె - తలచి తలయూచును
చొప్పడ నీ రూపమె వ్రాసుక చూచి - చూచి మ్రొక్కి ముద్దాడును
కప్పిన తమిని పలికి - కన్నీరు లోలో నించును ॥ఎటువంటి॥

చెలితోడ నీ మన్నన లెల్ల - చెప్పి చాల పులకించు
నులికి నిన్నూరకె పిలిచి - వుసురని వెరవు పడును
నెలవుగ అన్నియు మాని - నీ కాలిచప్పు డాలకించు
తొలగక నీవు వచ్చే - దోవే తప్పక చూచును ॥ఎటువంటి॥

గక్కన నిన్ను కనుగొంటేను - కడుతానె ముందె పైకొనును
అక్కరతో నిన్ను దగ్గరునప్పుడె - యట్టె తాను నొరగును
చక్కని **అలమేలుమంగ - సరగున శ్రీవేంకటేశ**
చిక్కి నీ కౌగిటిలోన - చిత్తమె పరవశమౌను ॥ఎటువంటి॥

## 32. ఎటువంటి రాజకమ్మే కోమలి

రాగం: శ్రీరాగం
తాళం: జంపె

ఎటువంటి రాజక – మ్మే కోమలి
కటకటా యెందైన – కంటిరటే మీరు ॥పల్లవి॥

గోరంట్లసీమ పెను – గూటంపుమూకచే
భారంపు దుర్గములు – పట్టుబడెను
సారెకును మధ్యదే – శంబెల్ల బయలాయ
కోరి మధురాపురము – చూరలటు బోయన్ ॥ఎటువంటి॥

కరగి యిట్టట్టాయ – కాశ్మీరమండలము
(కురులు)చిక్కుబడియె – కుంతలరాజ్యము
వరుస చీకాకాయ – నెరి కుంభకోణంబు
గురుతుగా నల గోల – కొండలోనాయన్ ॥ఎటువంటి॥

వింతగా నూరూర – విడిదండు విడిచితే
కొంత తామెరకొలను – కోలుపోయెన్
అంత **వెంకటపతి** – ఆ యింతితో గూడి
సంతతము కల్యాణ – సామ్రాజ్యమేలెన్ ॥ఎటువంటి॥

చెన్నపురి వీణ రామానుజయ్య అను పండితుడు కొన్ని పాఠభేదములతో 1912లో ప్రకటించిన 'సంగీత సర్వార్థసార సంగ్రహము' గ్రంథం నుండి ఈ సంకీర్తనను ఉద్ధరించి శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తాళ్లపాక పదసాహిత్యం సంపుటం 13 పీఠికలో ప్రకటించారు. అందు 'రాజీకమే' అను పాఠము కలదు కాబోలును. నేను చూసిన B.No. 11658 ప్రతిలో 'రాజకమ్మే' అని కలదు. (వే.ఆ.)

## 33. ఎట్టు గలిగె నీ మోహ మింతలో నీకూ

రాగం: కాంబోది
తాళం: జంపె

ఎట్టు గలిగె నీ మోహ – మింతలో నీకూ
తట్టుబడి తిరిగేవు – తాళుకోరాదా ॥పల్లవి॥

మురిపేన కొనగోర – ముద్దుజెక్కుల మీద
వొరసి జీరలు జీర – వువిద నిన్నా
నెరి గురులు జారగా – నిదురకన్నుల లేచి
మరచి దాని పేర – మమ్ము బిలుతుగదరా ॥ఎట్టు॥

నిండు చెమటలు జార – నిట్టూర్పు లెడలేక
నుండి బడలికలచే – నులికివడుతా
అండ కౌగిటిలోన – అంటిన వాసనలు
మెండుకొని నీ మేన – మేళవించెగదరా ॥ఎట్టు॥

పగడంపు వా తెరను – పలుగంటి చేతలను
నిగుడి కెంపుల చాలు – నించి నించి
అగపడి కూడితివి – అన్నిటను **శ్రీకృష్ణ!**
తగిలి జిగిబిగి రతుల – తమకింతుగదరా ॥ఎట్టు॥

ఇచట గ్రంథపాతము కలదు. మూలమునందు 51వ పత్రము కనబడుటలేదు అను సూచన కలదు. (వే.ఆ.)

## 34. ఎన్నిదినంబులు కాచుక వుండెనో

రాగం: కేదారగౌళ
తాళం: అట

ఎన్నిదినంబులు కాచుక వుండెనో - ఇటువలె సేసెద ననుచు
కన్నుల పండుగ గావించినది - కామరూప గాబోలురా ॥పల్లవి॥

పెదవేల పొక్కెరాయంటే - పెంపుడు ముద్దులచిలుక
కొదలేని చక్కరతమిచే - గొరికే నంటివి బాపురా
యెదలోపలనె తడబడక నిన్నింత - (కొదలేక) జేసినది
అది నా మదిలోయెంచి చూచితె - ఆడుచిలుక కాబోలురా॥ఎన్ని॥

మెడ యాల జీరెరాయంటె - మించుల గేఁదఁగిరేకు
చిడిముడి వలపుల వాసన - జీరెనంటివి బాపురా
అడయాళముగా నిన్ను - అందరిలోనంత గురుతుగా జేసినది
కడలేని కతకారితనమున - కన్నెగేదగిరేకు గాబోలురా ॥ఎన్ని॥

మేనేల యలసెరా యంటే - మిక్కిలి చక్కనిబొమ్మ
నా నేర్పుతో నాడించగా అలసె - నంటివి బాపురా
వేనలి జారంగ నిపుడు **శ్రీ - వేంకటనాథ** యేలితివి
ప్రాణముగల యిల్లా లది - పైడిబొమ్మ గాబోలురా ॥ఎన్ని॥

ఇచట పత్రము లోపించినది - గ్రంథపాతము కాబోలును. (వే.ఆ.)

## 35. ఎరగడనగా వచ్చునా యిదిగో వీడు

రాగం: శ్రీరాగం
తాళం: అట

ఎరగడనగా వచ్చునా - యిదిగో వీడు, తన
శిరసు వంచుక నుండగా - చెక్కునొక్కి నిదిగో వీడు ॥పల్లవి॥

నూటికి మొక్కిన మొక్కులు - నొసలపై నుండగ(?)
నేటికి వొడబరచె - నిదిగో వీడు
కాటుకకన్నుల నీరు - కడలనే వుండగా
నాటకపుబత్తితో - నవ్వించీ నిదిగో వీడు ॥ఎరగ॥

పట్టిన యానలు తన - పాదాలపై నుండగా
యిట్టే పైపై తమకించీ - నిదిగో వీడు
వట్టికోపపు చెమట వ - (డియుచు) నుండగా
గట్టిగా మర్మము లొత్తి - కరగించీ నిదిగో వీడు ॥ఎరగ॥

కుమ్మరించే సిగ్గులు - కుచములపై నుండగా
యెమ్మెలతో కౌగిలించీ - నిదిగో వీడు
అమ్మరో **శ్రీవేంకటప్ప - దలమేల్మంగను**
సమ్మతితోను గూడి - చనవిచ్చీ నిదిగో వీడు ॥ఎరగ॥

## 36. ఎరుక సేసుకొనగ నేలమ్మ యీపాటి

రాగం: శ్రీరాగం
తాళం: జంపె

ఎరుక సేసుకొనగ – నేలమ్మ యీపాటి
వెరపుగలిగినది పది– వేలౌనె చెలియా! ॥పల్లవి॥

కొంచకెవ్వతొ విని – కోమలంపు నునుమేను
చించినది కొనగోర – చెలగి చెలగి
యెంచుకొని విభుడు (మే) – నేడ గందునో యనుచు
వంచనతో వలెవాటు – వదలకున్నాడు ॥ఎరుక॥

మానకెవ్వతో వీని – మధురంపు కెమ్మోవి
ఆనుచు గంటిడె – నాక్షణమున
ఆననాంబుజమున (తన) – హస్తంబు నిడుకొని
కానరాకుండ నటు – గప్పుకొన్నాడు ॥ఎరుక॥

పలుకకుండంగ నెవతె – పాదాల కెరగెనో
అలుక నటు బోచిమ్మె – నాక్షణమున
అలకమంటిన లత్తు –కది దాపుటె యెరుగ
కలసి **శ్రీకృష్ణుండు** దీర్చె – కడమ లన్నియును ॥ఎరుక॥

## 37. ఏటిపొందు లేటిగుణము లేటిసవరదనము

రాగం: పంతువరాళి
తాళం: రూపక

ఏటిపొందు లేటిగుణము – లేటిసవరదనము మనసు
నాటుకొనగ సేయలేని – నటన లేటికే!

చూపుచూపు తారుకొనఁగ – చూపులోనె నగవొకింత
చూపి పులకరింపసేయని – సొబగదేటికే!
ఏపుమీరి కోరికలకు – హెచ్చులుసేసి మీదమీద
తాప మందసేయలేని – తమకమేటికే!

కదిసినపుడె మేను మరచి – కౌగిలింత చేయొకింత
వదలి కన్నుముయ్యలేని – వలపదేటికే!
తుదలనైన చెమట గముల – తొప్పదోగి సురతగతుల
సదమదముగఁ దనుపలేని – సౌఖ్యమేటికే!

దేహధారియైన ఫలము – తెలిసి **వేంకటాద్రివిభుని**
మోహ మంద సేయలేని– మురిపెమేటికే!
వూహగలిగి మోవియాని – వొకరి కొకరి మనసులోన
సాహసించి కూడలేని – జన్మమేటికే!

ఈ పాట వ్రాతప్రతిలో పునరుక్తమైనది. సంకీర్తన సంఖ్యలు 52 & 70. ఈ సంకీర్తన సంపుటం 6లో 180వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 31)లో ఈ సంకీర్తన రాగం భైరవి. (గంధం)

## 38. ఏమిసేతు ఆతనికె యెదబెట్టుకో వలసె

రాగం: కేదారగౌళ
తాళం: అట

ఏమిసేతు ఆతనికె -యెదబెట్టుకో వలసె
నా మేని వెతగాదు ని - న్నేమందునే ॥పల్లవి॥

కన్నీరు నించ వెరతు - కాంతుని బాసినందుకు
అన్నిటా అతని దూఁరే - రందరు నంటా
చిన్నబోయి వుండజాల - చెలులు కోపాన బోయి
తిన్ననిమాటల నతని - తిట్టుదు రోయంటాను ॥ఏమి॥

నిట్టూర్పు నించ వెరతు - నే డాతడు రానందుకు
దట్టమైన వుసు రట్టె - తాకునో యంటా
వెట్ట బొరలగాజాల - వేడి నామే నతని
ముట్టి చూచిన కాకలు - ముంచుకొనునో యంటాను ॥ఏమి॥

ముత్తేలమేడలో నేను - మూల బరుండ వెరతు
చిత్త మతనికి నొ - చ్చీనో యంటాను
యిత్తరి **శ్రీవేంకటేశు** - డిట్టె నన్ను గూడగా
క్రొత్తలు సేయ వెరతు - కొంకునో యంటాను ॥ఏమి॥

ఈ సంకీర్తన సంపుటం 17లో 25వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 5)లో ఈ సంకీర్తన రాగం సామంతం. (గంధం)

## 39. ఏమిసేతునే వాని నేమని

రాగం: కేదారగౌళ
తాళం: త్రిపుడ

ఏమిసేతునే వాని - నేమని దూరుదు భామ! వా
నిమీది నా మోహము - నిలుపలేనే ॥పల్లవి॥

వనితరో నే వాని - మనసెల్ల కనుటకు
కనుసన్న చేసి ర - మ్మనియంటినే
మనసీక మొగమిచ్చి - ననుజూచి నవ్వి, దాని
వెనువెంటబోయె నే - మనవచ్చునే ॥ఏమి॥

తలపులో నే వాని - తలప కుండెద నంటె
అలుకదీర్చి ముచ్చట - లాడినట్లయ్యానే, అల్లవాడు
చెలులందరు వచ్చి మా - టల మరపించితేను
పొలతి! (నా తను)వెల్ల-పులకించెనే, యేమిసేతునే భామ! ॥ఏమి॥

చిత్తజుకాకలకు - చిక్కి నే నుండగాను
హత్తివచ్చి నా మో(వి - య్యకవుండే నం)టే
(మ)త్తిల్లి (వాడా) **తిరు - మలేశుండు** నాపై చాల
బత్తిగలవాని వలెనె - పైకొనీనె, వాడు నాపై చాల ॥ఏమి॥

## 40. ఏమి సేయుదునమ్మ యిన్నియును

రాగం: కాంబోది
తాళం: జంపె

ఏమి సేయుదునమ్మ – యిన్నియును నిటు గూడె
తామసపు ప్రేమ వే – దన బాయనియ్యదు ॥పల్లవి॥

కినిసి నే సొలసి పలి – కెదనంటినా, ఆ
తని యెడబాటు నోరె – త్తనీయదు
చెనకి అలపార జూ – చెదనంటినా, అతని
కనుగవ జలంబు సరు – గన జూడనియ్యదు ॥ఏమి॥

కిందుపడి కదిసి మొ – క్కెదనంటినా, అతని
యందె పరవశత చె – య్యాడనియ్యదు
డెందంబు మరచియుం – డెదనంటినా, యతని
చెందిన తలఁపు మర – చియు మరవనియ్యదు ॥ఏమి॥

**తిరువేంకటేశు** బొందె – ద నంటినా, అతని
దొరతనము నా గరిమ – దోచనియ్యదు
సిరిదొలఁకు రతుల గల – సెదనంటినా, అతని
సరసంపు వేడుకలు – చాలించనియ్యదు ॥ఏమి॥

ఈ సంకీర్తన సంపుటం 5లో 113వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 20)లో ఈ సంకీర్తన రాగం నాదనామక్రియ. (గంధం)

# 41. ఒత్తి మేము జెప్పబోతే వొకటిపై వొకటౌను

రాగం: ముఖారి
తాళం: అట

ఒత్తి మేము జెప్పబోతే - వొకటిపై వొకటౌను, వాని
చిత్తము రంజిల్ల సేవ - సేయవె గొబ్బునను ॥పల్లవి॥

చేరెడు పంచదార - (చేర్చినా) పాలు చప్పనంటా
ఆరగించడు మో - వానవమ్మా
సారెకు మొక్కి మొక్కి (వే - సారితిమీ యలుక)
తీరదు నీచేతగాని - దిద్దవె గొబ్బునను ॥ఒత్తి॥

పట్టెడు జవ్వాది బుయ్య - బాతిగా దంటా, విరులు
ముట్టడు, నీ తురుమున - మోపవమ్మా
గుట్టుతో వాని పాదాలు - బట్టుక అలసితి మింక
రట్టడి సమ్మతిగాను - రాసేయవె గొబ్బునను ॥ఒత్తి॥

యిచ్చవచ్చిన తామెర - లెన్నిబరచిన సెజ్జ
మెచ్చడు, నీ పదమున - మెట్టవమ్మ
గుచ్చి **అలమేల్మంగ - గూడి శ్రీవేంకటేశు**ని
హెచ్చుగ నురము మీద - నెక్కవె గొబ్బునను ॥ఒత్తి॥

## 42. కంకణ మిదిగో చూడ గదరమ్మ, వీర

రాగం: కాంబోది
తాళం: ఆది

కంకణ మిదిగో చూడ - గదరమ్మ, వీర
కంకణ మతనికి గా - గట్టితి నోయమ్మలాలా ॥పల్లవి॥

కన్నెనై యతనిపై వే - కన్నులోయమ్మ
వున్నవేమి సహించి వూర - కుండగదరమ్మ
యెన్ని చెప్పినా మానరు - యేల చల మమ్మలాలా,
నన్నింక పలుమారు - నలయించకురో యమ్మలాల ॥కంకణ॥

ఒంటి నన్నేకచిత్తాన - నుండనీ(య గదరమ్మ)
వెంటవెంట వచ్చి యేల - వేచేరోయమ్మ
ముంటిమీది తపమున - మునినై యున్నానోయమ్మ
అంటు బాయ నెంతైన - అతనితో నమ్మలాల ॥కంకణ॥

ఎరవులవారివలె - యేమియు నన్నకురమ్మ
మరులైతినో **యలమేల్ - మంగ**నోయమ్మ
**తిరువేంకటగిరి** - దేవశిఖామణి
వురముపై నుయ్యాల - లూగేదెట్టె యమ్మలాల ॥కంకణ॥

## 43. కటకటా నీవల్ల కాలమెల్ల నీతీరాయ

రాగం: ఘంటారవము
తాళం: అట

కటకటా నీవల్ల - కాలమెల్ల నీతీరాయ
యెటువలె నా కోర్కె - లీడేర్చు టెరుగ ॥పల్లవి॥

అలుకే మానుపబట్టె - అయ్యయో నే వేగినంత
కలసి వేడుక నుండ - గా లేదుగా
పిలిచి సారెకు నేనె - ప్రియము చెప్పగాబట్టె
కలనైనా నీవు నన్ను - గారవించు టెరుగ ॥కటకటా॥

అరమరదీర్చబట్టె - అయ్యయో నే వేగినంత
గరకరికతోనుండ - గా లేదుగా
నిరతము బుజ్జగించి - నేనె వేడగా బట్టె
అరుదుగ నీవు నన్ను - ఆదరించు టెరుగ ॥కటకటా॥

అదను దెలుపబట్టె - అయ్యో నే వేగినంత
కదసి వేడుకనుండ - గా లేదుగా
యిదిగో **శ్రీవెంకటేశ** - యేనె పైకొనబట్టె
మది నా కొసగి నెమ్మ - దినుండ లేదుగా ॥కటకటా॥

## 44. కొండవలె నిను జూచు కున్నాడను

రాగం: సావేరి
తాళం: జంపె

కొండవలె నిను జూచు - కున్నాడను
గండుమీరు తమకమున - కడకు దోయకువే ॥పల్లవి॥

గుబ్బలనే కసిదీర - గుమ్మినా గుమ్ముదువు గాని
గబ్బి ఆవలిమోము - గాకువే నీవు
సిబ్బెంపు మైగోటి - కొద్ది జీరిన జీరుదుగాని
మబ్బుచూపుల బొ - మముడి వెట్టకువె ॥కొండ॥

నోవ పంటికొద్ది మోవి - నొక్కిన నొక్కుదువు గాని
కైవశమైన న న్నెరవు - గా జూడకువే
చేవ కౌగిట సదమదము - సేసిన సేతువుగాని
కావరపు వగల - గరిపరచకువే ॥కొండ॥

చేరువ రతి నోటమి - సేసిన సేతువుగాని
వారకపు నాపై బత్తి - వదలకువే
గారవించి నన్ను **శ్రీవేం - కటనాథు**డని కూడితి
వేరీతి నుండినా నా - యెద దిగకువే ॥కొండ॥

## 45. గారవించవయ్య యింతిని కౌగిలించి

రాగం: కేదారగౌళ
తాళం: అట

గారవించవయ్య యింతిని - కౌగిలించి
కోరికతో కొప్పుజార కొచ్చి - కొచ్చి జూచీ నిన్ను ॥పల్లవి॥

నీకు మొక్కబూనితే మా - నెలత వెలిగోరు
రేకగా అతని చెక్కుమీద జీరెను చెయిజారి
(ఆకడ) నీవు నవ్వితే - అందుకుగా సిగ్గుబడి
వాకియ్య నేరక తల - వంచుకున్నది యెదుట ॥గార॥

నీతో మాటలాడ రాగా - నెలత పల్లు వొరసి
గాతగా తన పెదవిపై - గంటిబడెను
(యేతుల) నీవు మెచ్చితే - యిందుకుగా సిగ్గుబడి
కాఁతరాన నిన్ను జూచి - కాంతాళించీ నిదిగో ॥గార॥

నిన్ను గౌగిలించరాగా మా - నెలత చనుగొండలు
తన్నుదానె తన రొమ్మున - తడబడీని
కన్నె **శ్రీవేంకటేశ!** - కంటివంటా సిగ్గుబడి
పన్ని నిన్ను పరాకుగ - భ్రమయించీ నిపుడు ॥గార॥

ఈ సంకీర్తన సంపుటం 23లో 117వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 1320)లో ఈ సంకీర్తన రాగం నాదనామక్రియ. (గంధం)

# 46. గోరుగోరంతగాక కొన లావలెనుగాక

రాగం: కేదారగౌళ
తాళం: ధ్రువ

గోరుగోరంతగాక – కొన లావలెనుగాక
 యీరీతి ఆ యింతిసే – య నెట్లోర్చితి వోరంగ ॥పల్లవి॥

ఏణాక్షిసేసిన నీ – యెదనున్న పెనుజీర
 నాణెమౌ రత్నాలతాళి – నాగ దాని
 ప్రాణేశ కమ్మకస్తురి – పట్టించితె సయ్యాటలా
 రాణింపుచూపెల్ల – రట్టాన నీటు గనుపించె ॥గోరు॥

పరగ సమ్మతి నన్ను – బలిమి నా గళమున
 తరుణి జేసిన జీర – మెరయగాను
 సరు లిడగ మించితే న – చ్చట కుంకుమొత్తితే
 సరసమున పెంజెమట – జారు నీటు గనుపించె ॥గోరు॥

లలనజేసిన – వలకేలి పెనుజీర
 తలకి వల్లెవాటుల – దాచుకుండగా
 అల **పెరుందేవివర – దప్పవై** నీవు రాగానే
 కలసి పెనగ నన్నియూ – గక్కన నీటు గనుపించె ॥గోరు॥

## 47. చెప్పరాదుగదే మన చిన్ననాటి నడతలు

రాగం: యెరికలకాంబోది
తాళం: అట

చెప్పరాదుగదే మన - చిన్ననాటి నడతలు
    వొప్పులాయ తలఁచితే - వోలాల

పన్నీటికాలువదండ - పచ్చకప్పురపుదిన్నె
    పొన్నలనీడ గొజ్జఁగి - పొదరింటిలో
    సన్నంపు పయ్యరవెట్ట - సంది సంది గుచ్చుకొని
    వున్నబాగులెంచితే - వోలాల

పొత్తుల విడెము మరు - బువ్వంపు తమలపాకు
    యెత్తి వొండొరులకును - నిచ్చే తమిని
    జొత్తిల్లు మోవికెంపు - సోకులకు తాళలేక
    వొత్తుకొంటిని చెక్కిళ్ల - వోలాల

వుక్కుగోరుకొనగా - నొయ్యనసె కళలంటి
    పిక్కటిల్లు రతులతో - పిరుదియ్యక
    మక్కువతో **నలమేలు - మంగ శ్రీవేంకటేశ్వర**
    వొక్కటైతి మిద్దరము - వోలాల

## 48. చెల్లబో నీ గుండె రాత జేసినారా వోయి

రాగం: సారంగ
తాళం: అట

చెల్లబో నీ గుండె రాత - జేసినారా వోయి
ఎల్లవారు విన్నాపనికి - యిక నేలవోయీ ॥పల్లవి॥

మాటలా(డనైనా) వలదా - మా యింటికి రాకుండితే
పోటుదొర వైతే నీ - బొందు సేయనా
కోటులాయ నిచ్చలాలు - కొండలాయ నాకు చాలు
ఏటికే యీ అలుకలూ - యెందాక నోయీ ॥చెల్లబో॥

చూడనైనా వలదా - సుద్దులాడకుండితే
వాడలుదొలైతే వా - వులు దప్పీనా
యీడ నా మై చెమరించ - నిదె నీ మై పులకించా
యేడకేడ కెడబాటూ - యెందాక నోయీ ॥చెల్లబో॥

మేలమాడవలదా - మెరమెచ్చుల కైనాను
కాలు తాకినంతనె - కళలు బట్టీనా
జాలువారు మోవితేనె - సరస నీవు గ్రోలవు
ఏలాగే **శ్రీవేంకటనాథ** - యెందాక నోయీ ॥చెల్లబో॥

ఈ సంకీర్తన సంపుటం 17లో 11వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 2)లో ఈ సంకీర్తన రాగం పాడి. (గంధం)

## 49. తమక మందమో చెలియ తాలిమందమో కాక

రాగం: మాధ్యమావతి
తాళం: అట

తమక మందమో చెలియ - తాలిమందమో కాక
మమత గుణములు రెండు - మాయలైనది ॥పల్లవి॥

యెనసి చెలి వొకనాడు - యేకశయ్య మీద
తనువు లొకటై వుండి - తమి రేచగా
మొనల గుబ్బలు రెండు - చెనకి నాటించగా
అనుమానమున విభుడు - అవలి మోమాయను ॥తమక॥

చెలియ నిన్నటి రేయి - చలువ చప్పరములో
గిలుకు మట్టెల మ్రోఁత - గిలకొట్టగా
మొలకనవ్వుల మోము - ముద్దు గులికెడు మోవి
అలమి పంటనొక్కితే - అలగినే విభుడు ॥తమక॥

వెన్నెలబయట నేడు - వేడుక **శ్రీకృష్ణుఁడు**
పన్నీరు చిరుచెమట - పైజారగ
వున్నతపు మేడలో - వుపరిసురతాంతమున
అన్నియు తామెచ్చి - అసురుసు రనీనే ॥తమక॥

## 50. తలఁచిన హృదయము ఝల్లను

రాగం: కన్నడగౌళ
వాక్యం

తలఁచిన హృదయము ఝల్లను – తరుణీమణి యొయ్యారము
కలిగీనా యిక నొకపరి – కన్నుల జూడగను ॥పల్లవి॥

మోమరవాంచి పదాంగుట – మున నిల నొయ్యన వ్రాయుచు
కోమలి కన్నీరెడనెడ – గ్రుక్కుచు రెప్పలను
వేమరు నా దెస జూచిటు – వీడ్కొన – నొల్లని భావము
యేమని తలపోయుదు విధి – నేమని దూరుదును ॥తలఁచిన॥

చెక్కిట చేయిడి యలసత – చే వదనము కడు వాడగ
వెక్కసమగు డగ్గుత్తుక – వేడుక నణపుచును
అక్కర దీరగ నాతో – నాడిన సొలపులమాటల
యెక్కడ బొగులుదు ధైర్యం – బే గతి నిల్పుదును ॥తలఁచిన॥

నను **కృష్ణా**యని పేర్కొని – నవ్వుచు కౌగిట నలముక
అనువున జిక్కితి వికని – న్నడుగిడనీ ననుచు
తనువున పులకలు నిగుడఁగ – తామరసానన యెప్పటి
చనవున–నొనరించిన యుప – చారపు చందములు ॥తలఁచిన॥

ఇందలి 'వాక్యము' అను గుర్తింపు తాళ్లపాకవారి రచనలలో కానవచ్చు సంగీతపారిభాషికపదము. వాక్యము, వచనము, వంచన వంటి పారిభాషిక పదములు వ్రాయసగాని తప్పిదములు కావు – పరిశీలనార్హములు. ఇది తాళ్లపాకవారి పదమే! కృష్ణపదము. ఇట్టి కృష్ణపదములు తాళ్లపాక చిన్నన్న రచనలగునని భావము. (చూ.నా వ్యాసము, రసమయి). కంచి వరదరాజస్వామిని గూర్చిన వీరి పదములు కొన్ని లేకపోలేదు. వరదరాజుతో కలిసి పెరుందేవి ఉండక తప్పదు. కనుక ఈ పదము క్షేత్రయ్య దనుకోబనిలేదు.(వే.అ.)

## 51. తలఁచిపాసివుండరాదు తలఁచకుండఁగరాదు

రాగం: కల్యాణి
తాళం: అట

తలఁచిపాసివుండరాదు – తలఁచకుండఁగరాదు, మదిలో
తలఁపు తగులుగ జేసెగదవె – తరుణి యలమేల్మంగను

॥పల్లవి॥

కలికి కౌగిట బిగిసి యాయము – కరగ నన్నొక పలుకు బలికితె
పిలిచి నేనొకమాట యడిగిన – పెదవి పెదవిని మోపుచు
మొలకనవ్వుల పంటిమొనలను – మోవినొక్కుచు మోడ్పు గన్నుల
అలమి సిగ్గున మోము మోమున – నప్పళించే కలికిని

॥తలఁచి॥

చిలుకగోరున నాదు చెక్కిలి – జీరి ముద్దాడుచును చౌలతో
పలుకుచును నను బలుకరింపుచు – ప్రాణములు రెండొకటియై
మెలగుచును నాకెల్ల వేళల – మెచ్చు లొసంగుచు నెచ్చరింపుచు
పిలిచినను నే పిలువ నలరెడు – ప్రేమనుండె చెలియను

॥తలఁచి॥

అలక లట్టిట్టు చెదర నఖముల – నల్ల నల్లన గూడదువ్వుచు
చెలువుడా బడలితివొ యని తన – చేత నామై నివురుచు
అళుల బోలెడు చూపులను నా – యాననాబ్జమునందు నిలుపుచు
తళుకుగన్నుల హర్షజలముల – తొలుకరించే కలికిని

॥తలఁచి॥

అలుకపులకల నాదు దేహము - కలయికల చిరుచెమట బెట్టఁగ
వలిపెపయ్యెద చెరఁగు సురటిగ - వామకరమున విసరుచు
చెలిమిఁదన వలకేల నామై - చెమట దుడుచుచు బుజ్జగింపుచు
వలపు వాతెర తేనె లొసఁగుచు - వాడుదేర్చు లతాంగిని

॥తలఁచి॥

కులుకుగుబ్బల నాదు రొమ్మును - గుచ్చి గోరాడుచును దనియక
మెలకువను తన జడను నామెను - మెదలకుండా జుట్టుక
పలుకరా యిక **వెంకటేశ్వర!** ప్రాణ నా - యక! యనుచు నుపరతి
అలసి యురమున నుండి పలికెడి - యట్టి **యలమేల్మంగ**ను

॥తలఁచి॥



పెదతిరుమలాచార్యులు, అతని ధర్మపత్ని బంగారు విగ్రహాలు, చుండుపల్లి.

## 52. తిరుమలయ్య వీడు మంచి దేవుడంట వుంటినమ్మ

రాగం: భైరవి
తాళం: ఆది

తిరుమలయ్య వీడు మంచి - దేవుడంట వుంటినమ్మ
సరవిలేని చెంచువారి - సంత యేలె తనకును ॥పల్లవి॥

ముసురుతేనె జుంటితేనె - పుట్టతేనె లన్నియు
పొస(గ) మించు పూవుతేనె - ముదిరినట్టి పెరలతేనె
పొసగి కానుకియ్యబోతె - మోవితేనెలడిగినమ్మ
ఎసగ చెంచువారి యెంగి - లేటికమ్మ తనకును ॥తిరు॥

పరికిదండ పొగడదండ - బండిగురిగింజదండ
బెరకులేని పికిలిదండ - పీలిదండ లన్నియు
మెరసి కానుకియ్యబోతె - మేనిదండ లడిగినమ్మ
మరల చెంచువారితోటి - మాటలేలె తనకును ॥తిరు॥

వెలగపండు జీడిపండు - వెలలేని మోవిపండు
పలుకుదొండపండు పాల - పండు కానుకిచ్చితే
చెలగి పక్కపండుమంట - **శ్రీవెంకటనాయకుండు**
యెలమి కూడెనమ్మ చెంచు- లేటికమ్మ తనకును ॥తిరు॥

ఈ సంకీర్తన కొలది పాఠభేదాలతో సంపుటం 26 పీఠిక (12&13)లో కలదు. పీఠికలో రాగతాళాలు పేర్కొనలేదు. (గంధం)

## 53. దిష్టిదాకీ మాయయ్యకు తెర వేయరే

రాగం: శంకరాభరణం
తాళం: అట

దిష్టిదాకీ మాయయ్యకు – తెర వేయరే
దిష్టించి యెవ్వరినైనా – తేరిచూడనీకురే ॥పల్లవి॥

చప్పుడు సేయక యవ – సరమని చెప్పరే
అప్పుడు మజ్జన – మాడీ నని చెప్పరే
కప్పురంపు సురటుల – గాలి విసరు మనరే
అప్పుడు సతులు దాను – ఆరగించీ ననరే ॥దిష్టి॥

దంతపు చవికెలో నే – కాంతమాడీ ననరే
అంతరంగమున నెత్త – మాడీ ననరే
దొంతి వేడుక(పూ – దోట) నున్నా డనరే
చెంతల కేళాకూళి – చెంత నున్నా డనరే ॥దిష్టి॥

పట్టంపురాణియు తాను – పవ్వళించున్నా డనరే
రట్టుగా యెవ్వరినైనా – రాకు మనరే
యట్టె **అలమేల్మం – గాధిపతి వేంకటేశ్వరు**
లిట్టే వొకరొకరిని సే – వించే రనరే ॥దిష్టి॥

ఈ సంకీర్తన కొలది పాఠభేదాలతో సంపుటం 26 మరియు 27 పీఠికలలో ఉదాహృతమైనది. సంపుటం 26 పీఠిక (పుట 8 & 9)లో శంకరాభరణం, అట తాళాలతో ప్రస్తావితం కాగా సంపుటం 27 పీఠిక (పుట. xxviii & xxix) లో శంకరాభరణం, త్రిపుట తాళాలతో ప్రస్తావితమైనది. (గంధం)

## 54. దేవరవంటివా డని తెలియనైతి నిందాకా

రాగం: బిలహరి
తాళం: అట

దేవరవంటివా డని – తెలియనైతి నిందాకా
చేవ దేర బుద్ధి చెప్పి – సేవ గొనవయ్యా ॥పల్లవి॥

మొన్న నా కాలు దాకితే – మొక్కమరచితి నంటా
చెన్నుగా నేడైనా మొక్కే – చేరరావయ్య
నిన్నటి నా తమ్ములము – నీ చెక్కిటిపై నున్నది
పన్నీటనైనా గడిగే – బడినే రావయ్యా ॥దేవర॥

సారెకు నీవు రాగా మం – చము మీద నేనున్న
నేరము వాపే నిం – టికి రావయ్య
వోరి కొట్టుగొట్టెద – వుబ్బి జవ్వనమదాన
గారవించవలె నే – కాంతానకు రావయ్యా ॥దేవర॥

అలమేలుమంగను – అట్టె నీ వుర మెక్కితి
యెలమితో కౌగిలించే – నీడకు రావయ్య
కలసి రతుల **వేం – కటనాథ** గెలిచితివి
పలుదెరంగుల మోవి – పంతమిచ్చే రావయ్యా ॥దేవర॥

## 55. దేవుడవైన నిన్ను తిట్టితి నంట నీతోను

రాగం: కేదారగౌళ
తాళం: అట

దేవుడ వైన నిన్ను – తిట్టితి నంట నీతోను
ఆవలివారనిన నే – మందురా శ్రీరామ శ్రీరామ!

॥పల్లవి॥

చెవుల విన్నాను దోస – (మవును) మొక్కేము
పోవయ్య యిందు – కోసము, ని న్ననేమి?
మావల్లనే మోసము ము – మ్మాటికి దానిపై
కావలసితే కద్దు – (గా) కింత రోసము!
నీవేల యెగ్గించేవు నన్ను – నిన్ను గాదురా, (నే
నావలి) దాని నంటె నీకేమి?

॥దేవుడ॥

నాయకమణివి నిన్ను – నవ్వితి నంట నీతో, నా
సేయనిపాప మెవ్వతో – చెప్పినది శ్రీగోవింద!
మాయమ్మతోడు నీతో పొందు – (మాన)లేరురా!
యేయింతులైన నిట్లు సేయరురా!

॥దేవుడ॥

నేయమే ఇక కాదుర – నీతో మాటాడ, ముమ్మాటికి
నేయెడ దాని నా సంది – యీ రస మెంతైనా వుంది
(పాయజాలరా)! – పావనమూర్తివి నిన్ను
పలుక నెట్టు నోరాడురా?

॥దేవుడ॥

వోవని వారి సేతలి ట్లుండునా – వో నారాయణా! నా కోపమెల్ల
నీ వంటితేనె పోయెరా! **తిరుమలపురిదేవ** – నిన్నెడబాయెరా
ఆ వనిత ముమ్మాటికి నీ సొమ్మాయ – అల్లదే నాపగదాయ
(నీ వంటే నేమాయరా?) – నిన్ను నిన్నన గాదురా
॥దేవుడ॥

శైథిల్యములతో నున్న యీ వ్రాతప్రతిలో కొన్నియెడల చరణముల పాదముల యందలి పదములు మార్పడి తారుమారయిన రూపమున గల యీ సంకీర్తనమును భావమును, చందమును అనుసరించి తగువిధముగా సవరించుటయినది. ఇందు 'తిరుమలపురిదేవ' అనునది ముద్ర. శ్రీరామ, శ్రీగోవింద, నారాయణా అనునవి తుల్య నామ సంబోధనలు. (వే.ఆ.)



చినతిరుమలాచార్యులు, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురం.

## 56. నన్నే పిలువవయ్యు నాతో నీకెగ్గులేదూ

రాగం: సౌరాష్ట్ర
తాళం: అట

నన్నే పిలువవయ్య - నాతో నీకెగ్గులేదూ
ఉన్న విచారాలు ఉన్నవె చాలు చాలు[1] ॥పల్లవి॥

అయ్యో యేపొద్దు ర - మ్మన్నా నేరానో దైవమా నా
మోముజూడ - తగదా నీకూ
ముయ్యక యెవతెకొ - మోము జూపితివో నీవు
తియ్యమోవి వయ్యలాయ - తేటచెక్కు జీరలాయ ॥నన్నే॥

అక్కటా నీకథ లె - న్నైనా నే నూకోనో
దక్కి నాతో మాటలాడ - తగదా నీకూ
తక్కక యెవ్వతొ దిష్టి - తాకగానో యిట్లైతివి
పెక్కువాయా మే నలసె - పెనుపండువలెల్లా ॥నన్నే॥

ఔనౌ నీ కౌగిటనె - ఆడుమన్న ట్లాడనో
కానుకలూ నారతులు - గావా నీకూ
పూని యెవ్వతె యింట నో - పొరలివచ్చితివో వీపు
కానరా దాగేవు **శ్రీవెం - కటనాథా** రచ్చలో ॥నన్నే॥

**1.** పల్లవిలోని రెండవ పాదం B.No.11658లో లుప్తం కాగా B.No.11657లో లభ్యమైనది. B.No.11658 లోని 32 సంకీర్తనలు B.No. 11657లో లభ్యమైనాయి. ఈ వివరాలను అనుబంధం-2లో అందించుటయైనది.

ఈ వ్రాతప్రతి B.No.11657 (D 459) శీర్షిక 'సంగీతం క్షిత్రియ పదాలు' గా పేర్కొన్నారు. కాని పరిశీలన తరువాత ఇవి కీర్తనలుగా తేలినది, ఇవి క్షేత్రయ్య పదాలు కావు, పొరబాటున ఇట్లు పేర్కొనుటయైనది. (వే.ఆ.)



B.No.

## 57. నామనసువంటిదే నీమనసైతే

రాగం: ముఖారి
తాళం: అట

నామనసువంటిదే-నీమనసైతే నా-నోముఫల మీడేరురా, అదిగాక
వేమారు చెరకున పండుబండినయట్లా-వేడుక యినుమడించురా వోరి వరద
॥పల్లవి॥

ఊరకె వుండక - గోరనేమి వ్రాసినా-నీ రూపుగానే నిలుచురా, నే
నేరితో ముచ్చట - లాడబోయినా నీ-పేరే ముందు(గా) వచ్చురా
ఏరా కన్నుగూర్కి - మేలు కాంచిన నీ-చేరువ నుండి నట్లుండురా
యీరీతి నా మోహమిది నీకే తెలుసును-యేరితో విన్నవింతురా వోవరద!
॥నా మనసు॥

మేడ యెక్కుచు నా-నీడ జూచిన నీవు-కూడా వచ్చినట్లుండురా, సుతి
గూడి నిన్ను-పేర్కొని పాడినా నీవు-జోడుపాడి నట్లుండురా
ఆడినమాటలకు-ప్రతిధ్వని నీవు-ఆడినయట్లు వుండురా
యీడులేని వలపు-యిది నీకే తెలుసును-యేరితో విన్నవింతురా
॥నా మనసు॥

వినరా యెప్పుడు నాపె నీ కౌగిటిలోన-పెనగొన్నయట్లా వుండురా
ననబోటివారెల్ల-నిను నా పతివన-విన సంతోషమయి వుండురా
మనమున **పెరుందేవి-వరద** రతులయందు-యెనసినయట్ల వుండురా
యెనసి నా తమి రహస్య-ము నీకే తెలుసును-యేరితో విన్నవింతురా
॥నా మనసు॥

# 58. నిండు దొరవౌదువు నీ గుణము మేలు

రాగం: కేదారగౌళ
తాళం: రూపక

నిండు దొరవౌదువు-నీ గుణము మేలు-నిన్ను నమ్మవలెబో
పండిన మామిడిపై చిలుకవలె-పచ్చిదేర నేలతిరిగేవయ్య ॥పల్లవి॥

వనిత కొండంత - వలపుతో నీ-వరుసకు కాచుకుండగా
చినుకు చీకటిపొద్దున-యీ వేళ-చెలితో నవ్వేవయ్య
మనసార నిప్పువంటి-బాస-మగువకు నిచ్చివచ్చితి
వనుదినమును-కోవిలవలె-ఆడనీడ నేల తిరిగేవయ్య ॥నిండు॥

యింతి సముద్రమువంటి-తమకాన-యెదురెదురై చూడగా
నింత పొద్దున-ఎవ్వతె బిలిచేవయ్య
వంతుదీర తాచు-పామునంటి దే-వర మీద ఆనబెట్టితి
వంతుకు వాసికి-జుంటియీగెవలె-వాడవాడ నేల తిరిగేవయ్య
॥నిండు॥

చెలి చుక్కలన్ని-కోరికలై-చిత్తము నీకిచ్చుకుండగా
పొలసి ముచ్చిమి-పొద్దున యీవేళ-పూబోడి గలసేవయ్య
కలికి **శ్రీవేంకటనాథ** నన్ను-గారవించి రతుల గలసితివి
కొలఁకులనీడ రాయంచవలె-కోడెకాడ! యేల తిరిగేవయ్యా ॥నిండు॥

ఈ సంకీర్తన సంపుటం 10లో 106వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 18)లో ఈ సంకీర్తన రాగం కేదారగౌళ. (గంధం)

## 59. నిన్నరాతిరి సుద్ది ని న్నడుగవలెనా

రాగం: ముఖారి
తాళం: జంపె

నిన్నరాతిరి సుద్ది – ని న్నడుగవలెనా
కన్నెరో! నీ పతి మాకు – కతలుగా జెప్పెను ॥పల్లవి॥

పేరున చెలి రమ్మనుచు – ప్రియుడు బిలిచెనో, లేక
చేరబోతె వోయనిన – సిగ్గు బడితివా
సారెకును నీవు తలుపు – వార సేసుక బిగ్గె
తీరుటకు చెయిపట్టి – తీసు టదిలేదా ॥నిన్న॥

పడతీ! నీ నాయకుడు – బలిమి బట్టెనో లేక
వొడబడితివో యనిన – వూరకుంటివి
యెడగలిగి నీవు నన్ను – యెడగుబ్బపాలిండ్లు
తొడికీ తన తొడలపై నిడు – కొనుటది లేదా ॥నిన్న॥

కలికీ! **గోపాలుడు** – కౌగిలించెనో లేక
అలముకొంటివో యనిన – యదలించితివి
అల మరునికేళి నె – య్యముమీర శయ్యపై
చెలగీ పరిపరిగతుల – మెలగుటది లేదా ॥నిన్న॥

## 60. నిన్న వెతకి పోయె ని న్నొకతె

రాగం: గౌడిపంతు
తాళం: అట

నిన్న వెతకి పోయె - ని న్నొకతె
యెన్నిమారులైనా నీ - యింటివద్దికి వచ్చి ॥పల్లవి॥

పులకమేనితో - బుసకొట్టుతా నిన్ను
కలసె తత్తరపు - కాకతోను
వలపు రేచుకొనె - వచ్చి నీ విడిదిలో
అలుకుడుగానక - అసురుసు రనుకొంట ॥నిన్న॥

పడకిల్లు జూచి అ - క్కడ నిన్ను గానక
సుడిబడి పానుపుపై - సొరుగుచును
అడుగడుగుకు చప్పు - డాలకించి యాలకించి
కడవలేని యాసల - గాచి యుండియుండి ॥నిన్న॥

చెలినంపి నీ రాక - తెలిసి పొంగుచు వచ్చి
తలపు మిగిలి సం - తసమునను
కిలకిల నవ్వుచు **శ్రీ - కృష్ణగిరీశ,** నిన్ను
కలసి యున్నయట్టి - కలికి గాబోలు ॥నిన్న॥

## 61. నీకు నోరా మరి నీవు చేసినపనికి

రాగం: కాంబోది
తాళం: జంపె

నీకు నోరా మరి - నీవు చేసినపనికి
ఆకెగాగా తాళె - గాక ఆవేళ ॥పల్లవి॥

తమిరేగి మైనిండ - దట్టమై పులకలు
గుమిగూడి చిరుచెమట - గురియగాను
రమణి కడునాసపడి - రతికి నిను బైకొంటె
తెమల కావలిమోము - తిరుగుదురెవోయి? ॥నీకు॥

కళలుబ్బి మేనెల్ల - గంపింపగాను
(తలపుల) దడవుచును - దైన్యమొదవగాను
కలికి తానావలి ప - క్కకు వచ్చి పెనగినను
బలిమి మై బోరగిల - పవళించదగునా? ॥నీకు॥

పడతి నీ వీపుపై - పవళించి గళము ము
ద్దిడుచు చక్కిలిగింత - లిడుచు చెనకి
వొడబరచి నినుగూడి - వుపరతిని **శ్రీకృష్ణగిరి**
వొడయ యిటువంటి సఖి - నుడికించ దగునా? ॥నీకు॥

## 62. నీకె తగునయ్య మా నెలత

రాగం: కేదారగౌళ
తాళం: జంపె

నీకె తగునయ్య మా - నెలత
గోకులాంబుధిరాజ - గోవిందరాజ! ॥పల్లవి॥

బెళుకు నెమ్మేనురా - పిడికెఁడే కౌనురా
నిలువెల్ల నపరంజి - నిగ్గురా
యెల మించు దొరకెరా - యెంత గరకరికరా
కులుకుగుబ్బలరాజ - గోవిందరాజ! ॥నీకె॥

గొప్పకన్నులదిరా - కొదమ చన్నులదిరా
చెప్ప జూప రాని (మంచి) - చెలువరా
కప్పురఁపు నగమురా - కస్తూరి మృగమురా
కొప్పునీటులరాజ - గోవిందరాజ! ॥నీకె॥

క్రమమెంత యెరుగురా - కలికి క్రొమ్మెరుగురా
రమణిమాత్రమె కాదు - రామరా
రమణీయవాణిరా - రతుల సురతాణిరా
కొమరుసేఁతల రాజ - **గోవిందరాజ!** ॥నీకె॥

## 63. నీకే చెల్లు నాపెకే నిక్కముగా జెల్లు

రాగం: బిలహరి
తాళం: అట

నీకే చెల్లు నాపెకే - నిక్కముగా జెల్లు
ఏకాంతైనా పతి - నింతగా చేసినదా ॥పల్లవి॥

అత్తువో పందె మోడితివో - అమ్ముడుబోతివో
మొత్తమి జీత మందితివో - మోచే వాపెను
అత్తి వెల యిచ్చెనో - అరణాన దెచ్చెనో
యిత్తరి యెదనెక్కుట - యిల్లాలికి దగునా ॥నీకే॥

గురువో నీ దేవరో - కోరి నుడిగే మంత్రమో
బెరసే యేలికో ఆపె - పేర గైకొంటివి
హరి నిన్ను రక్షించెనో - ఆస నిన్ను గడించెనో
ధరలోన నీ మేనెల్ల - తన ముద్ర వేసునా ॥నీకే॥

వలపడితో దక్కితో - వారక మందితివో
తలకొన్న జిగురువో - తగిలితివో
పొలపౌ **అలమేల్మంగ - బూని శ్రీవేంకటనాథ**
ఇల (నీ) పంపుగొనే యీకె ని - న్నింత చేసునా ॥నీకే॥

# 64. నీ పాపము నీవేమి సేతువు నే జేసినట్టి

రాగం: పంతువరాళి
తాళం: ఆది

నీ పాపము నీవేమి సేతువు - నే జేసినట్టి నా పుణ్యమింతె
దాపుగా నిను జూడు మనంటివా - తగులుపడు మంటివా
॥పల్లవి॥

యిరవుగా మోహించుమంటివా - యీ విరహాగ్ని పుట్టుమనంటివా
పరితాపము లెమ్మనంటివా - పొరలాడుమంటివా
తరుచై దాహము గమ్మంటివా - తబ్బిబ్బులాడమనంటివా
శిరసు నొవ్వి పట్టుమనంటివా - చింతతో నుండుమంటివా
॥నీ॥

అన్నము నన్ను విడుమంటివా- అన్ని రుచులు మానుమంటివా
వన్నెలు బెట్టకు మనంటివా - వగల వేగుమనంటివా
వున్నమాట లొల్లకుమనంటివా - వొడలు చాలా చిక్కుమనంటివా
కన్నుల నీరు నించుమనంటివా - కన్నవారి విడువుమనంటివా
॥నీ॥

చెప్పి చెలిని బంపు మనంటివా - సిగ్గులు విడు మనంటివా
తప్పక యింటికి రమ్మంటివా - తమకించుమంటివా
వొప్పులాడి **అలమేలుమంగ - వొడయ శ్రీవేంకటేశ**
అప్పుడె నన్ను కలయుమంటివా - అట్టె పాయక వుండుమనంటివా
॥నీ॥

## 65. నీవు గాcగా నేను గాcగా నేటి కాయ బోయను

రాగం: కేదారగౌళ
తాళం: అట

నీవు గాcగా నేను గాcగా
నేcటి కాయc బోయను
మీ వంటి చులుకనివారము మేమైతే
మేటైనంతలేసిపనులు నేcడౌను ॥పల్లవి॥

మంచిగందము నెఱపూcత పూసుకొని
మావాడ కాతcడు రాcగా పోcగాc జూచి
పొంచులు మా యింటి పంచ నుందువట
బోగాలవారమటే
ఎంచనేటికి తప్పు నీ మగcడైతే
యిలు వెళ్ళకుండ నరికట్టుకొని వల
పించవలెcగాక వూరివారిమీcద
పొంచు లుండవచ్చునా వో చెలియ ॥నీవు॥

ఎమ్మెకాc డాతcడు మా వీథి నిలుచుండి
యెవ్వరితోనో మాటలాడcగా విని
కొమ్మరో! చూపెట్టుకొని వుందువట
గుట్టు విడిచివున్నామా
అమ్మరో! ఆతcడు నీ మగcడైతే
ఆన లిడుకొని వుండవలెc గాక

దిమ్మరికత్తెవై మా యింటిచుట్టూ
తిరుగులాడ నాయమా ॥నీవు॥

నాయముగా **అలమేల్మంగ వేంకట**
**నాథుఁడు** ననుఁగూడి నవ్వినంతలోనే
వోయమ్మ నేఁజెల్ల వూర నాఁట చాట
వున్న పనులవారమా
పాయక ఆతఁడు నీ పతియైతే పక్క
పవ్వళించి వుండవలెఁ గాక
కాయని కాపులు పూయని పూతలు గట్టి
కాపురాలు గుత్తగొందురటె ॥నీవు॥

ఈ సంకీర్తన అన్నమాచార్య చరిత్ర పీఠిక (2001), పుట 111 – 112లలో ఉదాహృతం. (గంధం)



తమిళనాడు తిరునెల్వేలి సమీపంలోని కృష్ణాపురంలోని వెంకటాచలపతి ఆలయంలో తాళ్లపాకవారివిగా ఇటీవల గుర్తింపబడిన శిల్పాలలో మిక్కిలి సుందరమైన శిల్పమిది. పెదతిరుమలయ్యది కాదగును. (వే.ఆ.)

## 66. (నెలత వుప)రతిసేయు నిబ్బరమున

రాగం: కేదారగౌళ
తాళం: అట

(ఈ పాట, మరొక పాట లోపించిన పత్రమున నుండవలెను)

(నెలత వుప)రతిసేయు నిబ్బరమున
(కలికితనములజాడ –గనగ నెటులుండె) ॥పల్లవి॥

తొలిచరణము లుప్తము ॥నెలత॥

గట్టిగుబ్బలపాదు – కదిలి కద లాడగా
పెట్టున్నముత్తేల –పేరు లూఁగా
చిట్టకపు సేతల – చెలియ నటించగా
మట్టుగా అపరంజి – మణిగినట్లుండె ॥నెలత॥

కొండికపాయపు నడుము – గునిసిగుని శాఁడఁగా
మెండుగా గళరవము – మెరయగాను
నిండువేడుక **శోభనాద్రీశు** – నెమ్మేన
పండుజిగురున దగులు – పక్షివలెనుండె ॥నెలత॥

ఈ పాట ఇంతమాత్రమే లభ్యము. పల్లవి, తొలి చరణము, లుప్తమైన పత్రమున నుండబోలును. లేదా, యిది రెండు చరణమల పాటయో కావలెను. రెండు చరణాంతములందు గల 'నెలత వుపరతిసేయు నిబ్బరమున అను వ్రాతను బట్టి పల్లవి ఆరంభము గుర్తింపబడెను. పాటలోని భావసంవాదమును బట్టి పల్లవి రెండవ పాదమును పూరించితిని. తుది చరణము మూడవ పాదమున గల 'నిండు వేడుక' , 'అండువేడుక' కాదగును. అండుకొను, అండుకాచు మొదలగు ప్రయోగములు తాళ్లపాకవారి సాహిత్యమున గలవు. (వే.ఆ.)

## 67. నేను మంచిదాన గాగ నీ తప్పు గాచితి

రాగం: పంతువరాళి
తాళం: ఆది / (దరువు?)

నేను మంచిదాన గాగ – నీ తప్పు గాచితి గాకా
మానునా తక్కిన యింతి – మదనగోపాలుడా ॥పల్లవి॥

వెంట వెంట దిరుగుచు – వినయమె యొనరించి
కంటి మచ్చిక సే – యనే, మనసౌనె ॥నేను॥

మెచ్చుపొగడేవని – మేలములకు నే
వెచ్చనవుదునని – వెరపౌగాని ॥నేను॥

ఆటల **శోభనగిరి** – యయ్య నింకొక్కపరి
మాటున గూడనె – మనసౌనె ॥నేను॥

గాటంపు **చెంజి వెం – కటరాయ**ని బలు
కూటములకు నే – కొంకె గాని ॥నేను॥

కంటి మచ్చిక = కనుకలి అనే అర్థంలో కాబోలును! ఈ పాట "తాళ్లపాక సంకీర్తనలు" (తి.తి.దే ప్రచురణ, 2022)లో కలదు. సంకీర్తన రచన అందు బాగున్నది కానీ, ఇందు కలగలుపున్నట్లున్నది. రెండు ముద్రలుండుట ఈ భావమునకు కారణము. (వే.ఆ.)

## 68. నేయమా నను నేచను

**(74 తాళపత్రం)**

కాంబోది - జంపె తాళం

బాల నిన్నటిరేయి ॥పల్లవి॥

**(75 తాళపత్రం)**

.....?.....?...:
నేయమా నను నేచను ॥పల్లవి॥

(వ్రాతప్రతులలో కాంబోది - జంపె తాళముతో 'బాల నిన్నటి రేయి'; 'నేయమా నను నేచను' అను ఈ రెండు సంకీర్తనలు ఒకే రాగతాళములతో ఒక సంకీర్తనగానే ఉన్నది)

ఈ రెండు పాటలూ విలంబగతిలో, ద్విపద వికారము లనదగు రీతిలో సాగు వింత తీరుగలవి. ఇవి రెండునూ లకార ప్రాసతో గూడిన ఒకే విస్తృత సంకీర్తన రచనగా వ్రాతప్రతిలో కలదు, కానీ ఇందు 1. జాలిబడి...చెలులు, 2. నేయమా నను నేచను...చెలులు అను రెండు వాక్యాంశములునూ విడి విడి పల్లవులుగా గుర్తింపబడినవి. లకార ప్రాస గల ఈ పదరచనలో, 'గ', 'డ', ప్రాసాక్షరములు గల మరి రెండు చరణములునూ చేరినవి. పరిశీలించి చూడగా ఇవి దేశి మాత్రా ఛందస్సులో పాదానికి 5+5+5(3) కానీ లేదా 20 కానీ మాత్రలు చొప్పున పడునట్లుగా, తెలుగు యతిప్రాసలతో, పాడుకో దగునట్లుగా ప్రయోగాత్మకముగా సాగిన రచనలేమో అనిపించుచున్నవి! (ఉదా: "శ్రీ జాహ్నవీ గంగ చిత్తమున దలచి...రాజితంబుగ విఘ్నరాజునకు మ్రొక్కి..ప్రతి పాదమున నడిమి గీత తెలుగు యతిస్థానమును గుర్తించునది. గీత లేనిచోట సంస్కృత విరామము నూహించునది. చుక్కలు మాత్రా కాలము పొడిగింపునకు)

ఇది మొత్తము ఒక పాటయో, శిథిలమైన రెండుమూడు పాటల కలగలుపో కూడా కావచ్చును(?) నేను చూచిన మరియొక ప్రతిలో "నేయమా నను నేచను" అనెడి పల్లవితో గల పదరచనయూ కానవచ్చినది. దీని ప్రసిద్ధిని గూర్చి ఇంకనూ పరిశీలింపదగును. "నానావిధపదములు", "వేంకటేశ పదములు" అను శీర్షికలతో గల యీ వ్రాతప్రతి 1958లో నేను వెల యిచ్చి తెప్పించుకొన్నది. ఈ సంకీర్తనము వేంకట ముద్ర లేని శ్రీకృష్ణ పర్యాయముద్ర మాత్రమేగల, ప్రసిద్ధి పడసిన తాళ్లపాక చిన్నన్న గారి ఉషా పరిణయ కథాసందర్భము గలిగిన పదమే కాబోలును. (చూ. నా రసమయి వ్యాసము).

దీని నిక్కడ ఒక్క పదముగానే చూపుచున్నాను. (వే.ఆ.)

రాగం : కాంబోది

తాళం : జంపె

నేయమా నను - (నేచను), తన్ను

పాయలే, పాయలే, - పాయలే నని చెప్పుడీ, చెలులూ

(పాయలే ననిచెప్పుడీ) ॥పల్లవి॥

బా(లా) నిన్నటి రేయి - ప్రాణేశు కలలోన

లాలితంబుగ గూడి - '(లలన!) పో విడువ' ననే

మేలు(కొ)ని పొడ గాన లేక, వాకిలి(దీ)సి

లోలాక్షి (య)టు దివ్వె దెచ్చి,

మూలామూలల వెదకి - ముగ్ధ తన ప్రాణేశు

డేలకో పొడసూప - డేమి సేయుదు ననుచు,

జా(లీ) బడి మదిలోన - కీ(లూ) వదలిన బొమ్మ

ఆలాగు నే నుంటినే చెలులూ! (నే

నా లాగునే ఉంటినే) ॥నేయమా॥

చెలియ తన ప్రాణేశు – చిత్రఫలకముమీద

అలిగి నట్లే వ్రాసి – (పలుక వేలా) యని

పలికింతు గద్దింతు – పలుక వని కోపింతు

పలుమారు వెఱ గందుచూ

అలసి వేసటబొంది – యక్కటా వుసురనుచు

సొలసి దిక్కులు చూచి – సుడివడ్డ నా ప్రేమ

కలగుచు మదిలోన – కన్నీరు దెచ్చుకొని

కలవరించుచు నుంటినే (చెలులూ

కలవరింపుచునే వుంటినే) ॥నేయమా॥

వలపు కొలదులు నిలుప – (చల) సారె(లూ) గావు

వలపు మాటలు జెప్ప – పలుకు జిలు(కా) గాదు

వలచి వలపించు (నా – చెలువుండు) రాకున్న, నేమి సేయంగ గల

దెల్ల వారీ వలపు – కొల్లబో నున్న న

న్నలయించి యేల రాడే? న

న్నలరించి యేల రాడే! ॥నేయమా॥

మగువరో వినవమ్మ! – అగపడ్డ ఒకనాడు

(సగము తములపు జిలుక – సతికి) నోటికి నిచ్చి

సగము తమలపాకు – మొగము మొగమున (జేర్చి)

(నగధరుం డేమొకో) – మగతనము పాడియును

(నొగి జూప కేల రాడే? పలు – వగల వేసాలవాడే! ॥నేయమా॥

నా డెరుగ లే నైతి –(న)ట పంతములచేత,

(వేడికోలే మిగిలి) – వీగిపో బాలాయ,

(నేడేడు జన్మల) కాదు(పుట్టువు నిచ్చి – నాడుగా) దైవము!

(నేడెట్టు వేగుదు – నెవరి నర్థింతునే) చెలులూ?॥నేయమా॥

చెలికత్తె చేతనే – చెప్పం పుదునో, లేక

పొలతి! నే తలపోసి – పోదునో, పోయినను

పలుకునో పలుకడో – పలుకకున్నా మరి ప్రాణాలు నిల్వవు

అలుక కొరగా దమ్మ! – ఆడువారికి నింక

అలిగి విభులను బాసి – (య)ట్లుందురో గాని

తలచి తలచుక గుండె – తల్లడింపుచు నుండ

(నేలె నను) **శ్రీకృష్ణుడు** చెలులు (?) ॥నేయమా॥

## 69. పతిమాత్రమా నా పాలి దైవమతడె

రాగం: సౌరాష్ట్ర
తాళం: జంపె

పతిమాత్రమా నా - పాలి దైవమతడె
అతని కిచ్చకములె - ఆడేనింతె కాక ॥పల్లవి॥

నీటున తానె అన్నియు - నేరవలె నింతె కాక
మాటలాడవచ్చునా - మగవానిని
తేటచూపులనె - తెలుసుకోవలె గాని
తాటించి జంకించ - తగునా యిల్లాలికి ॥పతి॥

వలపులనే నా - వద్దికి రావలె గాక
యెలయించవచ్చునా - యేలినవానిని
తళుకు నవ్వులనె - దయరేచవలె గాక
చలపట్టదగునా - సరసురాలికిని ॥పతి॥

వాసివన్నెప్రియముల - వడి నలముటె గాక
గాసి సేతురా **శ్రీవేం - కటనాథుని**
ఆసలేని రతుల నోల - లాడే నింతేకాక
సేసినదెల్లా చెల్లునా - సేసుకున్నదానికి ॥పతి॥

## 70. పట్టకు పట్టకురా ఓరి రంగా

రాగం: శంకరాభరణం
తాళం: ఆది

పట్టకు పట్టకురా ఓరి రంగా – పట్టకు పట్టకురా, రంగ రంగా!
పట్టకు పట్టకురా ఓరి రంగా ॥పల్లవి॥

పూపపాయమురా మా వూ రల్ల – పులివిందలరా ఓరి!
పైపాటుగా వచ్చి రంగ! నీవు నన్ను – పట్టకు పట్టకురా ॥పట్టకు॥

ఈడ నే నటరా యిందరిలో నీ – కీడుగానటరా? నీ
యీడుదాననేరా వోరి! నీ – కీ డనే నటరా (జే)రి ॥పట్టకు॥

కోడెగుబ్బలు నీ గోటికొద్దీ జీ(రు–లాడి యాడకురా), వోరి రంగ రంగ! నిను
(వేడి వేడుదురా నన్నిట – గోడు గుడపకురా) ॥పట్టకు॥

తేనెలు చిందీరా మోవి పంట – దించకురా మొక్కేము, వోరి! నీ
దాన నింతేనా నా – తనువు నీ సొమ్ము, తత్తరపడకురా
ఓరి రంగ! తత్తరపడకురా ॥పట్టకు॥

నెలవంకలుంచకురా ముద్దుగారీ – నిద్దంపు చెక్కిళ్లను
**పులివిందల రంగ! సంబటూరయ్యవై** – పొందితి మేలురా
ఓరి రంగ రంగ! పట్టకు పట్టకురా ॥పట్టకు॥

## 71. పట్టరా దీవలపు పతులకును సతులకును

రాగం: శ్రీరాగం
తాళం: జంపె

పట్టరా దీవలపు - పతులకును సతులకును* ॥పల్లవి॥

కన్నుల నుండును వలపు - కానరాక మందమై
పన్ని పైకొని దిరుగు - భయ మెరుగక
వెన్నవంటిది మనసు - వెచ్చనైతే కరగు
యెన్ని విధముల తెలియ - దేటికో చెలియా ॥పట్టరా॥

దోసమెరుగదు వలపు - దొరతనం బెడరేచు
బాస యెరుగదు వలపు - బలిమి జెరుచు
త్రాసువంటిది మనసు - తగిలితే కుంగించు
యీసునకు మొదలైన - దెట్టిదో చెలియా ॥పట్టరా॥

కలిమి యెరుగదు వలపు - కడు యెమ్మెలై తోచు
చలువ వేడైతోచు - సరసమునను
యెలమి **శ్రీవేంకటేశ** - యిట్టె నన్ను గూడితివి, నిన్ను
దెలిసీ నన్ను దెలియ - దేటికో చెలియా ॥పట్టరా॥

* ఏక పాద పల్లవి, శిఖాపదం వంటి రచన. (వే.ఆ.)

## 72. పుట్టుభోగి వీ డలపుల కోర్వ డిక రావె

రాగం: కేదార
తాళం: ఆది

పుట్టుభోగి వీ డల – పుల కోర్వ డిక రావె
నెట్టన నీ పతి మారు – నేనే మొక్కేను ॥పల్లవి॥

తెలిమొల్ల మొగడ మె – ట్టెలగంటు పో
టుల రమణుమేనెల్ల – పులుపు లాయ
కలికి! నీ చనుగుబ్బ – గజనిమ్మపండ్ల కాఁ
కలగాని పాయదా కా – యంబు నొవ్వి ॥పుట్టు॥

పమ్మి పుప్పొడి నెరసు – పడి యెఱ్ఱనై కన్ను
దమ్ములను పెన్నీరు – గమ్మె నిపుడు
కొమ్మ! నీ పయ్యెద – కోకావి వొత్తవే
దిమ్మపడి కన్నులకు – తేటలౌ గాని ॥పుట్టు॥

పెలుచు లేయెండ బడ – బిట్టురికి నాయకుడు
తలకొన్న వగలచే – దప్పి బొరల
**అలమేలుమంగ వెంక – టాధీశు** వడదేర
నెలమి కపురపు విడె – మిపు డియ్యగదవె ॥పుట్టు॥

## 73. పెనగకురే మీరు యిక ప్రియముతోను

రాగం: కాంబోది
తాళం: జంపె

పెనగకురే మీరు యిక - ప్రియముతోను
తనకు మనసైన వేళనె - తలపు గలిగీని ॥పల్లవి॥

వలుచని అలుగని అలుక - వడిదీర్పవచ్చుగాని
వొలసీ వొల్లని వలపు - వొకరి వశమా
మెలసి నిద్రించు విభుని - మేలుకొలుప వచ్చుగాని
తెలిసిన నీవంటి విభుని - (తెలుపంగ?) వశమా ॥పెనగ॥

మనసు వలవని వలపు - మరచిపోవచ్చుగాని
మనసు గలిగిన వలపు - మరువ వశమా
వినవే ఆకటి ఫలము - విందుసేయవచ్చుగాని
(తనిసి) నీవంటి విభుని - (తమిరేచ వశమా) ॥పెనగ॥

పాయరాని చుట్టరికము - పట్టిపెనగవచ్చు(గాని)
గాయకపు టింతివలెనె - కలయ వశమా
వేయివిధమ్ములను **శ్రీ - వేంకటేశ్వరుఁ** డనంగ
సేయరానితన మెరిఁగి - సేయకుండ వశమా ॥పెనగ॥

ఈ సంకీర్తన సంపుటం 17లో 29వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 5)లో ఈ సంకీర్తన రాగం సామంతం. (గంధం)

# 74. పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా

రాగం: శంకరాభరణం
తాళం: అట

పొడగంటిమయ్య మిమ్ము - పురుషోత్తమా, మమ్ము
నెడయకవయ్య కో - నేటిరాయఁడా ॥పల్లవి॥

కోరి మమ్ము నేలినట్టి - కులదైవమా, చాల
నేరిచి పెద్దలిచ్చిన - నిధానమా
గారవించి దప్పిదీర్చు - కాలమేఘమా, మాకు
చేరువఁ జిత్తములోని - శ్రీనివాసుఁడా ॥పొడ॥

భావింపఁ గైవసమైన - పారిజాతమా, మమ్ము
చేవదేరఁ గాచినట్టి - చింతామణీ
కా(విం)చి కోరిక లిచ్చే - కామధేనువా, మమ్ము
తావై రక్షించేటి - ధరణీధరా ॥పొడ॥

చెడనీక బ్రదికించే - సిద్ధమంత్రమా, రోగా-
లడఁచి రక్షించే ది - వ్యౌషధమా
బడిఁబాయక తిరిగే - ప్రాణబంధుఁడా, మమ్ము
గడియించినట్టి **శ్రీవేం - కటనాథుఁడా** ॥పొడ॥

ఈ సంకీర్తన అన్నమాచార్య చరిత్ర పీఠిక (2001), పుట 21లో ఉదాహృతం.

అనునాసిక్య ఉచ్చారణతో 'కా(వించి)', 'కామించి' పర్యాయ రూపములని భావించవలెను, లేదేని ప్రాసభంగమగును. (కామించి అని వ్రాతప్రతి పాఠం)

-(వే.ఆ.)

## 75. మంచిదాన(వౌ)దు వూరకే మించ నాడకువే

రాగం: గౌడిపంతు
తాళం: అట

మంచిదాన(వౌ)దు వూరకే - మించ నాడకువే
కంచివరదు డాలాగువాడు - గాడు, అయినా నేను లోనుగాను
॥పల్లవి॥

నాయకు దున్నకడకు - రాయబారము నీ వంపగా
పోయిరాగా ఒక్క - తోయజాక్షి మాటాడగా
ఓయక్కా! రా తడ - వాయ నింతే గాని
ఆయన చెలిమి సేయడే, సందేహ-మాయనా, తెలుసుకోవే! ॥మంచి॥

నను నమ్మనిదానవు - నాకంటే మిక్కిలియైన
వనిత నంపగాను - వద్దని నే బొయ్యే నన్నంపు మని
నిను వేడుకొంటినా? అట్లైనగాని-యెనసి దూరు గట్టుకొంటినా? ఆయలే
ని న్ననరాదు నా నేర మిట్లా - నన గాదంటినా?
॥మంచి॥

వచ్చె గదవే నా విన్నపము - వల్లె నా **పెరుందేవి వరదుడు**
ఇచ్చె గదవే నీకు కౌగిలి - యితడే దేవు, డా మాట
నెచ్చెలీ! తార్కా - ణించవే వాడు నిన్నన
వచ్చునా 'వద్దు, రా - వద్దనరా' దని యెంచవే! ॥మంచి॥

## 76. మదము దొలికెడి యట్టి మంచి వయసున

రాగం: కాంబోది
తాళం: జంపె

మదము దొలికెడి యట్టి – మంచి వయసున మనకు
తుదలేని వేడుకలు – దొరుకు టెన్నడురా ॥పల్లవి॥

ఉదుటుచనుదోయి నీ – వురముపై దనివార
అదమి మోమున మోము – అలమి యలమి
వదలైన నీవితో – వాల్గన్ను జంకెనలు
వొదవ నీమీద నే – నొరగుటెన్నడురా ॥మదము॥

కలికితనమున నాదు – కపురంపు తమ్ములము
కులికి నీ వాతెర – గుమ్మరించి
పలచనగు గోళ్ల నీ – పగడంపు మోవి నొక్కి
చెలువముగ నునుగంటి – సేయు టెన్నడురా ॥మదము॥

గరగరని కురులలో – కస్తూరి వాసనలు
విరులతావులతోడ – వీవగాను
**తిరువేంకటాచలా – ధిపుడ**ని నిను గూడి నే
నరమరచి సదమదం – బగుట యెన్నడురా ॥మదము॥

ఈ సంకీర్తన సంపుటం 5లో 54వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 9)లో ఈ సంకీర్తన రాగం సామంతం. (గంధం)



గరగరని కురులలో - కస్తూరి వాసనలు
విరులతావులతోడ - వీవగాను
తిరువేంకటాచలా - ధిపుడని నిను గూడి నే
నరమరచి సదమదం - బగుట యెన్నడురా

## 77. మాటల మరపున మనసు నిలుపలేక

రాగం: కేదారగౌడ
తాళం: త్రిపుడ

మాటల మరపున - మనసు నిలుపలేక
నాట కౌగిలించితేను
వాటంపు చనుగుబ్బపోటున గంధంపు - నీటు చెదరునేమో! అల్లది చూచి
బోటి బెదరు నేమో! వోయీ ॥పల్లవి॥

ఇందేల వస్తివో యయ్యా? - ఇందువదన చేతి
నిందల కోర్వలే(ము) - (నీ) రెండుమాకుల (నడిమి)
సం(దూన) జొరబోము, (అ)ది మాకు
పొందూ గాదని మొక్కేమూ, వోయి
యిందేల వస్తి వో అయ్యా! ॥మాటల॥

బేసబెల్లితనాన - మోసపోయినచోట
వేసాలు వేయగాను - ఈ సుద్దులన్ని,
పూస గుచ్చినరీతి భాసురాంగి వినీనె, తలుపు బిగ్గె
మూసి, రాకు పొమ్మనీనె, మిక్కిలి వేడి
బాస లిమ్మనీనె ఓయీ! ॥మాటల॥

బలపట్టుగా **నహో-బలరామ** రతి నన్ను
చలపట్టి యేలితివి - గెలుపాయ నీదె, కోకిలవాణి యింటికి
చెలిమి చేసుక పొమ్మి, అల్లది వింటె
కలియకపోదులే సుమ్మి ఓయీ! ॥మాటల॥

రెండేసి చరణాలలో సాగిన యీ పాట, సంకీర్తనములవలె గాక యక్షగానములలోని దరువుల రీతిని పాడుకోదగినట్లున్నది. (వే.ఆ.)

## 78. మేలుగావలెనే వో మెలతా

రాగం: కేదారగౌళ
తాళం: అట

మేలుగావలెనే వో – మెలతా
చాల నూరించు నీ జ – వ్వనమ్మునకు ॥పల్లవి॥

మొద లేరుపడి సన్న– మోసులెత్తగఁగట్టి
తుద లొకించుక చూపి – తోరములై
వుదుటులై మెరుఁగారు – వుక్కుపట్లై
కదిసి గిట్టాడు నీ – గబ్బిగుబ్బలకు ॥మేలు॥

తళుకులై వీనుల – తారసిలి మిగుల
బెళుకులై తెలుపుమించి – వెడదలై
కెలకుల నునుకెంపు – గీలుకొని
కలకల నవ్వు నీ – కన్నులకు ॥మేలు॥

తావి బెరసి మంచి – తీవి జెంది
కావించి[1] మిగుల – కరిగి చల్లనై
వేవేలు విధముల – **వేంకటపతి** నౌ నా
భావము దనియించు నీ – మోవికిని ॥మేలు॥

**1.** కావించి అనుట కామించి అనుటకు; చూ. "కావించి కోరికలిచ్చే" సం. 51, తాళ్లపాక సంకీర్తనలు. వీరి సాహిత్యములో 'వీ', 'మీ' లకు ప్రాస చెల్లునని తలపవలెను. (వే.ఆ.)

## 79. మేలురా నీకు మేలెంచి, బ్రహ్మ

రాగం: కేదారగౌళ
తాళం: అట

మేలురా నీకు – మేలెంచి, బ్రహ్మ
వ్రాలు వ్రాసెను వనితకు – మేలురా మేలురా ॥పల్లవి॥

నిండగు నీ మేలు – నీ యాన గదరా
కొండుక ముద్దుగుమ్మ – కు యేండ్లు పంద్రెండురా ॥మేలురా॥

అందని మాని – పండురా! వో జాణ!
అందితే లెస్స – వుండురా ॥మేలురా॥

జవ్వనము నీ పాలు – రా కోమలి
(మవ్వంపు) జవరాలురా, వోరి – జాణ! మేలురా మేలురా ॥మేలురా॥

చేసిన పుణ్యము – సిద్ధించె గదరా
వాసివన్నెలుగల – వనితకు నీ మాటవాసిరా ॥మేలురా॥

గుబ్బలు పట్టెడేసిరా – వోరి జాణ!
అబ్బితే మాట – వాసిరా, మేలురా మేలురా ॥మేలురా॥

**తిరుమలపురిరాయ** – దృష్టించి చూడరా
దొరకరానివస్తు విదె నీకే – దొరకెరా ॥మేలురా॥

వోరి నీవంటి – దొరకురా
వోరి జాణ! నీకె – దొరకెరా ॥మేలురా॥

ఇది రెండేసి పాదాలుగల ఏడు చరణాలతో, పల్లవితో గల చమత్కార పదము. ఇది అనంతరకాలపు జావళీలవంటి శృంగార రచనలకు మార్గము చూపిన తాళ్లపాకవారి రచనగా భావింతును. ఇట్టి ప్రయోగములు ఈ రచనలో మరికొన్ని గలవు. (వే.ఆ.)

# 80. మేలే యిన్నియూ నా మీద మోపేవు

రాగం: భైరవి
తాళం: ధ్రువ

మేలే యిన్నియూ నా - మీద మోపేవు
వాలాయము నిన్ను మోచి - వచ్చినదె కాదా ॥పల్లవి॥

కన్నులేలా యెఱ్ఱనాయ - కలికీ
పన్ని కస్తూరి నాచేత - పతికి అంపవా
మిన్నక బుసకొట్టుతా - మెరసేవేల యన్నిటా
యిన్నిటా అతనికడకు - యెడతాకించగానెపో ॥మేలే॥

చెక్కులేల చెమరించె - చెలియా
అక్కడా నీ పతికడకు - అంపగానెపో
పొక్కె నేలె నీమోవి - పొలతీ
నిక్కి వేడి మాటలు - నీ వాడుమనవో ॥మేలే॥

కొప్పేలా విడజారె - కోమలీ
ముప్పిరి నీ పతికి నీవు - మొక్కమనవా
యిప్పుడబ్బె **శ్రీవేంక - టేశు** పొందులు
అప్పుడె అతని గూడి - అలరితి వన్నిటానూ ॥మేలే॥

ఈ సంకీర్తన సంపుటం 17లో 133వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 22)లో ఈ సంకీర్తన రాగం భైరవి. (గంధం)

## 81. లాలనుచు నూచేరు లలన లిరుగడల

రాగం: శ్రీరాగం
తాళం: జంపె, లాలి

లాలనుచు నూచేరు – లలన లిరుగడల
బాల **గండవర గో – పాల** నినుఁ జాల ॥పల్లవి॥

ఉదుటుగుబ్బల సరము – లుయ్యాల లూఁగ
పదరి కంకణరవము – బహుగతుల మ్రోఁగ
వొదిగి చెంపల కొప్పు – లొక్కింత వీఁగ
ముదురు చెమటల నళిక – ములు తొప్పఁదోఁగ ॥లాలి॥

సొలపు తెలిగన్నుఁగవ – చూపు లిరువంక –
మలయు రవళులకుఁ బలు – మాఱును బెళంక
కొలఁది కోవిల గములు క్రోలు మదనాంక –
ములఁ గ్రేణిసేయు రవ – ములు వడిఁ దలంక ॥లాలి॥

సరసపదములు జంగ – చాఁపుచేఁ బాయ
గురులీల మీఁగాళ్లఁ – గుచ్చెళ్లు రాయ
కరమూలముల కాంతి – కడుఁజాయఁ జేయ
సరస నురుకుసుమవా – సన లెదురు డాయ ॥లాలి॥

కొలఁది నునుమేను లత – కూన లసియాడ
మెలఁకువతొ నొకరొకరి – మెచ్చి సరిగూడ
తలలూఁచి చొక్కి చి – త్తరుబొమ్మ లాడ
అలరి యెల్లరు మోహ – నాకృతులు చూడ ॥లాలి॥

లలిత తాంబూలరస - కలితంబులైన -
తళుకుదంతములు కెం - పులగుంపు లీన
మొలకవెన్నెల డాలు - ముసురుకొని తోన
చెలcగి సెలవుల ముద్దు - చిఱునవ్వు లాన ॥లాలి॥

మలయమారుత గతులు - మాటికిc జెలంగ
పలుకుcగపురపుతావి - పై పై మెలంగ
బలు గానలహరి యిం - పుల రాల్గరంగ
బలసి వినువారి చెవి - బడలిక దొలంగ ॥లాలి॥

లలనా జనాపాంగ - లలితసుమచాప
జలజలోచన దేవ - సద్గుణకలాప
తలcపులోపల మెలcగు - తత్త్వప్రదీప
భళిర **గండవరేశ** - పరమాత్మరూప! ॥లాలి॥

ఈ లాలిపాటను శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తంజావూరు తాళపత్రముల నుండి కాపీ చేయించుకున్న తమ వ్రాతప్రతి (1925) నుండి సేకరించినది. అన్నమాచార్య చరిత్ర పీఠిక (1949) లో (పుటలు 59 & 60) పరిష్కరించి ప్రకటించి వ్యాప్తికి తెచ్చినది. ఈ వ్రాతప్రతి నకలునే నేను సంపూర్ణముగా (89 పాటలు గల) 13-07-1958లో వెలకు తెప్పించుకొంటిని. (వే.ఆ.)

## 82. వనితకు నీమీది వల పెట్టిదో కాని

రాగం: ఘంటా
తాళం: అట

వనితకు నీమీది – వల పెట్టిదో కాని
యెనయక కలనైనా – నేమరదయ్యా ॥పల్లవి॥

నిదురబోయిపోయి – నెలత కలవరించి
అదన నీకెమ్మోవి – అడుగునయ్యా
గుదికొన్న పూబంతి – గోరనొక్కుచు బిట్టు
అదరి నొవ్వదుగద – అనునయ్యా ॥వనిత॥

గారవమున నన్ను – పేర బిలువవచ్చి
కూరిమి నిను బే – ర్కొనునయ్య
సారెకు మము నెక – సక్యమాడుతా వచ్చి
కోరి నిన్ను రా – కొట్టునయ్య ॥వనిత॥

చెలియ విడియము – సేసి తానె (వచ్చి)
అల తమ్ములము కొ – మ్మనునయ్య
**అలమేలుమంగా వేంక – టాధీశ** కూడితివి
అలరి మూడుమూపు* – లవునయ్యా ॥వనిత॥

* అలరి మూడుమూపులు = ఆధిక్యమునకు సూచన. (నానుడి) (వే.ఆ.)

# 83. వరుసవంతుకు వచ్చీనీ, యీపె

రాగం: యెరికలకాంబోది
తాళం: రూపకం

వరుసవంతుకు - వచ్చీనీ, యీపె
గరిమె నిన్ను వెల- గా గైకొన్నదే తాను ॥పల్లవి॥

తరుణి నిన్నేటికి - తరువులబెట్టీని
మరుడు అంపిన - ముద్రమానిసే తాను
సరసాలు నీకేల - సారె నేర్పవచ్చీని
అరుదైన వలపులకు - అయ్యవారా తాను ॥వరుస॥

కలికి నీకేటి (కి?) క - తలు చెప్పవచ్చీని
యిల తమి నుపదేశ - మిచ్చీనె తాను
వలపు చూపుల బొ - మ్మల జంకించీని
యిలలో ఈ విద్యలకు - యేలికా తాను ॥వరుస॥

**శ్రీవేంకటనాథ** నిన్ను - చేరి కౌగిలించీని
ఆవటమైన - నావంటి యిల్లాలా తాను
వోవరి లోపల నీ - వురము పైకెక్కీని
కావరాన జలరాశి - కన్యకా తాను ॥వరుస॥

## 84. వలపె గండమాయ నీ వనితకు

రాగం: గౌళిపంతు
తాళం: అట

వలపె గండమాయ నీ - వనితకు
తలచవు దోసము - తగిలీ సుమ్మీ ॥పల్లవి॥

కొండలపై పెనువాన - గురిసినరీతి, చను
గొండల కన్నీటివాన - గురియగాను
వుండుండీ పాన్పు మీద - వొరగి కన్నుమూసిన
గుండె ఝల్లుమని ఆడు - కోలు దాకీ సుమ్మీ ॥వలపె॥

తీగె దావాగ్నిచే - తెరలినగతి, మేను
తీగె విరహాగ్నిచే - తెరలగాను
వేగలేక ప్రాణములు - విడుచునో యింతకు
ఆగినపాపము ని - న్నంటీ సుమ్మీ ॥వలపె॥

కాగిన బంగారుకమ్మి - కాక నీట నారులీల
కాగిన చెలి మేను **వెం - కటవిభు** (గూడగాను)
వేగిన రతిచెమటల - (వేడి) చల్ల జేసితివి
కౌగిట నుంచిన కీరితి - గలిగీ సుమ్మీ ॥వలపె॥

## 85. వేళ కొదిగిననాడె విందు, తన

రాగం: గౌడిపంతు
తాళం: అట

వేళ కొదిగిననాడె - విందు, తన
వేళ లెంచి కొంకితే - వేడుక పుట్టీనా ॥పల్లవి॥

కొంత యరవిరిగా జారె - కొప్పువిరులు
యింతోటు నీటు జూడ - నెట్లుండె నమ్మ
చెంత రాహువు తన - చెలికాని గదియగా
కంతు దంప (గమిచేత) - గమ్మినట్లుండె ॥వేళ॥

సగముజార పయ్యద - జవ్వని గబ్బిగుబ్బలు
ఎగువ కెంపులతాళి - యెట్లుండె నమ్మ
మగటిమి తమ్ములను - మంచు ముంచుకరాగ
తగవుగాదని రవి - తరమినట్లుండె ॥వేళ॥

**అలమేలుమంగ** మేను - ఆనాటి విరహము
యెలమి **శ్రీవేంకటప్ప-** డెట్లుండె నమ్మ
మలయు లేదీఁగె యెండ- మావులకు వసివాడి
పొలుచు నీలమేఘముపై - బొదలినట్లుండె ॥వేళ॥

ఈ సంకీర్తన కొలది పాఠభేదాలతో సంపుటం 26 పీఠిక (పుట. 10 & 11)లో కలదు. పీఠికలో రాగతాళాలు పేర్కొనలేదు. (గంధం)

## 86. సతము గావని నిన్ను జట్టిగొనగాక

రాగం: ముఖారి
తాళం: జంపె

సతము గావని నిన్ను - జట్టిగొనగాక
యితర కాంతల దలచ - నిత్తునా వోరి? ॥పల్లవి॥

ఎంతపనిరా నిన్ను - యిపుడిట్టె వలపించ
అంత నీతో పంత - మాడగాక
మంతనంబున కదిసి - మాటాడుకొని, ని
న్నింతగుట్టున తిరుగ - నిత్తునా వోరి? ॥సతము॥

ఏమి యరుదురా నిన్ను - యెలయించి అలయించి
ఆమాట గర్వమని - ఆడగాక
కాముతంత్రములచే - కట్టువడగా జేసి
యీ మేకులిటు సాగ - నిత్తునా వోరి? ॥సతము॥

ఎదురెవ్వతెర నాకు - యీ జగంబులలోన
అది నీకె తెలుసునని - ఆడగాక
కదిసి కరగించి **వెం - కటనాథ!** యేలితివి
యిది మొదలు యిలు వెళ్ల - నిత్తునా వోరి? ॥సతము॥

# 87. సరివలపైతే చవి యగును

రాగం: యెరికలకాంబోది
తాళం: ఆది

సరివలపైతే – చవి యగును
పురుషునికి యింతికి – పూర్వపుణ్యఫలమున ॥పల్లవి॥

అలసినా వేసరినా – అడియాసలబెట్టినా
బలిమి జేబట్టినా కో – పముసేసినా
సొలసినా జంకించినా – చురుకు ముట్టనాడినా
చలము సాధించినా, క – సరుకొనినా ॥సరి॥

తిట్టినా కొట్టినా – తెగువలు గలిగిన
కట్టడిసేంతల మది – గలగించినా
గుట్టున నూరకుండినా –కొరతలు బలికినా
పెట్టరాని యొట్టులెల్లా – బెట్టుక తప్పినా ॥సరి॥

తమకించి పైకొనిన – తరితీపులు సేసినా
జమిళి మాటల యెక – సక్కెమాడినా
సమరతి **శ్రీకృష్ణుండు** – సకియ గూడిన రీతి
తమలో యేకాంతమున – దక్కినా మొక్కినా ॥సరి॥

## 88. సిగ్గుతోడ కొంకితే చిక్కీనా మొగవాడు

రాగం: కాంబోది
తాళం: అట

సిగ్గుతోడ కొంకితే – చిక్కీనా మొగవాడు
బిగ్గె కౌగిలించుక – పెనగిన గాక ॥పల్లవి॥

పెదవులమాటాడితే – ప్రియములు బుట్టీనా
ఉదుటుగుబ్బల పతిని – ఊదినగాక
సదరపు చెనకుల – చవులు పుట్టీనా
సదమదముగ రతి – సలిపిన గాక ॥సిగ్గు॥

సెలవుల నవ్వితే – చిత్తము కరిగీనా
సొలయుచు మోవిచవి – చూపిన గాక
ములువాడిచూపుల – మోహము బుట్టీనా
కలికితనముల పొత్తు – గలసిన గాక ॥సిగ్గు॥

సరసము లాడితే – సంగాత మెనసునా
సరసతతో నొక్క – జంటైన గాక
యిరవుగా **శ్రీవేంక – టేశు** గూడుక, తమి
కెరయైన బాల – వుర మెక్కిన గాక ॥సిగ్గు॥

ఈ సంకీర్తన సంపుటం 18లో 161వ సంకీర్తన. రాగిరేకు (సంఖ్య 827)లో ఈ సంకీర్తన రాగం సాళగనాట. (గంధం)

## 89. సిగ్గులు బడితే సింగారము మరి

రాగం: కాంబోది
తాళం: ఆది

సిగ్గులు బడితే సింగారము మరి – చిమ్ములురేచీ సుమి
యెగ్గులుబట్టేవా రిందరిలో – యెవ్వరున్నారె ॥పల్లవి॥

పులిగోరుమీద యేటికి తట్టు – పునుగు మెత్తేరె, అది
పలుమారు చురచుర మనునేమో – పన్నీట గడుగరె
సెలగోటికొన యెందుకంటె కడు – చెలది యని యందురు, అది
కొలదిగాదు వలరాచవెజ్జుచే – గుణము సేయించుడీ ॥సిగ్గు॥

యిదె పలుగంటివాతెరకు విడె – మేమిటి కిచ్చేరే
గదిమికారపువేడి చూపునేమో – కప్పురము మెత్తరే
యిది నవ్వుగాదు మానిసికాటు – యింతకంటె విషము
యిది మదనునిశాస్త్ర – మెరిగినవారిచే మందులు వెట్టించుడీ ॥సిగ్గు॥

ఎలమి నీ చెక్కుల చెమట చేతుల – నేటికి దుడిచేరే, అది
సొలయక పట్టితే కందునేమో – సురటిని విసరరే
**అలమేలుమంగా వేంక – (టాధీశు** నీ)కె గూడె
అలరువిల్తుని తండ్రి – కాసతిచే అలపులు దేర్చుడీ ॥సిగ్గు॥

## అనుబంధం - 1

# Centenary Celebrations of TMSSML&RC (1918 – 2018)

My paper presentation on that occasion

*Prof. Veturi Anandamurthy (89yrs)*
*Tagore National Fellow*

I am highly honored by the Celebrations Committee and the TMSSML&RC Library authorities for being asked to contribute an article on the memorable and significant occasion of the Centenary Celebrations of the TMSSML&RC. In view of my association with this Institution, by virtue of being a Tagore National Fellow, and my recent research work experience I have great memories to share. Added to all these, the long association of my revered father, the saint scholar Veturi Prabhakara Sastry Garu (1888 – 1950. VPS], as a mentor and Expert Committee Member of this Library I have many more memories to narrate, many of which the present generation may not be aware of.

The name of the present world famous “Thanjavur Maharaja Serfoji Saraswathi Mahal Library & Research Centre (TMSSML & RC)” has been in vogue with minor variations in the title since 1918. The support of the state government of Tamil Nadu in the day to day maintenance of this Institution and the financial aid given by the Ministry of Culture, Government of India in its research and

developmental activities are the mainstay of this great library. Earlier to that period it was also known as Saraswati Mahal Palace Library or The Maharaja's Srinagari Saraswati Mahal Granthalayamu built and maintained by the local support of the principal Royal authorities like the great Maratha rulers (1676-1832) and the earlier Telugu Nayaka kings (1532-1675).

In this context, it must be said that the nucleus of this ancient library was formed during the regal period of the Telugu Nayaka Rulers in the south at Thanjavuru. The entire story of the legendary emergence of the Telugu Nayaka dynasty, discussed in the book of unknown authorship entitled 'Thanjavuru Andhrajula Charitra' (TAC-GOML Mss), was edited and first published way back in 1914 by Gurudev VPS when he was serving at the GOML, Madras (1907-1939) as Telugu Pandit. The book has an illuminating introduction which is based on the rich cultural and literary resources (then unpublished), the then available inscriptions of the period and other available District gazetteers etc. His earlier publication of Chatupadyamanimanjari (1913) also chronicled lots of literary and cultural information relating to Thanjavur which rose to prominence after the sudden fall of the great Vijayanagar empire.

The lineage of Chevvappa and AchyutappanAyaka flourished at Thanjavur. The Scholar king Raghunatha-bhuupAla's literary merits and political achievements, together with his high-profile erudite minister Govindamantri and other meritorious court poets and poetesses, endowed with rare exceptional talent, were also discussed in the above-

mentioned works of VPS briefly and later developed into a detailed study of The Southern School of Literature by Prof. Nidadavolu Venkatarao and others.

The fact that the nucleus of the present library, later named as "Saraswati BhandAramu" alias "IndirA Mandiramu" is situated in the Royal palace of the Thanjavur Kings "తంజావూరు మహారాజువారి నగరి శ్రీ సరస్వతీ మహలు అనే భండారము" is an established research fact //(see for more details VPS's jottings on Royal Palaces like the 'GriharAjasoudhamEDa' of the Reddy Kings(1324-1424); 'Bhuvanavijayamu' of Srikrishnadevaraya (1509-1530) and my scholar friend Dr. Arudra's research article on the inception of this Royal Palace Library).

Incidentally, I may add here that the very first known Royal Palace Library was that of the Eastern Chalukya King Raja Raja Narendra, situated at Rajamahendrapuram (present Rajahmundry) which was known as "LakshmIvilAsa nivAsamu". This library was graphically described by our Adikavi NannayabhaTTAraka in the 11th century (AMB-Adi. I-8). These had their earlier parallels in South India and the entire South East Asia from the times of early Pallavas which happens to be a separate topic of Special study.

I may take the liberty here to quote certain extracts from Gurudev VPS's Foreword to his 'ThanjAvUri AndhrarAjula Charitra'(1914) to highlight the importance of this great Saraswati Mahal Library –

"The highly learned Telugu Nayaka Rulers of Thanjavuru established the 'Saraswati Mahal Library'. There

are many valuable texts in that library. Although some were lost during the passage of time we still can find rare palm-leaf texts of scholars like YagnanArAyaNa diikshitulu and RangAji inscribed in their own hand writing preserved there. Although the Nayaka Rulers are not to be seen there today, their wonderful Royal Palace exists. Their court chambers and activity spots, the Ramabhadra idols they worshipped, their structural Chappara-s, Music Halls and armouries exist even today. Having read much about such spectacular descriptions from their contemporary texts I shed tears at their silent grandeur today. Alas! What an irony of fate! I pay my reverential homage to their glorious memory."

This primary source book of VPS surveys, in detail, the heritage and the historical glorious past of that period.

Gurudev VPS quoted extensively extracts from the then mostly unfamiliar or unpublished works of Govindadeekshita like the Piithika of Sangitasudha and Sahityasudha (P.13-16). Besides the above mentioned two books, Raghunatha's multiple other texts in both Telugu and Sanskrit, reflecting his deep scholarship and poessy (P.4-5), Rajachudamanideekshita's Rukminiparinaya(P.5-6), Rangaji's Mannaarudasavilasa(P.5-6), Yagjnyanarayana-deekshita's Sahityaratnakara, depicting the life of Raghunatha Bhupa (P.15), Madhuravani's Sanskrit translation of Raghunatha's Ramayanam etc,(P.18) give a bird's eye view of the entire scholarship of the period. While commenting upon the unparalleled genius of Govindadeekshita, his sons and their other contemporaries VPS pleads his inability to describe in words the merits of their scholarship, justifiably

enough, within the short span and scope of this book. He concluded by saying that "the Sanskrit and Telugu languages thus far never attained the pinnacle as they witnessed during the regal period of Raghunathabhuupaala. All of them were devoted Somayaji-s, excellent poets and proficient scholars in shastras-s. This included several ladies who were highly talented in fine arts like music, dance and literary fields of excellence. Such a glory was neither achieved in the past nor could be witnessed in future! We could never again see in our life time the birth of such great scholars or unique scholarship. Leave alone praise I do not have the ability to even utter the fact!"(P.18).

Focusing upon the scholarship of Venkateswara-deekshita (namely the famous VenkaTamakhi) VPS wrote the following in 1914 —

"Venkateswaradeekshitulu who was described as a Sarvatantraswatantra, sAgnichittyAptavAjapEyayAji, was an adept in puurvOttara mImAmsA shastras, sangita sAstra and highly proficient in poetic craft. He authored literary masterpieces such as, sAhityasAmrAjya, shulbamImAmsA, karmAntavArtika, vArtikAbharaNa, chaturdanDiprakA-shikA etc. He was the Guru of NilakanThadeekshita, one of the greatest poets of that time period. Rajachudaamani-deekshitulu, author of various works like kAvyadarpaNa, karpUravartika, tantrashikhAmaNi, kamalinIkalahamsika, rukmiNIpariNayamu, AnandarAghavamu etc, who adorned the court of Raghunatha raaya, was the son of RatnakhETadeekshitulu and a desciple of the great VishwajidyAjI ArthanArIshwaradiikshitulu who had high

veneration towards Venkateswaradiikshitulu. I had a great desire to write more about this distinguished Diikshita family, but restricted myself for the moment for want of time and space."(P.16)///

In this context it must be said that VPS, who worked in GOML, Madras from 1907 to 1939, did yeomen service in building up the library by collecting more manuscripts under the ageis of the peripatatic section of the government of Madras and prepared more than 20 volumes of Telugu descriptive catalogues of GOML, which were printed during 1910 and 1940. Ever since he landed in Madras he developed contacts with the Saraswati Mahal Library, Thanjavur and surveyed the manuscript collections there. Driven by his own personal interest in academic research he used to study vigorously and publish several informative research articles highlighting the treasures of those libraries. Providentially perhaps this led to his special official assignment to Thanjavur in 1916 by the government to asses the total worth of the Library books for some other non academic reasons. This secret mission was narrated in his autobiography briefly (1948). I quote here what he said in his own words about that event.

"After the evaluation work done at the Thanjavur Library we had to do certain follow up work at Madras for nearly three to four months. Hence we had to stay at Madras during that period. Lord Pentland was the Governor of Madras at that time. It was said that somebody, either from England or Germany, instigated Lord Pentland to buy the Thanjavur

Library on their behalf. Hence the Government was urged to evaluate the Library's worth. Consequently, we were sent to Thanjavur, The secret mission of the Governor however was out. As a result there was a great agitation among the public. Finally the Governor had to wind up that secret mission. In a way the evaluation work we did there was a waste. However the critical notes we prepared then were helpful to those who later prepared descriptive catalogues of the manuscripts available in the Thanjavur Library. As our mission was mainly to evaluate the worth of the manuscripts, we gathered and presented only such information needed for that purpose. Since our job was not to describe the manuscript texts we did not present such data in our lists. Nevertheless we thoroughly examined all the manuscripts in the Library. When the mission of the Government failed we submitted all our records to the Library authorities at Thanjavur. In the process of that evaluation work my stay at Madras helped me a lot in restoring my health, study and Yoga practice. (Chapter 30. Pragjna Prabhakaramu (1st Ed.1951. P. 117-118)."

How lucky we were to have saved our Library from that disastarous moment as otherwise we would have had to run for information today either to England or Germany!.

Earlier also, around 1855 there was an attempt to loot the Saraswati Mahal Library "including the precious jewels and antiques of Maratha kingdom and confiscate all the private properties of the Maratha Maharaja. The act of the British was stopped by the brave and heroic Queen Kamakshi Bai who saved the Saraswati Mahal Library from invasion and took back the seized private properties belonging to the

palace."(Prince Pratap Sinh Serfoji Raje Bhosle's book on 'Contributions of TM Kings' - P.224). But for such timely actions by responsible men and women of the concerned Royalty or the awareness and agitations displayed by the public later, much more would have been permanently lost for us. Kudos to all such noble efforts!

While assessing the Library's worth by going through the unpublished manuscript collections Gurudev VPS, out of his personal academic interest, jotted down certain important notes in his own hand in note books numbered 15,17,22 etc Some such excerpts were later published in our Manimanjari Journal and the unpublished material is in the safe custody of SVPS Piitham,TTD. (See for more details our MM Journal August 1985).

Here I wish to draw the attention of researchers to some newly added information I have, about the available catalogue manuscripts of this library to what has already been mentioned by Sri. P. Perumal, Retired Conservator of TMSSM Library. (See Prince Pratap Sinh's book on 'Contributions of TM Kings'. P.257). I quote–

"Even though the library originated in $16^{th}$ Century, the earliest catalogue available in the library belongs to Raja Serfoji's Period. The catalogue for palm leaf manuscripts was prepared in palm leaf form and that of paper manuscripts in paper form. The palm leaf manuscript catalogues are three bundles in Telugu script. The palm leaf manuscript catalogue preparation work was started in 1801. The paper manuscript was prepared in 1807. It is in an alphabetic classified order.

Now we can say that Serfoji's catalogue was the earliest catalogue available in India."

The new information furnished pertains to the 20-page catalogue details, classified under six categories, containing in all 675 Telugu texts including Nannechoda's Kumarasambhavamu bearing number 189. This particular Telugu Palm Leaf text description has gone into the Sanskrit list perhaps due to an erroneous mix-up of names in the identity of the text to Kalidasa's Sanskrit Kumarasambhavam. This has been clarified by Sri Tirtham Sridharamurti in his invaluable article in our Mani Manjari journal of August 1985 which solved a great literary controversy raised in the $20^{th}$ century about its authorship. In this context we remain indebted to the transliteration (nAgari) work undertaken by rAjasrii rAmayya Varahappa Diikshitulu on 06.04.1856 AD (Nala-UgAdi) and the cataloguing work undertaken by MarAtha Kings around 1800AD.

In the same context, I would like to bring to light another interesting narrative with regards to Venkatamakhi's Chaturdandiprakasika Edition of 1917 by the Marathi Scholar Pandita Dattatreya Kesava Joshiji of PuNe signed on 12.08.1918, (incidentally coinciding with the Centenary year of the Library). In this edition the editor has inserted a passage in Marathi which talks about one rare Telugu source of information pertaining to Venkata Makhi's family and scholarship. This has obvious reference to Subbarama Deekshita's Sangita Sampradaya Pradarshini (SSP-1973Ed.) which quotes all the anecdotes cited above taking recourse to the source from scholar Pandit Kuppuswamy Sastry of

the Normal School, Madras. If he is the same scholar by that name as the reputed Curator of GOML, under whose name the descriptive catalogues were published, then the source of information of that 'EkAa Telugu granthAachyA AadhArE' cited by the PuNe Scholar Pandita Dattatreya Keshava Joshiji' falls back again on the chief source book of Gurudev VPS "ThanjAvUri Andhra rAjula charitra"(1914).

Obviously that source information refers to both the descriptive catalogue sources (1) prepared by VPS and published under the name and designation of the then Curator Prof. Sri Kuppuswamy Sastry, who also worked in the Normal Model School, and source (2) ThanjAvUri Andhra Rajula Charitra discussed above. (See also the inserted extract from the handwritten manuscript copy of the 1918 Marathi Edition of Chaturdandiprakasika).

Incidentally I must add here that some more new information on the notated compositions of the period of Telugu nAyakas (1532 – 1675) like Chevappa, Achyutappa, Raghunatha Nayaka, Vijayaraghava Nayaka and other notated songs of Muddu VenkaTamakhi and VenkaTavaidyan-AthuDu, both of whom are related to VenkaTamakhi, was also gathered in my research. I shared some of these with the esteemed musicologist, MahAmahOpAdhyAya R. Satyanarayanagaru, who re-edited Chaturdandiprakasika for IGNCA in the 2017 edition page.574).

(See. Extracted passage from his introduction cited at the end).

The Thanjavur Saraswati Mahal Library is a multilayered mine of ancient wisdom deposited in palm-

leaves, which is yielding positive results to all the researchers in all their required domains, for the past couple of centuries. Still there is ample scope to unearth more information depending on the changing times and the newer perspectives emerging in research. To name a few for example, a lot of work was done on Fine Arts like Literature, Music and Dance by scholars like M R Kavi, VPS, NidadavOlu V Rao, V Raghavan, Sambamurthy, SV Jogarao and Dr. Seetha in the past and a lot remains to be done by many interested like myself. When the available sources at Tirupati threw light on Annamacharya of the Tallapaka family of composers and their word content during the first half of the 20th century, no one imagined even of the possibility of their notated music content to exist.

Fortunately for us at such a time, the Tirumala Music Inscription (TMI-TTD publication-1949/1999) came to light and the Thanjavur Saraswati Mahal Library opened up a new path of enquiry which lead to the discovery of their notated musical compositions of the medieval period which were hiding there for the past couple of centuries. I have tried to unearth further information regarding these notated musical compositions. My efforts were sponsored by the scheme of Tagore National Fellowship, MOC, Govt. Of India. This has again paved the way for filling the gaps in the field of the evolution of our musicological heritage. This further revealed the fact that the triple arts like Music, Dance and Literature served as tools and binding forces in building bridges of cultural unity of our great Bharat–India. Let us now jointly probe more in that direction as our elders did in the past.

I may further enumerate here a few points that I noticed, in the Nodal Institution 'Sarswati Mahal Library' during the course of my research study as Tagore National Fellow during 2015—2017. This work is under preparation for online publication shortly. The newly discovered content, of my research dissertation, lies in the following facts.

1. A couple of hundreds of Tallapaka Sankirtanams, which are not found in the Tirupati copper plate sources, were noticed in their family texts. These sankirtanams are now available with the TT Devasthanams who are now taking steps to edit and publish them through the courtesy of Padmabhushan Dr. Varaprasada Reddy. Paralllel texts, similar to the family texts at Tirupati, are also found at Thanjavur in a scattered condition. Preparations are underway for compiling and printing all these unpublished songs of the Tallapaka poet composers in the near future.

2. The Tirumala Music Inscription, located by my revered father VPS and his team in 1949 and published in 1999 by our team of researchers under my leadership, was an eye opener to the musicological prowess of the Tallapaka composers, which led to further investigation of their notated compositions.

3. The Thanjavur Saraswati Mahal Library played a major role in supplying many more incontrovertible evidences towards their notated giita, prabandha, varna and sankirtana compositions with their signatures both in Telugu and Sanskrit languages, at a time when such a possibility was never even dreamt or conceived of.

4. This led to a further effort in locating many more such known or unknown notated compositions of the early medieval period in languages like Sanskrit, Telugu, Kannada, Tamil, Marathi etc., proving the fact that teaching and committing music to notation writing was not just a modern phenomena as thought before, but an ageold practice that got established in the medeival period itself. Many of these, however meagre they may be, are yet to be fully collected, examined and analysed by experts in the respective fields.

5. Besides all the above, more information on various other names of new composers like ObayAmAtya, two VenkaTamantris having the same name, meritorious GurajAla RangashAyi who is said to have composed songs and operas in almost all the South Indian Languages besides the Mythili language etc., and many new relic compositions deemed to be of that period, like tAnavarNams, experimental innovations like the gadya-padya-gEya-swarasahita compositions dedicated to Hamvira, the Gajapati king (1476), Telugu-Kannada bilingual YakshagAnas began to emerge in research which were cursorily examined in my dissertation.

When judged from the above mentioned backdrop it is increasingly becoming clear now, that the contribution of the Tallapaka family of Telugu composers together with the Kannada DAsa composers of the medeival period was enormous in the evolution of our Karnataka music and our common cultural heritage. This has resulted in mustering added information on the genesis and evolution of our music teaching methodology which has helped in bettering the framework of  curriculum and syllabus of our Karnataka

Music as part of PrathamAbhyAsA-s.

Following are a few pictorial presentations added in proof thereof.

* Special issues of our Manimanjari Journals on Brown and NannechoDa (1984)
* TMI(1999 Pub.).
* Tallapaka Sankirtanalu of SVORI,Tirupati & Parallel text manuscripts of TMSSML&RI, Thanjavur.
* The rare copy in Telugu characters of a century old handwritten Chaturdandi Prakasika of VenkaTamakhi published during 1917-1918.
* Citation of Prof. RS (Mysore) acknowledging my efforts in locating notated compositions of Muddu-Venkaramakhi and Venkatavaidyanatha from TMSSM Library.
* The very first discovery and evidence of notated Tallapaka compositions with their full signature dating back to the later half of the 15th century
* My presentations at TMSSML&RI and Music Academy, Madras.

From:
**Prof. Veturi Anandamurthy,**
Tagore National Fellow and
Retired Prof. and HOD, Osmania University,
605, BEML Layout, 2nd Cross, 3rd Stage,
R R Nagar, Bengaluru – 560098.
Mob. 9742486122.


Jhōmbaḍa Prabandha
'Agha'
Rāga: (Śaṅkarābharaṇam)
Tāla : (Rūpaka)


Jhōmbaḍa Prabandha
'Jalacaradhara'
Rāga: Rāmakriyā
Tāla: Rūpaka

**Reading references and acknowledgements:**


1. ThanjAvUri AndhrarAjula Charitra (1914) by Gurudev VPS.
2. Two volumes of Telugu Descriptive Catalogues of TMSSM Library issued Vol.I in 1933 by Prof. K. Setaramayya and Vol.II in 1959 by Pandit V. Sundara Sarma
3. Prince Pratap Sinh Serfoji Raje Bhosle's 'Cntributions of Thanjavur Maratha Kings'(2nd Edition) 2019.
4. Chaturdandi Prakasika of VenkaTamakhi (IGNCA Edition) by Prof. R. Satyanarayana (Mysore).
5. Prof. Veturi Anandamurthy's (89yrs. Born.1930) own research work and collections before and after the award of Tagore National Fellowship (2015-2017).




శ్రీరంగం దేవాలయం నుండి తమిళ యూనివర్శిటీకి చేరిన తాళపత్ర ప్రతులను పరిశీలిస్తున్న డా॥ వేటూరి ఆనందమూర్తి



శ్రీవారి ఆలయ ప్రదక్షిణ మార్గంలో తాళ్లపాకవారి సంకీర్తన భండారం





పెదతిరుమలాచార్యులు అన్నమాచార్యులు

తిరుమలలోని తాళ్లపాకవారి సంకీర్తన భండారంలోని రాగిరేకులలో లభించిన ఉబ్బెత్తు ప్రతిమామూర్తులు (1949)



అన్నమయ్య (కోలారు, కర్నాటక)



శ్రీరంగదేవాలయంలో గర్భగృహమునకు ముందున్న మంటపంలోని
స్తంభంపై చెక్కిన అన్నమయ్య శిల్పం



తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, అన్నమాచార్యులు


Saṅkīrtana Padam
- Caupada Dōlam
'Vasudēvārṇava'
Rāga: Mālavagaula
Tāla :(Eka)

## అనుబంధం - 2

తాళపత్ర సంచయం, బి 11657 (డి-459) సంకీర్తనల విషయసూచిక

| సంకీర్తన సంఖ్య | పల్లవి | ముద్ర | రాగతాళాలు |
|---|---|---|---|
| 1. | ఏమిసేతునే వాని నేమని దూరుదు భామ | తిరుమలేశుండు | కేదారగౌళ-త్రివిడ |
| 2. | ఇందుకుపాయము నాకెటువలెనూ | శ్రీకృష్ణుండు | కాంబోది-ఆది |
| 3. | మేలుగావలెనే ఓ మెలుతా | వెంకటపతి | కేదారగౌళ-అట |
| 4. | సతముగావని నిన్ను జట్టికొనగాక | వెంకటనాథ | ముఖారి-జంపె |
| 5. | ఎందరుగలరో యీరీతి ననుపైన సతులు | శ్రీకృష్ణ | ముఖారి-జంపె |
| 6. | ఈయవే నాకభయంబు వో యింతిరో | శ్రీవేంకటనాథుడు | శంకరాభరణం-ఆది |
| 7. | ఈడనే చుట్టరికములేలా సేసేవూ | శ్రీవేంకటేశ | పంతువరాళి-ఆది |
| 8. | ఏమి సేయుదునమ్మ యిన్నియును నిటుగూడె | తిరువేంకటేశు | కాంబోది-జంపె |
| 9. | తలచి పాసియుండరాదు తలచకుండగరాదు | వెంకటేశ్వర | కల్యాణి -అట |
| 10. | దేవుండవైన నిన్ను తిట్టితినంట నీతోను | తిరుమలపురిదేవ | కేదారగౌళ-అట |

| | | | |
|---|---|---|---|
| 11. | ఎంత దొరవైనా నీవు చెనకగా నేనూరకుండుదునా | శ్రీవేంకటేశ | ఘంటారవం యెదవత్తు |
| 12. | పట్టకు పట్టకురా ఓరి రంగా | పులివందలరంగ | శంకరాభరణం–ఆది |
| 13. | మదముదొలికెడి యట్టి మంచి వయసున మనకు | తిరువేంకటాచలాధిపుడ | కాంబోది–జంపె |
| 14. | నిన్న వెతకిపోయె నిన్నొకతె | శ్రీకృష్ణగిరీశ | గౌడిపంతు–అట |
| 15. | పూపపాయమురా | పులివందలరంగ | శంకరాభరణం–ఆది |
| 16. | పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా | శ్రీవేంకటనాథుడా | శంకరాభరణం–అట |
| 17. | అన్ని పనులు వెనకనైతే అవుగాని | శోభనగిరీశ | శంకరాభరణం–అట |
| 18. | నీ పాపము నీవేమి సేతువు నే జేసినట్టి నా పుణ్యమింతె | అలమేలుమంగ శ్రీవేంకటేశ | పంతువరాళి–ఆది |
| 19. | ఉరవు జీరేడదంటే వొదిగాడీని | శ్రీకృష్ణుడు | కేదారగౌళ–అట |
| 20. | ఇంత నేరకుండినదె యింతి | శ్రీవేంకటేశు | తోడి–అట |
| 21. | అవునయ్య లెస్స తగవాయ మరేమి | అలమేలుమంగ వేంకటాధీశ | కాంబోది–అట |
| 22. | మంచిదానవౌదు వూరకే మించ నాడకువే | పెరుందేవి వరదుడు | గౌడిపంతు–అట |
| 23. | పతిమాత్రమా నా పాలి దైవమాతడె | శ్రీవేంకటనాథుని | సౌరాష్ట్ర–జంపె |

| | | | |
|---|---|---|---|
| 24. | సిగ్గులు బడితే సింగారము మరి చిమ్మురేచీ సుమి | అలమేలుమంగా వేంకటాధీశు | కాంబోది–ఆది |
| 25. | ఎంత బిత్తరి చెలువమది నీ యిక్కువ దెలియనేర్చు | కృష్ణుడు | ఆహరి–రూపక |
| 26. | ఇద్దరికి తగునయ్య యిటువంటి పొందులు | శ్రీవేంకటేశు | గుమ్మకాంబోది–ఆది |
| 27. | మేలే యిన్నియూ నా మీద మోపేవు | శ్రీవేంకటేశు | భైరవి–ధ్రువ |
| 28. | వనితకు నీమీది వల పెట్టిదో కాని | వేంకటాధీశ | ఘంటా–అట |
| 29. | నా మనసువంటిదే నీమనసైతే నా నోముఫల మీడేరురా | పెరుందేవి వరద | ముఖారి–అట |
| 30. | నన్నే పిలువవయ్య నాతో నీకెగ్గు లేదు | శ్రీవేంకటనాథ | సౌరాష్ట్ర–అట |
| 31.★ | ఎటువంటి మోహమో యింతి యిదిగో నేడు | అలమేలుమంగ శ్రీవేంకటేశ | కాంబోది–యెడవత్తు |
| 32. | ఎంత రాతిమనసుదో అది ఎంత గట్టిదో తన | తిరువేంకటాధీశ | సౌరాష్ట్ర–అట |
| ★తాళపత్రాలలో 30 మరియు 31 సంకీర్తనలు కలగలుపులైనవి. | | | |

**సంక్షిప్త పదవివరణ**

| | | | |
|---|---|---|---|
| అ.చ.పీ. – అన్నమాచార్య చరిత్ర పీఠిక | | GOML | - Government Oriental Manuscript Library, Chennai |
| తి.తి.దే. – తిరుమల తిరుపతి దేవస్థానములు | | PL | - Palm Leaf |
| వే.ప్ర. – వేటూరి ప్రభాకరశాస్త్రి | | TMI | - Tirumala Music Inscription |
| వే.ఆ. – వేటూరి ఆనందమూర్తి | | TMSSML | - Thanjavur Maharaja Serfoji's Sarasvati Mahal Library |
| గంధం – గంధం బసవ శంకరరావు | | TNJ | - Thanjavur |

# అనుబంధం - 3

శ్రీవేంకటేశ పదములు - నానావిధ పదములు అకారాది పట్టిక

| క్రమ సంఖ్య | తాళపత్రంలో సంకీర్తన సంఖ్య | పల్లవి | ముద్ర | రాగతాళాలు | తా.సం. 2022లోని పుట సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1. | 86 | అంట కౌగిలించి మానే వదేమో వోయి! | శ్రీకృష్ణ | గౌడిపంతు-జంపె | |
| 2. | 87 | అంతె పో మంచివాడ వౌదువయ్యా | శ్రీవేంకటేశ్వర | కాంబోది-త్రిపుట | |
| 3. | 83 | అందుకే మెచ్చవద్దా అతివె నీవు | శ్రీవేంకటేశ్వరు | మధ్యమావతి-అట | |
| 4. | 81 | అడపముసఖిచేత విడెము అంపిన వినవు | రమణకృష్ణ | కాంబోది-ఆది | |
| 5. | 17 | అన్ని పనులు వెనకనైతే అవుగాని | శోభనగిరీశ | శంకరాభరణం-అట | |
| 6. | 63 | అన్నియుసేయగానేమి అక్కర వేరొకచోట | కృష్ణుడు | కాంబోది-జంపె | |
| 7. | 36 | అయ్యో నావెతకుగా నిన్నలయింతుగా | అలమేల్మంగ శ్రీవేంకటేశ | సౌరాష్ట్ర-అట | 13 |
| 8. | 90 | అయ్యో వీడు నన్ను ఆసలనంకించీనె | వెంకటగిరి దేవుఁడైనవానికి | ఆహరి | |
| 9. | 89 | అయ్యో వేంకటరమణ ఆడుకొందురా చెలిని | వేంకటరమణ | సౌరాష్ట్ర-జంపె | 12 |
| 10. | 20 | అవునయ్యా లెస్స తగవాయ మరేమి | అలమేలుమంగ వేంకటాధీశ | కాంబోది-అట | 28 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 11. | 26 | ఆనలు బెట్టేవు సారె అప్పటి నా నోరణచి | శ్రీవేంకటేశ | భైరవి-ధ్రువ | 32 |
| 12. | 65 | ఇంకా కొంతసేపు నిదుర బోకనె యెట్టు | పెరుందేవి వరదుడు | కేదారగౌళ-రూపక | |
| 13. | 50 | ఇంతగాజేసితి నన్నింతలోననెవోరి | తిరువేంకటేశుడా | కాంబోది-అట | |
| 14. | 19 | ఇంతనేరకుండినదె యింతి | శ్రీవేంకటేశు | తోడి-అట | 47 |
| 15. | 60 | ఇంతవొత్తుగోలుతనము నీకేల నిన్నంతటా | శ్రీకృష్ణ | పంతువరాళి-ఆది | |
| 16. | 2 | ఇందుకుపాయము నాకెటువలెనూ | శ్రీకృష్ణుడు | కాంబోది-ఆది | |
| 17. | 25 | ఇద్దరికి తగునయ్య యిటువంటి పొందులు | శ్రీవేంకటేశు | గుమ్మకాంబోది-ఆది | |
| 18. | 58 | ఇన్నియు కొత్తలు తోచె యింతలో చెలి!నీకు | కోనేటిరాయుడు | సౌరాష్ట్ర-అట | |
| 19. | 7 | ఈడనె చుట్టరికము లేలా సేసేవూ | శ్రీవేంకటేశ | పంతువరాళి-ఆది | |
| 20. | 6 | ఈయవే నాకభయంబు వో యింతిరో! | శ్రీవేంకటనాథుండ | శంకరాభరణం-ఆది | 57 |
| 21. | 42 | ఉండవద్దా యిటువంటి వుప్పొంగు | కృష్ణగిరి గోపాలుఁడు | శ్రీరాగం-జంపె | |
| 22. | 18 | ఉరవు జీరేడదంటే వొదిగాడీని | శ్రీకృష్ణుఁడు | కేదారగౌళ-అట | |
| 23. | 79 | ఎంచిచూచితే నివె యెక్కుడె వాటికంటాను | శ్రీవేంకటేశు | బిలాహరి-అట | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 24. | 12 | ఎంతదొరవైనా నీవు చెనకగా | శ్రీవేంకటేశ | ఘంటారవము-యెడవొత్తు | 63 |
| 25. | 62 | ఎంత నన్ను వేడుకొనేవిదేమయ్య | శ్రీవేంకటేశ | కేదారగౌళ-ఆది | |
| 26. | 24 | ఎంత బిత్తరి చెలువ మది నీ యిక్కువ | కృష్ణుడు | ఆహరి-రూపక | |
| 27. | 57 | ఎంత మేలో కాని నీపై యెలనాగకు | అవుబళకృష్ణ | కాంబోది-ఆది | |
| 28. | 30 | ఎంత రాతిమనసుదో అది యెంత గట్టిదో | తిరువేంకటాధీశ | సౌరాష్ట్ర-అట | 68 |
| 29. | 61 | ఎంతసేసినా సేయనీ యేమాయనే | శ్రీకృష్ణుఁడు | కేదారగౌళ-అట | 69 |
| 30. | 5 | ఎందరుగలరో నీకు యీరీతి ననుపైన | శ్రీకృష్ణ | ముఖారి-జంపె | |
| 31. | 32 | ఎటువంటి మోహమో యింతి యిదిగో నేడు | అలమేలుమంగ శ్రీవేంకటేశ | కాంబోది-యెడవత్తు | |
| 32. | 43 | ఎటువంటి రాజకమ్మె కోమలి | వెంకటపతి | శ్రీరాగం-జంపె | 71 |
| 33. | 48 | ఎట్టు గలిగె నీ మోహ మింతలో నీకూ | శ్రీకృష్ణ | కాంబోది-జంపె | 75 |
| 34. | 41 | ఎన్నిదినంబులు కాచుక వుండెనో | శ్రీవేంకటనాథ | కేదారగౌళ-అట | |
| 35. | 45 | ఎరగడనగా వచ్చునా యిదిగో వీడు | శ్రీవేంకటప్పడలమేల్మంగ | శ్రీరాగం-అట | |
| 36. | 72 | ఎరుక సేసుకొనగ నేలమ్మ యీపాటి | శ్రీకృష్ణుఁడు | శ్రీరాగం-జంపె | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 37. | 52&70 | ఏటిపొందు లేటిగుణము లేటి (పునరుక్తం) | వేంకటాద్రివిభుని | పంతువరాళి-రూపకం | 87 |
| 38. | 73 | ఏమిసేతు ఆతనికె యెదబెట్టుకోవలసె | శ్రీవేంకటేశుడిట్టె | కేదారగౌళ-అట | |
| 39. | 1 | ఏమిసేతునే వాని నేమని దూరుదు భామ! | తిరుమలేశుండు | కేదారగౌళ-త్రిపుడ | |
| 40. | 8 | ఏమి సేయుదునమ్మ యిన్నియును నిటు | తిరువేంకటేశు | కాంబోది-జంపె | 95 |
| 41. | 84 | ఒత్తి మేము జెప్పబోతే వొకటిపై వొకటౌను | శ్రీవేంకటేశుని | ముఖారి-అట | |
| 42. | 10 | కంకణ మిదిగో చూడ గదరమ్మ, వీర | తిరువేంకటగిరి | కాంబోది-ఆది | 111 |
| 43. | 53 | కటకటా నీవల్ల కాలమెల్ల నీతీరాయ | శ్రీవెంకటేశ | ఘంటారవము-అట | |
| 44. | 78 | కొండవలె నిను జూచుకున్నాడను | శ్రీవేంకటనాథుడ | సావేరి-జంపె | 134 |
| 45. | 71 | గారవించవయ్య యింతిని కౌగిలించి | శ్రీవేంకటేశ | కేదారగౌళ-అట | |
| 46. | 34 | గోరుగోరంతగాక కొన లావలెనుగాక | పెరుందేవి వరదప్పవై | కేదారగౌళ- ధ్రువ | |
| 47. | 77 | చెప్పరాదుగదే మన చిన్ననాటి నడతలు | శ్రీవేంకటేశ్వర | యెరికలకాంబోది-అట | 148 |
| 48. | 46 | చెల్లబో నీగుండె రాత జేసినారా వోయి | శ్రీవేంకటనాథ | సారంగ-అట | |
| 49. | 33 | తమక మందమో చెలియ తాలిమందమో | శ్రీకృష్ణుఁడు | మధ్యమావతి-అట | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 50. | 66 | తలఁచిన హృదయము ఝల్లను తరుణీమణి | కృష్ణా | కన్నడగౌళ–వాక్యం | 164 |
| 51. | 9 | తలచిపాసివుండరాదు తలచకుండఁగరాదు | వెంకటేశ్వర | కల్యాణి–అట | 165 |
| 52. | 44 | తిరుమలయ్య వీడు మంచి దేవుడంట | శ్రీవెంకటనాయకుండు | భైరవి–ఆది | 172 |
| 53. | 64 | దిష్టిదాకీ మాయయ్యకు తెర వేయరే | అలమేల్మంగాధిపతి వేంకటేశ్వరు | శంకరాభరణం–అట | |
| 54. | 88 | దేవరవంటివా డని తెలియనైతి నిందాకా | వేంకటనాథ | బిలాహరి–అట | 184 |
| 55. | 11 | దేవుడవైన నిన్ను తిట్టితి నంట నీతోను | తిరుమలపురిదేవ | కేదారగౌళ–అట | |
| 56. | 29 | నన్నే పిలువవయ్య నాతో నీకెగ్గులేదూ | శ్రీవెంకటనాథా | సౌరాష్ట్ర–అట | 186 |
| 57. | 28 | నా మనసువంటిదే నీ మనసైతే | పెరుందేవి వరద | ముఖారి–అట | |
| 58. | 54 | నిందు దొరవౌదువు నీ గుణము మేలు | శ్రీవేంకటనాథ | కేదారగౌళ–రూపక | |
| 59. | 38 | నిన్నరాతిరి సుద్ది నిన్నడుగవలెనా | గోపాలుడు | ముఖారి–జంపె | |
| 60. | 13 | నిన్నవెతకి పోయె ని న్నొకతె | శ్రీకృష్ణగిరీశ | గౌడిపంతు–అట | |
| 61. | 51 | నీకు నోరా మరి నీవు చేసినపనికి | శ్రీకృష్ణగిరి | కాంబోది–జంపె | |
| 62. | 67 | నీకె తగునయ్య మా నెలత | గోవిందరాజ | కేదారగౌళ–జంపె | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 63. | 56 | నీకే చెల్లు నాపెకే నిక్కముగా జెల్లు | అలమేల్మంగశ్రీవేంకటనాథ | బిలహరి–అట | |
| 64. | 31 | నీ పాపము నీవేమి సేతువు నే జేసినట్టి | అలమేలుమంగశ్రీవేంకటేశ | పంతువరాళి–ఆది | |
| 65. | 55 | నీవుగాగా నేనుగాగా నేటి కాయ బోయను | అలమేల్మంగవేంకటనాథుఁడు | కేదారగౌళ–అట | 203 |
| 66. | 49 | (నెలత వుప)రతిసేయు నిబ్బరమున | శోభనాద్రీశు | కేదారగౌళ–అట | 207 |
| 67. | 40 | నేను మంచిదాన గాగ నీ తప్పు గాచితి | శోభనగిరియయ్య/ చెంజివెంకటరాయని | పంతువరాళి–ఆది | 209 |
| 68. | 74&75 | నేయమా నను నేచను | శ్రీకృష్ణుఁడు | కాంబోది జంపె | |
| 69. | 22 | పతిమాత్రమా నా పాలి దైవమతడె | శ్రీవేంకటనాథుని | సౌరాష్ట్ర–జంపె | 219 |
| 70. | 14 | పట్టకు పట్టకురా ఓరిరంగా పట్టకు | పులివిందలరంగ | శంకరాభరణం–ఆది | |
| 71. | 35 | పట్టరా దీవలపు పతులకును సతులకును | శ్రీవేంకటేశ | శ్రీరాగం–జంపె | |
| 72. | 59 | పుట్టుభోగి వీ దలపుల కోర్వ డిక రావె | అలమేలుమంగవెంకటాధీశు | కేదార–ఆది | 230 |
| 73. | 82 | పెనగకురే మీరు యిక ప్రియముతోను | శ్రీవేంకటేశ్వరుఁడు | కాంబోది–జంపె | 232 |
| 74. | 16 | పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా | శ్రీవేంకటనాథుడా | శంకరాభరణం–అట | 233 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 75. | 21 | మంచిదాన(వొ)దు వూరకే-మించ నాడకువే | పెరుందేవి వరదుడు | గౌడిపంతు-అట | |
| 76. | 15 | మదము దొలికెడి యట్టి-మంచి వయసున | తిరువేంకటాచలాధిపుడ | కాంబోది-జంపె | 255 |
| 77. | 39 | మాటల మరపున మనసు నిలుపలేక | అహోబలరామ | కేదారగౌడ-త్రిపుడ | |
| 78. | 3 | మేలుగావలెనే వో మెలతా | వేంకటపతి | కేదారగౌళ-అట | 264 |
| 79. | 68 | మేలురా నీకు మేలెంచి, బ్రహ్మ | తిరుమలపురిరాయ | కేదారగౌళ-అట | |
| 80. | 27 | మేలే యిన్నియూ నా  మీద మోపేవు | శ్రీవేంకటేశు | భైరవి-ధ్రువ | |
| 81. | 69 | లాలనుచు నూచేరు లలన లిరుగడల | బాలగండవర గోపాల | శ్రీరాగం-జంపె | |
| 82. | 27A | వనితకు నీమీది వల పెట్టిదో కాని | వేంకటాధీశ | ఘంటారాగం-అట | 277 |
| 83. | 76 | వరుసవంతుకు వచ్చీనీ, యీపె | శ్రీవేంకటనాథ | యెరికలకాంబోది-రూపకం | |
| 84. | 37 | వలపె గండమాయ నీ వనితకు | వెంకటవిభుడు | గౌళిపంతు-అట | |
| 85. | 47 | వేళ కొదిగినవాడె విందు, తన | శ్రీవేంకటప్పుడు | గౌడిపంతు-అట | 297 |
| 86. | 4 | సతము గావని నిన్ను జట్టిగొనగాక | వెంకటనాథ | ముఖారి-జంపె | 315 |
| 87. | 80 | సరివలపైతే చవి యగును | శ్రీకృష్ణుండు | యెరికలకాంబోది-ఆది | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 88. | 85 | సిగ్గుతోడ కొంకితే చిక్కీనా మొగవాడు | శ్రీవేంకటేశు | కాంబోది-అట | 323 |
| 89. | 23 | సిగ్గులు బడితే సింగారము మరి చిమ్మురేచీ | అలమేలుమంగవెంకటాధీశు | కాంబోది-ఆది | 324 |

తా.సం – "తాళ్లపాక సంకీర్తనలు", ప్రత్యేక సంపుటం, తి.తి.దే ప్రచురణ, 2022.

## అనుబంధం - 4

## శ్రీవేంకటేశ పదములు - నానావిధ పదములు - రాగసూచిక

| సంఖ్య | రాగం | సంకీర్తనల సంఖ్యలు | మొత్తం |
|---|---|---|---|
| 1. | ఆహరి (రూపక తాళం), ఆహరి | 24,90 | 2 |
| 2. | యెరికల కాంబోది (రూపకం,ఆది తాళాలు) | 76,77,80 | 3 |
| 3. | కళ్యాణి (అట తాళం) | 9 | 1 |
| 4. | కన్నడగౌళ | 66 | 1 |
| 5. | కాంబోది (త్రిపుట,ఆది, జంపె, అట,యెడవత్తు తాళాలు) | 2,8,10,15,20,23,32,48, 50,51,57,63,74,75,81, 82,85,87 | 18 |
| 6. | కేదార (ఆదితాళం) | 59 | 1 |
| 7. | కేదారగౌడ (త్రిపుడ తాళం) | 39 | 1 |
| 8. | కేదారగౌళ (రూపక, అట, ఆది, త్రిపుడ, ధ్రువ, జంపె తాళాలు) | 1,3,11,18,34,41,49,54, 55,61,62,65,67,68,71,73 | 16 |
| 10. | గుమ్మకాంబోది(ఆది తాళం) | 25 | 1 |
| 11. | గౌడిపంతు (జంపె, అట తాళాలు) | 13,21,47,86 | 4 |
| 12. | గౌళిపంతు (అట తాళం) | 37 | 1 |
| 13. | ఘంటారవము (యెడవొత్తు, అట తాళాలు ) | 12,53 | 2 |
| 14. | ఘంటారాగం (అట తాళం) | 27 A | 1 |
| 15. | తోడి(అట తాళం) | 19 | 1 |
| 16. | పంతువరాళి (అట,ఆది,రూపక తాళాలు) | 7,31,40,52,60,70 | 6 |
| 17. | బిలాహరి/బిలహరి (అట తాళం) | 56,79,88 | 3 |
| 18. | భైరవి (ఆది, ధ్రువ తాళాలు) | 26,27,44 | 3 |
| 19. | మధ్యమావతి (అట తాళం) | 33,83 | 2 |
| 20. | ముఖారి (అట, జంపె తాళాలు) | 4,5,28,38,84 | 5 |
| 21. | శంకరాభరణం (అట, ఆది తాళాలు) | 6,14,16,17,64 | 5 |
| 22. | శ్రీరాగం (అట,జంపె తాళాలు) | 35,42,43,45,69,72 | 6 |
| 23. | సారంగ (అట తాళం) | 46 | 1 |
| 24. | సావేరి (జంపె తాళం) | 78 | 1 |
| 25. | సౌరాష్ట్ర (అట, జంపె తాళాలు) | 22,29,30,36,58,89 | 6 |



శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరాలయంలో ఉన్న
తాళ్లపాకవారి పూజావిగ్రహాలు

T.T.D. Religious Publications Series No. 1437
Price : ₹. 65/-



"ఒక్క సంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించగ
తక్కినవి భండారాన దాచివుండనీ"

– తాళ్లపాక అన్నమాచార్యులు

Published by **Sri A.V. DHARMA REDDY,** I.D.E.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams, Tirupati.
Website: www.tirumala.org